ESTD: 1999
10-09-2026 గురువారం
www.voodayam.com
# వుదయం
కరీంనగర్ 11-09-2026 శుక్రవారం | సంపుటి : 14 | సంచిక :264 | SINCE 27 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 4.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily
Simultaneously Published from Karimnagar, Hyderabad, Adilabad, Khammam, Guntur & Warangal
Follow us on







# పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

## అహంకారం వీడని బీఆర్ఎస్.. అసెంబ్లీలో ప్రతిపక్ష కుట్రలను తిప్పికొట్టాలి



**హైదరాబాద్, సెప్టెంబర్ 10 (వుదయం) :** శాసనసభ కమిటీ హాల్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ శాసన సభా పక్షం (సీఎల్పీ) కీలక సమావేశం జరిగింది. ఈ భేటీలో రాష్ట్రంలో ఇటీవల చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలపై సీఎం సుదీర్ఘంగా చర్చించారు. గత మూడు రోజులుగా జరిగిన సంఘటనలపై ప్రభుత్వం తరపున ఫ్లాష్‌సర్వే నిర్వహించామని, ఇందులో సంచలన విషయాలు వెల్లడయ్యాయని తెలిపారు. బీఆర్ఎస్ నాయకుల ప్రవర్తనను ప్రజలు తీవ్రంగా తప్పుబట్టారని, ప్రభుత్వంపై ఎటువంటి వ్యతిరేకత లేదని సర్వే ఫలితాలు స్పష్టం చేశాయని సీఎం పేర్కొన్నారు. ఈ నెల 7న అసెంబ్లీ ప్రధాన ద్వారం వద్ద జరిగిన గందరగోళం, స్పీకర్‌ను ఉద్దేశించి చేసిన అనుచిత వ్యాఖ్యలు, ఎర్రవల్లిలో నిర్వహించిన శుద్ధీకరణ కార్యక్రమం వంటి అంశాలను సమావేశంలో రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా ప్రస్తావించారు. అనంతరం ప్రతిపక్షాల చర్యలకు సమాధానంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ఎమ్మెల్యేలకు వివరించారు. పాలనలో 1,000 రోజుల మైలురాయిని, చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకే అసెంబ్లీ సమావేశాలను నిర్వహిస్తున్నామని సీఎం తెలిపారు. అయితే, అధికారానికి దూరమైనా బీఆర్ఎస్ నేతల్లో అహంకారం తగ్గలేదని, సభా వ్యవహారాలను అడ్డుకోవడమే లక్ష్యంగా కుట్రలు పన్నుతున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మహిళా అధికారుల సమక్షంలో టీషర్టులు విప్పి నిరసన తెలిపిన తీరు, ప్రజాప్రతినిధులను, పోలీసులను దూషించడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. స్పీకర్ స్థానాన్ని అత్యంత అభ్యంతరకర రీతిలో అవమానించిన ప్రతిపక్షాల వైఖరిని ప్రతి ఎమ్మెల్యే సభలోనూ, వెలుపలా బలంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వంపై జరిగిన కుట్రలను ప్రజలకు వివరించడంలో క్రియాశీలకంగా వ్యవహరించిన వారిని అభినందించారు. ప్రజాప్రతినిధులందరూ అసెంబ్లీ సమావేశాలకు తప్పనిసరిగా హాజరై చర్చల్లో పాలుపంచుకోవాలని, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ ఫలాలను విస్తృతంగా ప్రచారం చేయాలని రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

## ఆహార సంస్థలపై 'టీజీ సేఫ్' పంజా

### కలుషిత మాంసం, కుళ్లిపోయిన కూరగాయలు
### ప్రజారోగ్యంతో చెలగాటమాడితే సహించేది లేదు
### నిబంధనలు ఉల్లంఘించిన 23 సంస్థలకు నోటీసులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 10 (వుదయం) :**

తెలంగాణలోని పలు హోటళ్లు, రెస్టారెంట్లు, స్వీట్‌షాప్‌లు, బేకరీలు, దాబాలు మరియు హాస్టళ్లపై 'టీజీ సేఫ్' (TG SAFE) బృందాలు స్పెషల్ డ్రైవ్ పేరిట విరుచుకుపడ్డాయి. కోర్ అర్బన్ రీజియన్ పరిధికి వెలుపల ఉన్న వివిధ జిల్లాల్లోని మొత్తం 46 ఆహార కేంద్రాల్లో అధికారులు ఒకేసారి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. పలు చోట్ల కల్తీ, కలుషిత మాంసంతో పాటు కుళ్లిపోయిన కూరగాయలను వినియోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. మరికొన్ని ప్రాంగణాల్లో ఆహార పదార్థాలపై బొద్దింకలు, ఈగలు, ఎలుకలు స్వేచ్ఛగా తిరుగుతుండటం చూసి అధికారులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అపరిశుభ్రంగా ఉన్న రిఫ్రిజిరేటర్లు, వెజ్ మరియు నాన్‌వెజ్ పదార్థాలను ఒకే చోట పక్కపక్కనే నిల్వ చేయడం వంటి తీవ్ర నిర్లక్ష్యాన్ని అధికారులు పట్టుకున్నారు. లేబులింగ్ లేకపోవడం, కాలం చెల్లిన (ఎక్స్‌పైరీ) ఉత్పత్తులు, పురుగులు పట్టిన ఆహార పదార్థాలను విక్రయానికి ఉంచడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆహారాన్ని తయారుచేసే సిబ్బంది కనీస వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడంపై ఫుడ్ సేఫ్టీ అధికారులు తీవ్రంగా పరిగణించారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా ఉన్న 22 ఆహార శాంపిళ్లను సేకరించి ల్యాబ్‌కు పంపగా, కుళ్లిపోయిన పదార్థాలను అక్కడికక్కడే పారబోసి ధ్వంసం చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన 23 సంస్థలకు ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు జారీ చేయగా, ప్రజారోగ్యాన్ని తీవ్ర ప్రమాదంలో పడేసిన 3 ఆహార కేంద్రాల ఎఫ్ఎస్ఎస్ఏఐ (FSSAI) లైసెన్సులను అధికారులు తక్షణమే సస్పెండ్ చేశారు. స్టేషన్ ఘన్‌పూర్‌లోని 'మహేంద్ర మీల్స్, బిర్యానీ అండ్ కర్రీ పాయింట్', కరీంనగర్ బావ్‌పేటలోని 'శ్రీ బాలాజీ మ్యాజిక్ మిఠాయి దుకాణం', యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ NH 65లోని 'చాచా ఫ్యామిలీ దాబా'లలో దాడులు చేసి, వ్యాపార కార్యకలాపాలను వెంటనే నిలిపివేయాలని ఆదేశించారు. ఆహార భద్రతా ప్రమాణాలు పాటించని వారిపై భవిష్యత్తులో మరింత కఠిన చర్యలు ఉంటాయని అధికారులు హెచ్చరించారు.

## మైనర్ బాలికపై ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయుడి అఘాయిత్యం

### ఎస్సీ,ఎస్టీ,పోక్సో చట్టాల కింద కేసు నమోదు,రిమాండ్ కు తరలింపు

**ధర్మపురి సెప్టెంబర్10(వు దయం ప్రతినిధి):**



ధర్మపురి మండల పరిధిలోని ఒక గ్రామంలో దారుణ ఘటన వెలుగు చూసింది. ప్రైవేట్ పాఠశాలలో చల్లా శ్రీనివాస్ అనే వ్యక్తి ఓ మైనర్ బాలికను లైంగిక వేధింపులకు గురిచేసి,అఘా యిత్యానికి పాల్పడ్డాడు. ఈ సంఘటనకు సంబంధించి గురువారం నిందితుడిపై తీవ్రతరమైన సెక్షన్ల కింద చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. బాధితురాలి తరపున అందిన ఫిర్యాదు మేరకు సీఐ రామ్ నర్సింహారెడ్డి పర్యవేక్షణలో ఎస్ఐ సధాకర్ నిందితుడిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టంతో పాటు పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేశారు. అనంతరం నిందితుడిని అదు పులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు.

## బ్రిక్స్ సదస్సుకు ఢిల్లీ సిద్ధం



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10 (ఎఎంఎస్) :** దేశ రాజధాని న్యూఢిల్లీ వేదికగా జరగనున్న ప్రతిష్ఠాత్మక బ్రిక్స్ (BRICS) శిఖరాగ్ర సదస్సుకు సర్వం సిద్ధమైంది. ఈ నెల 12, 13 తేదీల్లో ప్రగతి మైదాన్‌లోని భారత్ మంటపంలో నిర్వహించే ఈ భేటీకి ప్రపంచ దేశాల అగ్రనేతలు తరలిరానుండటంతో అధికారులు, పోలీసులు అభేద్యమైన భద్రతా వలయాన్ని ఏర్పాటు చేశారు. భద్రతా చర్యల్లో భాగంగా దాదాపు 15 వేల మంది పోలీసులు, 200 పారామిలటరీ కంపెనీలను రంగంలోకి దించారు. విమానాశ్రయం, ప్రముఖ హోటళ్లు, భారత్ మంటపం పరిసర ప్రాంతాల్లో నిఘాను తీవ్రతరం చేశారు. కీలక ప్రాంతాల్లో అనుమానాస్పద కదలికలను కనిపెట్టేందుకు 500 సీసీ కెమెరాలతో పాటు అత్యాధునిక నిఘా పరికరాలు, వైమానిక ముప్పులను తిప్పికొట్టేందుకు యాంటీ డ్రోన్ వ్యవస్థలను సిద్ధం చేశారు. వీఐపీల కాన్వాయ్‌ల రాకపోకల కోసం ప్రత్యేక ట్రాఫిక్ కారిడార్లను ఖరారు చేశారు. మరోవైపు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ భారత్ పర్యటనపై గత కొన్ని రోజులుగా నెలకొన్న ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. బ్రిక్స్ సదస్సులో పాల్గొనేందుకు జిన్‌పింగ్ ఢిల్లీకి రానున్నట్లు చైనా ప్రభుత్వ రంగ మీడియా సంస్థ 'జిన్హువా' అధికారికంగా ధ్రువీకరించింది. అంతకుముందు ఈ పర్యటనపై చైనా విదేశాంగ శాఖ స్పష్టత ఇవ్వకపోవడంతో ఆయన రాకపై సందిగ్ధత వ్యక్తమైన సంగతి తెలిసిందే. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో పాటు ఇతర సభ్య దేశాధినేతలు కూడా ఈ సదస్సుకు హాజరుకానున్నారు. 1962 యుద్ధం నుంచి భారత్‌చైనా మధ్య సరిహద్దు వివాదాలు కొనసాగుతున్నప్పటికీ, 2020 గల్వాన్ లోయ ఘర్షణల తర్వాత ఇరుదేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు ఏర్పడ్డాయి. అయితే ఇటీవల కాలంలో ఇరు పక్షాలూ కొంత పట్టువిడుపులు ప్రదర్శిస్తున్నాయి. గతేడాది ప్రధాని మోదీ షాంఘై సహకార సదస్సు (SCO)కు హాజరైన నేపథ్యంలో, ఈ బ్రిక్స్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ల మధ్య ప్రత్యేక ద్వైపాక్షిక చర్చలు జరిగే అవకాశం ఉందని దౌత్య వర్గాలు భావిస్తున్నాయి.

## సర్‌కు ముందే11 లక్షల ఓట్ల తొలగింపు!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10 (ఎ.ఎం.ఎస్) :** ఢిల్లీలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రారంభానికి ముందే ఏకంగా 11 లక్షల మందికి పైగా ఓటర్లు జాబితా నుంచి తొలగించబడటం తీవ్ర కలకలం రేపుతోంది. గతేడాది అసెంబ్లీ ఎన్నికల్లో 70 నియోజకవర్గాల్లో 68 చోట్ల గెలుపు మెజారిటీ కంటే తొలగించిన ఓటర్ల సంఖ్య అధికంగా ఉండటం ఎన్నికల ప్రక్రియ విశ్వసనీయతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఓటరు జాబితాల ప్రక్షాళన పేరుతో ప్రజల ఓటుహక్కును హరించే ప్రయత్నం జరుగుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఢిల్లీలో సర్ ప్రారంభానికి ముందే 11 లక్షల మందికి పైగా ఓటర్లు జాబితా నుంచి తొలగించబడినట్టు తాజా నివేదిక వెల్లడించింది.

## పట్టణ పాలనలో పౌర భాగస్వామ్యమే లక్ష్యం

### ఆర్డబ్ల్యూఏ ఉద్యమ సీనియర్ నేత బాబ్జీకి జీహెచ్ఎంసీ బాధ్యతలు



**హైదరాబాద్, సెప్టెంబర్ 10 (వుదయం) :** యునైటెడ్ ఫెడరేషన్ ఆఫ్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్స్ (UFeRWAs) తెలంగాణ రాష్ట్ర సమాఖ్యకు చెందిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (GHMC) చాప్టర్ నూతన అధ్యక్షుడిగా ప్రముఖ న్యాయవాది, పఆర్ నిపుణుడు శ్రీ వై. బాబ్జీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సికింద్రాబాద్ అల్వాల్‌లో నిర్వహించిన ఫెడరేషన్ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఈ మేరకు ఆయనను ఎన్నుకున్నట్లు సంస్థ ప్రతినిధులు ప్రకటించారు. ఫెడరేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ రావు వి.బి.జె. చెలికాని అధ్యక్షతన ఈ సమావేశం ఘనంగా జరిగింది.

గత నాలుగు దశాబ్దాలుగా నివాసితుల సంక్షేమ సంఘాల (RWA) ఉద్యమంలో బాబ్జీ క్రియాశీల పాత్ర పోషిస్తున్నారు. 1980లలో బాగ్‌లింగంపల్లి ఆర్‌డబ్ల్యూఏతో పౌర సేవా ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆయన, 2000వ దశకంలో సంజీవరెడ్డి నగర్ అసోసియేషన్‌లో కీలక సేవలు అందించారు. ప్రస్తుతం కూకట్‌పల్లి ధరణి నగర్ ఆర్‌డబ్ల్యూఏ అడ్వైజరీ కౌన్సిల్ కన్వీనర్‌గా కొనసాగుతున్నారు. జీహెచ్ఎంసీ చాప్టర్ అధ్యక్ష బాధ్యతలతో పాటు రాష్ట్ర సమాఖ్య ఉపాధ్యక్షుడిగా, 'యూఎన్‌హ్యాబిటాట్' వ్యవహారాల బాధ్యుడిగా మరియు జాతీయ స్థాయి 'కోర్వా' (CoRWA) మండలి సభ్యుడిగా కూడా ఆయన వ్యవహరిస్తారు.

## రూ.5 లక్షల ఉచిత సాయం హిస్టారికల్ నిర్ణయం

### 59 వేల గుడిసెల స్థానంలో పక్కా ఇళ్లు

**హైదరాబాద్, సెప్టెంబర్ 10 (వుదయం)** పేదల ఆత్మగౌరవాన్ని నిలబెడుతూ వారు నివసిస్తున్న సొంత నియోజకవర్గాల్లోనే ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వడమే ప్రజా ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అసెంబ్లీ సాక్షిగా వెల్లడించారు. శాసనసభలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన గురువారం సుదీర్ఘ సమాధానమిచ్చారు. ఉపాధి కోసం పేదలను ఊళ్లకు 30 నుండి 40 కిలోమీటర్ల దూరంలోకి పంపే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఎకరం రూ.150 నుంచి 200 కోట్ల విలువ చేసే ఖరీదైన ప్రాంతాల్లో కూడా నిరుపేదలకు పక్కా గృహ వసతి కల్పించేలా ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. లబ్ధిదారుల ఎంపికలో రాజకీయం లేకుండా, ఫీల్డ్ వెరిఫికేషన్ ద్వారా పూర్తి పారదర్శకత పాటిస్తున్నామని చెప్పారు.

దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఉచిత ఆర్థిక సాయం తెలంగాణలోనే అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. రెండు విడతల్లో దాదాపు 8 లక్షల ఇళ్లకు గాను రూ.40 వేల కోట్లకు పైగా వ్యయం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. సాంకేతిక లోపాలతో నిలిచిపోయిన 3,200 ఇళ్ల నిధులను క్లియర్ చేశామని, ఈ వారంలోనే లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తామని ప్రకటించారు. ఉమ్మడి ఏపీ కాలం నుండి మిగిలి ఉన్న భూములను గుర్తించి, నెల రోజుల్లోగా నిరుపేదలకు అందించాలని కలెక్టర్లను ఆదేశించామన్నారు. నిర్మాణ ఖర్చులు తగ్గించేందుకు 50 కేజీల సిమెంట్ బ్యాగ్‌ను మార్కెట్ ధర రూ.310 కి బదులు రూ.230 కే అందించేలా కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకున్నామని, స్టీల్‌పై కూడా రాయితీలు పరిశీలిస్తున్నామని వివరించారు.

దశాబ్దాలుగా గుడిసెల్లోనే కాలం వెళ్లదీస్తున్న వారికి గుడ్‌న్యూస్ చెబుతూ, రెండో విడతలో 59 వేల గుడిసెల స్థానంలో ప్రాధాన్యత ప్రకారం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. హైదరాబాద్ క్యూర్ పరిధిలో పైలట్ ప్రాజెక్టుగా



చేపట్టిన 'ఇందిరమ్మ టవర్స్' నిర్మాణాలను పూర్తి చేసి వచ్చే బోనాల పండుగ నాటికి గృహప్రవేశాలు చేయిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక స్తోమత లేని డ్వాక్రా మహిళా సభ్యులకు రూ.లక్ష ముందస్తు అడ్వాన్స్‌గా అందించే సదుపాయం కల్పించామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా మిగిలిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు రూ.600 కోట్లు ఖర్చు చేయడంతో పాటు, రూ.750 కోట్ల పాత బకాయిలను కూడా తమ ప్రభుత్వమే చెల్లించిందని మంత్రి పొంగులేటి అసెంబ్లీలో స్పష్టం చేశారు.


## ఇంతే కదా...!




## ఇరాన్ వివాదంలో అమెరికా వర్సెస్ చైనా



**బీజింగ్:** ఇరాన్‌తో వాణిజ్య సంబంధాలు కొనసాగించే దేశాలపై కఠిన ఆంక్షలు విధిస్తామని హెచ్చరిస్తున్న అమెరికా, ఈ విషయంలో చైనా వైఖరిపై తీవ్ర ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేస్తోంది. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న చైనా, ఇరాన్ ముడి చమురుకు ప్రధాన కొనుగోలుదారుగా ఉంటూ ఆ దేశానికి ఆర్థికంగా పెద్ద దిక్కుగా నిలుస్తోంది. ఇరాన్‌ను దారికి తెచ్చేందుకు చైనా మద్దతు అత్యంత కీలకమని భావిస్తున్న వాషింగ్టన్, ఆంక్షల పేరిట బెదిరింపులకు దిగుతున్నప్పటికీ బీజింగ్ మాత్రం ఏమాత్రం లొంగడం లేదు. ఇరాన్, రష్యా వంటి మిత్రదేశాలతో సత్సంబంధాలు, చట్టబద్ధమైన వ్యాపారాలు కొనసాగించే హక్కు తమకు ఉందంటూ అమెరికా ఒత్తిడిని చైనా ఖండించింది. వచ్చే నెలలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ అమెరికాలో పర్యటించనున్న నేపథ్యంలో, ఇరాన్‌పై ఆర్థిక ఆంక్షల సడలింపు లేదా సహకారం కోరేందుకు అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రయత్నాలు చేయవచ్చని తెలుస్తోంది. అయితే చైనా వ్యాపార విధానాలను లేదా ఇతర దేశాలతో జరిపే వాణిజ్యాన్ని వాషింగ్టన్ ఎలా నిర్దేశిస్తుందని బీజింగ్ వర్గాలు ఘాటుగా ప్రశ్నిస్తున్నాయి. అమెరికా డాలర్ వ్యవస్థ మరియు ఆంక్షలకు దొరక్కుండా ప్రత్యేక బ్యాంకింగ్, ట్యాంకర్ నెట్‌వర్క్ ద్వారా ఇరాన్ నుంచి చమురు దిగుమతులు కొనసాగించడంలో చైనా ఇప్పటికే సఫలమైంది. చైనా వద్ద ఉన్న అరుదైన ఖనిజాల సరఫరా వ్యవస్థపై ఆ దేశానికున్న పట్టు కారణంగానే, చైనాపై కఠిన ఆంక్షలు విధించే విషయంలో అమెరికా వెనకడుగు వేస్తోంది.



# రవాణా అవసరాలపై మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఎమ్మెల్యే విజయుడు వినతి

**అలంపూర్ సెప్టెంబర్ 10 (వుదయం కరస్పాండెంట్)**



అలంపూర్ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. నియోజకవర్గంలో నెలకొన్న రవాణా సమస్యలు, భవిష్యత్ అవసరాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.అలంపూర్ ఎక్స్ రోడ్‌లో మినీ బస్ డిపో ఏర్పాటు చేయడంతో పాటు, డిపో పరిధిలో ప్రభుత్వ ఆధ్వర్యంలో పెట్రోల్ పంప్ ఏర్పాటు చేయాలని కోరారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ వాహనాల ఛార్జింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అయిజ బస్ టెర్మినల్ అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అలంపూర్ నియోజకవర్గంలో బస్సుల సంఖ్య పెంచి గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, మహిళలు, గ్రామీణ ప్రజలకు అనుకూలంగా సమయానుకూల బస్సు సర్వీసులు నడిపేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే విజయుడు ప్రతిపాదించిన అంశాలపై మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు



- **దాసుపల్లి సర్పంచ్ శ్రీదేవి**
- **స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ**

**తెలకపల్లి, సెప్టెంబర్ 10 (వుదయం ప్రతినిధి):**


అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని దాసుపల్లి సర్పంచ్ శ్రీదేవి అన్నారు.

తెలకపల్లి మండలం దాసుపల్లి గ్రామంలో గురువారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీదేవి 320 మంది లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఇందులో పాత లబ్ధిదారులతో పాటు కొత్తగా 20 మందికి కార్డులు మంజూరయ్యాయని తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద ప్రజలకు సన్నబియ్యం పంపిణీతో పాటు స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తోందన్నారు. రేషన్ కార్డులే కాకుండా ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నరేష్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నల్లకుంటలో కుక్కల గుంపుల స్వైర విహారం

- **బైక్‌పై దాడితో కార్పెంటర్‌కు తీవ్ర గాయాలు.. తక్షణ చర్యలు చేపట్టాలని 21వ వార్డు కౌన్సిలర్ డిమాండ్**

**గద్వాల సెప్టెంబర్ 10 (వుదయం కరస్పాండెంట్)**



గద్వాల పట్టణంలోని 21వ వార్డు నల్లకుంటలో వీధి కుక్కల బెడద రోజురోజుకూ పెరుగుతోందని, ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతోందని 21వ వార్డు కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల బైక్‌పై వెళ్తున్న కార్పెంటర్ వీరన్నచారిని కుక్కల గుంపు వెంబడించి దాడి చేయడంతో అదుపుతప్పి కిందపడగా భుజం ఎముక విరగడంతో పాటు ముఖంపై గాయాలయ్యాయని తెలిపారు. కుక్కల దాడులపై గత మూడు నెలలుగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల్లో పలుమార్లు ప్రస్తావించినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. కుక్కలకు కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు చేసి తిరిగి నల్లకుంటలోనే వదిలేస్తున్నారని, ఇందుకోసం ఏర్పాటు చేసిన కేంద్రం కూడా నల్లకుంటలోనే ఉండటంతో సమస్య మరింత తీవ్రమవుతోందని పేర్కొన్నారు. కుక్కలకు రక్షణ కల్పిస్తున్న అధికారులు ప్రజలకు మాత్రం రక్షణ కల్పించలేకపోతున్నారని విమర్శించారు. నల్లకుంటలోని కుక్కలను తక్షణమే పట్టుకుని ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్‌పర్సన్ తుమ్మల జయలక్ష్మి నర్సింలు, మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. అధికారులు స్పందించకపోతే రాత్రివేళ నల్లకుంటకు వచ్చి పరిస్థితిని స్వయంగా పరిశీలించాలని సవాల్ చేశారు.

# నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు



- **ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు.. గణేష్ ఉత్సవాలు, లోక్ అదాలత్‌పై ప్రత్యేక దృష్టి**
- **ఎస్పీ శ్రీనివాస రావు**

**గద్వాల, సెప్టెంబర్ 10 (వుదయం బ్యూరో)**

జిల్లాలో నేరాల నియంత్రణతో పాటు ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి బాధితులకు సత్వర న్యాయం అందించాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మంత్లీ క్రైమ్ రివ్యూ సమావేశంలో పెండింగ్ కేసులు, బీట్ సిస్టమ్, పెట్రోలింగ్, సీసీటీఎన్ఎస్, ట్రాఫిక్, సైబర్ నేరాలపై సమీక్షించారు. బీట్ సిస్టమ్‌ను బలోపేతం చేసి బ్లూ కోల్ట్స్, పెట్రోలింగ్ ద్వారా ప్రజలకు కనిపించేలా పోలీసింగ్ నిర్వహించాలని సూచించారు. గంజాయి, మట్కా, జూదం, ఇసుక అక్రమ రవాణా, పీడీఎస్ బియ్యం అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్లను గుర్తించి చర్యలు చేపట్టాలని, సైబర్ మోసాలపై విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. సెప్టెంబర్ 12న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ ద్వారా పరిష్కరించదగిన కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించేలా న్యాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. రానున్న గణేష్ నవరాత్రుల సందర్భంగా మండపాల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయించి, నిమజ్జనం, ట్రాఫిక్, ప్రజల రాకపోకలపై ముందస్తు ప్రణాళికతో భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మహిళలు, చిన్నారుల భద్రతతో పాటు డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమాలను విస్తృతం చేయాలని తెలిపారు. సీసీటీఎన్ఎస్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందిని ఎస్పీ అభినందించి రివార్డులు అందజేశారు. సమావేశంలో అదనపు ఎస్పీ కె. శంకర్, డీఎస్పీ వై. మొగిలయ్యతో పాటు సీఐలు, ఎస్సైలు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# భూస్వామ్య దోపిడీపై ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

- **ఆమె ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి**
- **కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**గద్వాల సెప్టెంబర్ 10 (వుదయం బ్యూరో)**



భూమి, భుక్తి కోసం భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా వీరనారి చాకలి ఐలమ్మ సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ఐలమ్మ వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్‌లో ఆమె చిత్రపటానికి కలెక్టర్‌తో పాటు అధికారులు, రజక సంఘం నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ చూపిన ధైర్యసాహసాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయని కలెక్టర్ పేర్కొన్నారు. దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా ఆమె చేసిన పోరాటం సామాజిక న్యాయానికి ప్రతీకగా నిలిచిందన్నారు. ఐలమ్మ స్ఫూర్తిని కొనసాగిస్తూ సమాజంలో సమానత్వం, న్యాయం కోసం కృషి చేయడమే ఆమెకు నిజమైన నివాళి అని అన్నారు. ఆమె సేవలను గుర్తిస్తూ ప్రభుత్వం జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తోందని, కోఠి ఉమెన్స్ కాలేజీకి ఆమె పేరు పెట్టడం గర్వకారణ మన్నారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మనోజ్‌కుమార్ రెడ్డి, బీసీ అభివృద్ధి శాఖ అధికారి అక్బర్ పాషా, రజక సంఘం నేతలు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తాం

- **భూమి, భుక్తి కోసం ఆమె చేసిన పోరాటం చిరస్మరణీయం**
- **బీఆర్ఎస్ ఇన్‌చార్జి బాసు హనుమంతు నాయుడు**

**ధరూర్ సెప్టెంబర్ 10 (వుదయం కరస్పాండెంట్)**



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీఆర్ఎస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జి బాసు హనుమంతు నాయుడు పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ధరూర్ మండల కేంద్రంలో ఆమె విగ్రహానికి పార్టీ నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం పోరాడిన చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలు, త్యాగాలు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. నైజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డి ప్రజల హక్కుల కోసం పోరాడిన మహా యోధురాలు ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఆమె ప్రదర్శించిన తెగువ, పోరాట పటిమ తెలంగాణ ధీరత్వానికి, బహుజనుల పోరాట స్ఫూర్తికి ప్రతీకగా నిలిచాయని పేర్కొన్నారు.చాకలి ఐలమ్మ జీవిత చరిత్ర, పోరాట స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించేందుకు గత కేసీఆర్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుందని, ఆమె జీవిత చరిత్రను పాఠశాల విద్యలో పాఠ్యాంశంగా చేర్చిందని ఆయన గుర్తు చేశారు. ఐలమ్మ ఆశయాలు, స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాజారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ప్రతాప్, వెంకటేష్ నాయుడు, చక్రిధర్ రెడ్డి, ఆంజనేయులు, జాంపల్లి భరత్ సింహారెడ్డి, రాజశేఖర్, మున్నారు వీరారెడ్డి, అరవిందు, ప్రహ్లాద్, ఊర్ల చిన్న వీరేష్, యుగంధర్, నరసింహులు, ఈరన్న, తిమ్మప్ప, రాముడు, మల్లికార్జున్, మహేందర్, నరేష్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏడు కొండల వెంకన్నకు గద్వాల మగ్గం కానుక

- **ఏరువాడ జోడు పంచల వెనుక నాలుగు శతాబ్దాల భక్తి పరంపర**
- **శ్రావణంలో మొదలై.. 41 రోజుల నిష్ఠతో సాగే నేత**
- **నామాల మగ్గంపై దారం దారంగా రూపుదిద్దుకునే అపురూప వస్త్రం**
- **బ్రహ్మోత్సవాల తొలిరోజున శ్రీవారి మూలవిరాట్‌కు అలంకరణ**

**గద్వాల, సెప్టెంబరు 10 (వుదయం బ్యూరో)**



ఒక మగ్గం.. కొన్ని దారాలు.. ముగ్గురు నేతకారుల చేతుల కదలికలు.. గోవింద నామస్మరణ. చూడటానికి ఇది చేనేత ప్రక్రియే. కానీ ఆ మగ్గంపై రూపుదిద్దుకునేది సాధారణ వస్త్రం కాదు. ఏడు కొండల వెంకన్నకు సమర్పించే భక్తి కానుక. గద్వాల నేలపై శ్రావణమాసంలో మొదలయ్యే ఈ నేత.. 41 రోజుల పాటు నియమ నిష్ఠల మధ్య కొనసాగుతుంది. ఒక్కో దారం జాగ్రత్తగా అమర్చుకుంటూ.. అనుభవం కలిగిన చేతులు సమన్వయంతో కదులుతూ.. చివరకు సుమారు 11 గజాల పొడవైన ఏరువాడ జోడు పంచలు సిద్ధమవుతాయి. ఆ తర్వాత వాటి గమ్యం తిరుమల. శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల తొలిరోజున మూలవిరాట్‌కు అలంకరించే ఈ పంచలు.. గద్వాల చేనేత కళకు, సంస్థాన వారసత్వానికి, తరతరాల భక్తి సంప్రదాయానికి సజీవ సాక్ష్యంగా నిలుస్తున్నాయి. నాలుగు శతాబ్దాల అనుబంధం గద్వాల సంస్థానానికి కళలు, కళాకారుల పట్ల ఉన్న ఆదరణ చరిత్రలో ప్రత్యేకంగా కనిపిస్తుంది. అందులో చేనేతకు మరింత ప్రాధాన్యం ఉండేది. అదే వారసత్వంలో భాగంగా శ్రీవేంకటేశ్వర స్వామివారికి ప్రత్యేక వస్త్రాలను సమర్పించే సంప్రదాయం ఏర్పడినట్లు ప్రచురిత చారిత్రక కథనాలు పేర్కొంటు న్నాయి. ఈ సంప్రదాయానికి సుమారు 400 ఏళ్లకు పైగా చరిత్ర ఉందని పలు ఆధారాలు, ప్రచురణలు ప్రస్తావిస్తున్నాయి.సంస్థానాలు కనుమరుగయ్యాయి. రాజరిక వ్యవస్థ ముగిసింది. తరాలు మారాయి. జీవన విధానాలు మారాయి. కానీ.. మగ్గం మాత్రం ఆగలేదు. శ్రీవారికి ఏరువాడ జోడు పంచలను సమర్పించే సంప్రదాయం కొనసాగుతూనే ఉంది. రాజవంశ వారసత్వం నుంచి వచ్చిన ఆచారం.. స్థానిక నేతకారుల చేతుల్లో చేనేత వారసత్వంగా మారి నేటి వరకు ప్రయాణించింది. ఏరువాడ'.. ప్రత్యేక గుర్తింపు గద్వాల చేనేతకు ప్రత్యేకమైన భౌగోళిక, సాంస్కృతిక నేపథ్యం ఉంది. కృష్ణా, తుంగభద్ర నదుల మధ్య ప్రాంతంలో విస్తరించిన ఈ నేల శతాబ్దాలుగా చేనేత కళకు నిలయంగా ఉంది. ఈ ప్రాంతంలో ప్రత్యేక పద్ధతిలో తయారయ్యే పంచలు కాలక్రమంలో 'గద్వాల ఏరువాడ జోడు పంచలు'గా గుర్తింపు పొందాయి.పాత ప్రచురణల్లో ఈ నేత సమయంలో ప్రత్యేక ఉపవాస, దీక్ష నియమాలను పాటించే వారని కూడా ప్రస్తావనలు ఉన్నాయి. ఆచరణలో కాలానుగుణంగా మార్పులు వచ్చినా..వస్త్రాన్ని పవిత్ర సేవగా భావించే ఆధ్యాత్మిక దృక్పథం మాత్రం కొనసాగుతోంది. దారం దారంలో గద్వాల కళ ఏరువాడ జోడు పంచలను పరిశీలిస్తే వాటి వెనుక ఉన్న చేనేత నైపుణ్యం స్పష్టంగా కనిపిస్తుంది. నూలు, పట్టు కలయికతో సంప్రదాయ నేత పద్ధతిలో వస్త్రాన్ని రూపొందిస్తారు. ప్రతి దారం ఒక క్రమంలో సాగాలి. అంచులు నిర్దిష్ట రూపంలో రావాలి. మగ్గం కదలికలో ఎక్కడా తేడా రాకూడదు. ముగ్గురు నేతకారులు ఒకేసారి పని చేయడం వల్ల వారి చేతుల మధ్య సమన్వయం అత్యంత కీలకం. ఒక దారం వెనుక ఒక చేయి..

**ఒక అంచు వెనుక ఒక నైపుణ్యం.. ఒక పంచ వెనుక 41 రోజుల శ్రమ..**

ఆ శ్రమ వెనుక శ్రీవారిపై అపారమైన భక్తి.ఇదే ఏరువాడ జోడు పంచల అసలు కథ.11 గజాల వస్త్రం.. అపారమైన భావం ప్రచురిత వివరాల ప్రకారం జోడు పంచలు సుమారు 11 గజాల పొడవుతో తయారవు తాయి. కొలతల కంటే వాటి విలువను నిర్ణయించేది వాటి వెనుక ఉన్న సంప్రదాయం. సాధారణంగా ఒక వస్త్రాన్ని దాని ధర, నాణ్యత, డిజైన్ ఆధారంగా అంచనా వేస్తాం. కానీ ఈ పంచలకు విలువను నిర్ణయించేది వేరే ప్రమాణం.

**ఎవరి కోసం నేశారు? ఎలా నేశారు?**

ఎంత భక్తితో నేశారు? అనే ప్రశ్నలకు సమాధానమే వాటి అసలు విలువ. తిరుమల చేరే క్షణం.. గద్వాల మగ్గంపై మొదలైన ప్రయాణం తిరుమల కొండపైకి చేరుతుంది. బ్రహ్మోత్సవాల తొలి రోజున శ్రీవారి మూలమూర్తికి ఈ పంచలను అలంకరిస్తారని టీటీడీ ప్రచురిత వివరాలు చెబుతున్నాయి. ఆ క్షణం కోసం గద్వాల నేతకారులు ఏడాది మొత్తం ఎదురు చూస్తారు. తమ చేతులతో నేసిన వస్త్రం.. వేలాది కాదు, లక్షలాది భక్తుల ఆరాధ్యదైవమైన శ్రీవారి మూలవిరాట్ సేవలో ఉపయోగపడటం వారికి జీవితంలో దక్కిన అరుదైన గౌరవంగా భావిస్తారు. మగ్గం వద్ద ప్రారంభమైన శ్రమ.. తిరుమలలో శ్రీవారి సేవతో పరిపూర్ణమవుతుంది. శేషవస్త్రంగా మరో అనుబంధం బ్రహ్మోత్సవాల సందర్భంగా పాత పంచలను తొలగించి గద్వాల ఆలయానికి శేషవస్త్రంగా అందించే సంప్రదాయం ఉందని పాత కథనాల్లో ప్రస్తావనలు కనిపిస్తాయి. దీంతో గద్వాల-తిరుమల మధ్య ఉన్న ఆధ్యాత్మిక అనుబంధానికి మరో కోణం కనిపిస్తుంది.గద్వాల నుంచి సమర్పించిన వస్త్రం తిరుమలలో శ్రీవారి సేవలో ఉండి.. అనంతరం తిరిగి గద్వాల ప్రాంతంతో అనుబంధం ఏర్పరచుకోవడం.. ఈ సంప్రదాయానికి ఉన్న ప్రత్యేకతను మరింత స్పష్టం చేస్తుంది. మగ్గం ఆగితే.. ఒక వారసత్వం ఆగినట్టే నేటి ఆధునిక కాలంలో చేనేత రంగం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటోంది. యంత్రాల ఉత్పత్తి పెరిగింది. సంప్రదాయ నేత పద్ధతులకు సమయం ఎక్కువ. నైపుణ్యం కలిగిన కార్మికుల సంఖ్య కూడా తగ్గుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఏరువాడ జోడు పంచల సంప్రదాయం కొనసాగడం సాధారణ విషయం కాదు. ఒక కుటుంబం నుంచి మరో కుటుంబానికి.. ఒక తరం నుంచి మరో తరానికి.. నేత పద్ధతులు బదిలీ అవుతూ వచ్చాయి. ఇక్కడ వారసత్వం అంటే కేవలం పాత మగ్గాన్ని కాపాడటం కాదు. మగ్గం మీద నడిచే దారాల భాషను తర్వాతి తరానికి నేర్పడం.

అదే ఈ సంప్రదాయానికి నిజమైన పరిరక్షణ. గద్వాల నుంచి తిరుమల వరకు.. భారతీయ సంస్కృతిలో దేవాలయాలు కేవలం ప్రార్థనా స్థలాలు మాత్రమే కావు. వాటి చుట్టూ ఎన్నో కళలు, వృత్తులు, సంప్రదాయాలు, జీవన విధానాలు పెనవేసుకుని ఉంటాయి. ఏరువాడ జోడు పంచలు అలాంటి సాంస్కృతిక అనుబంధానికి ఒక చక్కటి ఉదాహరణ.

ఒక వైపు గద్వాల సంస్థాన చరిత్ర.. మరో వైపు తరతరాలుగా కొనసాగుతున్న చేనేత నైపుణ్యం.. ఇంకోవైపు శ్రీవారిపై అచంచలమైన భక్తి.. ఈ మూడు కలిసిన చోటే ఏరువాడ జోడు పంచల కథ మొదలవుతుంది. గద్వాల మగ్గంపై పుట్టిన వస్త్రం.. తిరుమల కొండపై శ్రీవారి సేవలోకి చేరుతుంది. ఇది ఒక వస్త్రం ప్రయాణం కాదు. ఒక సంప్రదాయం ప్రయాణం.

**తరాలు మారినా.. భక్తి దారం తెగకూడదు**

శ్రావణమాసంలో మగ్గానికి శ్రీకారం.. 41 రోజుల నిష్ఠ.. నామాల మగ్గంపై సమన్వయ నేత.. 11 గజాల పవిత్ర వస్త్రం..తిరుమలలో శ్రీవారి మూలవిరాట్ సేవ..ఈ ప్రతి దశ వెనుక గద్వాల నేతకారుల చెమట ఉంది. వారి కళ ఉంది. అంతకన్నా ముఖ్యంగా.. వారి భక్తి ఉంది. అందుకే ఏరువాడ జోడు పంచలు కేవలం రెండు పంచలు కావు. అవి గద్వాల సంస్థాన వారసత్వానికి గుర్తు. అవి చేనేత కార్మికుల అద్భుత నైపుణ్యానికి నిదర్శనం.అవి తరతరాలుగా వస్తున్న భక్తి పరంపరకు ప్రతీక. అవి గద్వాల నేల నుంచి ఏడు కొండల వెంకన్నకు సమర్పించే అపురూప మైన కానుక. గద్వాల మగ్గంపై కదిలే ప్రతి దారం. తిరుమల శ్రీవారి సేవతో ముడిపడినంతకాలం.. ఈ సంప్రదాయం జీవించే ఉంటుంది. తరాలు మారొచ్చు. మగ్గాలు మారొచ్చు. కాలం మారొచ్చు. కానీ.. వెంకన్నకు గద్వాల చేనేత భక్తి కానుకగా సాగే ఈ దారం మాత్రం తెగకూడదు.

# యంగ్ ఇండియా స్కూల్ పనులు, ఎస్ఐఆర్ ప్రక్రియపై కలెక్టర్ సమీక్ష

- **యంగ్ ఇండియా స్కూల్ పనులను వేగవంతం చేయాలి**
- **భవన నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలి**
- **కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**కేటీ దొడ్డి సెప్టెంబర్ 10 (వుదయం కరస్పాండెంట్)**



కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌లో విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ముందుకు సాగుతోందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ఈ నేపథ్యంలో పాఠశాల భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.గురువారం కేటీ దొడ్డి మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అకాడమిక్ బ్లాక్, డైనింగ్ హాల్, డార్మెటరీ, స్టాఫ్ క్వార్టర్స్ తదితర భవనాల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. స్కూల్ పూర్తి డిజైన్ మ్యాప్‌ను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఒప్పందం ప్రకారం నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేసి అప్పగించాలని సంబంధిత గుత్తేదారును ఆదేశించారు.ఈ తనిఖీలో తహసిల్దార్ కరుణాకర్, ఎంపీడీవో రమణారెడ్డి, టీజీడబ్ల్యూఐడీసీ ఏఈ మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఎస్ఐఆర్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి**

**అర్హులకు కుల ధ్రువీకరణ పత్రాలు రెండు రోజుల్లో జారీ చేయాలి: కలెక్టర్**

అనంతరం జిల్లా కలెక్టర్ కేటీ దొడ్డి తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి మండలంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై అధికారులతో సమీక్షించారు. మ్యాపింగ్ కాని, అనామలీస్ జాబితాలో ఉన్న వారందరికీ నోటీసులు జారీ చేసి, నిర్దేశిత తేదీల్లో విచారణకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అవసరమైన వారికి కుల ధ్రువీకరణ పత్రాలను రెండు రోజుల్లోనే మంజూరు చేయాలని సూచించారు. అనంతరం కార్యాలయం లోని రికార్డు గదితో పాటు వివిధ విభాగాలను పరిశీలించి సిబ్బంది విధులపై ఆరా తీశారు. భూభారతి, సాదా బైనామా తదితర దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

## 2 రోజుల్లో విద్యుత్ సమస్య పరిష్కరించాలి

# లేదంటే రోడ్డెక్కుతాం!

- **బీజేపీ హెచ్చరిక.. రాస్తారోకోతో రహదారులు దిగ్బంధిస్తాం**

**అయిజ సెప్టెంబర్ 10 (వుదయం ప్రతినిధి)**



అయిజలో విద్యుత్ సమస్యపై రైతులతో కలిసి బీజేపీ నేతలు 33/11 కేవీ సబ్‌స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. రైతులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ అందించడంలో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎస్. రామచంద్రారెడ్డి మండిపడ్డారు.రెండు రోజుల్లో సమస్యలు పరిష్కరించకపోతే రాస్తారోకో నిర్వహించి రహదారులను దిగ్బంధిస్తామని బీజేపీ నాయకులు, రైతులు స్పష్టం చేశారు. విద్యుత్ శాఖ ఇన్‌చార్జి ఏఈ మక్బూల్ రెండు రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా తాత్కాలికంగా విరమించారు. హామీ అమలు కాకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని బీజేపీ హెచ్చరించింది.

# ఫామ్ పాండ్ లతో రైతులకు బహుళ ప్రయోజనాలు

- **కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్**

**కోడేరు, సెప్టెంబర్ 10 (వుదయం ప్రతినిధి):**

ఫామ్ పాండ్ లతో రైతులకు బహుళ ప్రయోజనాలు ఉన్నాయని, నీటి నిల్వతో పాటు కూరగాయలు, తీగజాతి పంటలు, చేపల పెంపకానికి వినియోగించుకుని అదనపు ఆదాయం పొందవచ్చని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు.గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం కోడేరు మండలం బావాయిపల్లి గ్రామంలో కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించి వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు.వీబీజీ రామ్ జీ పథకంలో భాగంగా రైతు మహేశ్వరి పొలంలో నిర్మిస్తున్న ఫామ్ పాండ్ పనులను పరిశీలించి పురోగతిపై అధికారులను ఆరా తీశారు. రైతు భర్త బంగారయ్య పొలంలో 12x12 మీటర్ల పరిమాణంలో రూ.1.13 లక్షల అంచనా వ్యయంతో ఫామ్ పాండ్ నిర్మిస్తున్నట్లు అధికారులు వివరించారు. 15 రోజుల్లో పనులు పూర్తి చేస్తామని తెలిపారు. నాణ్యత విషయంలో రాజీ లేకుండా గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఫామ్ పాండ్ ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకుని వ్యవసాయ అవసరాలకు వినియోగించుకోవడంతో పాటు చుట్టూ తీగజాతి మొక్కలు, కూరగాయలు సాగు, చేపల పెంపకం చేపట్టవచ్చని రైతులకు సూచించారు. అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారు లక్ష్మీకళ భర్త చంద్రయ్య నిర్మిస్తున్న ఇంటి పనులను పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసుకోవాలని సూచించారు. గ్రామంలో మొత్తం 14 ఇందిరమ్మ ఇళ్లు మంజూరవగా, రెండు రద్దయ్యాయని, మరో రెండు ఎల్3 దశలో ఉన్నాయని, మిగిలిన 10 వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని అధికారులు వివరించారు. రెండో విడతలో గుడిసెల్లో నివసిస్తున్న అర్హులకు మంజూరైన ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టేలా చర్యలు తీసుకోవాలని, లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందించాలని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట ఎంపీడీవో విజయలక్ష్మి, తహసీల్దార్ ఎం.డి. జమీల్, సర్పంచ్ పరశురాములు, ఏపీవో, ఈసీ, ఏఈ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యల నివారణకు అందరం అండగా నిలుద్దాం



- **మానసిక ఒత్తిడిలో ఉన్నవారికి ధైర్యం, సకాలంలో సహాయం అవసరం**

**ధరూర్ సెప్టెంబర్ 10 (వుదయం కరస్పాండెంట్)**

ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉప్పేర్ ఆధ్వర్యంలో పాత జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు.వైద్యాధికారి డాక్టర్ భరత్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మానసిక ఒత్తిడి, కుంగుబాటుతో బాధపడుతున్న వారికి అండగా నిలిచి, ధైర్యం కల్పించాలని సూచించారు. సకాలంలో కౌన్సెలింగ్, వైద్య సహాయం అందించడం ద్వారా ఆత్మహత్యలను నివారించవచ్చని ఆరోగ్య సిబ్బంది తెలిపారు.అనంతరం ఉద్యోగులు, ఆరోగ్య సిబ్బందితో ఆత్మహత్యల నివారణ ప్రతిజ్ఞ చేయించారు. "మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇద్దాం-జీవితాన్ని కాపాడుదాం" అనే నినాదంతో కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో రవీందర్, ఆరోగ్య పర్యవేక్షకులు శ్యాంసుందర్, లక్ష్మి, మధ్యస్థాయి ఆరోగ్య ప్రదాతలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజినపల్లిలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు




**బిజినపల్లి, సెప్టెంబర్ 10 (వుదయం ప్రతినిధి):**

బిజినపల్లి మండల కేంద్రంలో గురువారం రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. జై రజక, జోహార్ చాకలి ఐలమ్మ నినాదాలతో కార్యక్రమం సాగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ వృత్తిరీత్యా రజక కుటుంబానికి చెందినవారని, పేదరికం, సామాజిక వివక్షను ఎదుర్కొంటూనే తన హక్కుల కోసం ధైర్యంగా నిలబడ్డారని కొనియాడారు. హైదరాబాద్ నిజాం పాలనలో దొరలు, భూస్వాములు రైతుల నుండి పన్నులు, వెట్టిచాకిరీ రూపంలో దోపిడీ చేసేవారని, అలాంటి సమయంలో తన భూమిని స్వాధీనం చేసుకోవాలని చూసిన భూస్వాములను ఎదిరించి పోరాడిన ధీరవనిత ఐలమ్మ అని అన్నారు.1940లలో జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఆమె పాత్ర చిరస్మరణీయమని, ఆమె పోరాటం కేవలం భూమి కోసమే కాకుండా రైతుల హక్కులు, సామాజిక సమానత్వం కోసం జరిగిందని పేర్కొన్నారు. ఆమె ధైర్యం నేటి యువతకు ఆదర్శమని, అన్యాయాన్ని ఎదిరించే స్ఫూర్తిని అందిస్తుందని తెలిపారు. జీవితాంతం ప్రజల హక్కుల కోసం పోరాడిన ఐలమ్మ 1985 సెప్టెంబర్ 10న మరణించారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బిజినపల్లి రజక సంఘం నాయకులు, బీసీ సంఘం నాయకులు, బీఆర్ఎస్ మండల నాయకులు, మండల మైనార్టీ నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గ్రేటర్ హైదరాబాద్



## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి

- మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్

రామచంద్రాపురం:
సెప్టెంబర్ 10 (ఉదయం)



చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా రామచంద్రాపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ వద్ద ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, రజక సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై నివాళులర్పించారు.ఈ సందర్భంగా బూరుగడ్డ పుష్పనగేష్ మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ చేసిన సేవలను కొనియాడారు. తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. ఆమె ధైర్యం, పోరాట పటిమ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, రజక సంఘం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ చైతన్యానికి ప్రతిక చాకలి ఐలమ్మ...

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పటాన్చెరులో చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి కార్యక్రమం..

అమీనాపూర్,
సెప్టెంబర్ 10,ఉదయం.



గడీలపై గళమెత్తి, తెలంగాణ రాష్ట్రంలో భూ పోరాటానికి నాంది పలికి, మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి పురస్కరించుకొని.. పటాన్చెరు డివిజన్ పరిధిలోని రజక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన 41వ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే జీఎంఆర్ పాల్గొని.. చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక భూమిక పోషించి మహిళా చైతన్యానికి స్ఫూర్తిగా నిలిచిన చాకలి ఐలమ్మ పేరును హైదరాబాదులోని మహిళా విశ్వవిద్యాలయానికి నామకరణం చేశారని గుర్తు చేశారు. వారి వారసులకు సైతం సముచిత గౌరవం కల్పించారని పేర్కొన్నారు. ఐలమ్మ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, రజక సంఘం అధ్యక్షుడు మహేష్, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మకు ఘన నివాళులు



గుమ్మడిదల,
సెప్టెంబర్ 10(ఉదయం) :

తెలంగాణ సాయుధ పోరాటంలో ధైర్యసాహసాలతో పోరాడి, పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని గుమ్మడిదల మండలం కనుకుంట గ్రామంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె సేవలను స్మరించుకున్నారు. పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఐలమ్మ చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు చింతల యాదగిరి ముదిరాజ్, మున్సిపల్ అధ్యక్షుడు నర్సపల్లి రాజిరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు పలుకు గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమొల్ల యాదగిరి, ఉపాధ్యక్షుడు అందిపురం రాజు, బూత్ అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, మోర్చా అధ్యక్షుడు అనిల్ రెడ్డి, శివశంకర్, సత్యనారాయణ, ఆంజనేయులు, రజక సంఘం అధ్యక్షుడు నర్సంగారి శేఖర్, నర్సంగారి మురళి, సుధాకర్, వెంకటేష్, లక్ష్మణ్, నరేష్, కృష్ణ, జనార్దన్, అనిల్, బాను, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.రజక సంఘం సభ్యులతో పాటు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని వీరనారి చాకలి ఐలమ్మకు ఘన నివాళులు అర్పించారు.

## డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు



- మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ

రామచంద్రాపురం,
సెప్టెంబర్ 10(ఉదయం)

రామచంద్రపురం పరిధిలోని కాకతీయనగర్ కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ అధికారులను ఆదేశించారు. కాలనీ అధ్యక్షుడు అమృతసాగర్, కమిటీ సభ్యుల ఫిర్యాదు మేరకు జలమండలి అధికారులతో సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలించారు. శాశ్వత పరిష్కారానికి నూతన పైప్‌లైన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.అదేవిధంగా కాకతీయనగర్-శంకర్‌నగర్ బ్రిడ్జి వద్ద చెత్తను డంపింగ్ చేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆయన దృష్టికి తీసుకురాగా, సంబంధిత పారిశుధ్య సూపర్‌వైజర్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.

## జిల్లేలగూడ బడిలో విద్యా పరిశీలన

రంగారెడ్డి జిల్లా



జిల్లేలగూడ MPPSలో విద్యా కార్యక్రమాల అమలును పరిశీలించిన అదనపు కలెక్టర్ డాక్టర్ కె.కిరణ్మయిబాలాపూర్ మండలం జిల్లేలగూడలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (MPPS)ను గురువారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డాక్టర్ కె.కిరణ్మయి, జిల్లా విద్యాశాఖ అధికారి (DEO) ఎస్. వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖ అధికారి (MEO) కృష్ణతో కలిసి సందర్శించి విద్యా కార్యక్రమాల అమలును పరిశీలించారు.ఈ సందర్భంగా పాఠశాలలో అమలవుతున్న తదితర కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. విద్యార్థుల అభ్యసన స్థాయిలు, హాజరు, తరగతి గది బోధనా విధానాలను పరిశీలించి, అభ్యసనలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక శ్రద్ధతో బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి విద్యార్థి అభ్యసన ప్రగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రాథమిక సామర్థ్యాలను పెంపొందించేలా బోధనా విధానాలను మరింత పటిష్టం చేయాలని ఆదేశించారు.అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్ భోజనం నాణ్యత, పరిశుభ్రత, పౌష్టికాహార ప్రమాణాలను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి వారితో ఆత్మీయంగా మమేకమయ్యారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం, పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన మరియు ఆహ్లాదకరమైన పాఠశాల వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



దుండిగల్,
సెప్టెంబర్ 10,(ఉదయం ప్రతినిధి ),

సీఎం సహాయ నిధి నుండి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ద్వారా మంజూరైన రూ. 2,75,000/ విలువైన ఎల్ వోసి చెక్‌ను భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి గొల్ల అశోక్ యాదవ్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ, వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన సహాయం అందేలా ఎల్లప్పుడూ కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దర్శన్ యాదవ్, వికాస్ యాదవ్, సమ్మయ్య, గొల్ల అశోక్ యాదవ్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సాయి లక్ష్మి లేఅవుట్ పార్క్ స్థలాన్ని రక్షించాలి

బాచుపల్లి,
సెప్టెంబర్ 10,(ఉదయం ప్రతినిధి ),



ప్రగతి నగర్‌లోని సాయి లక్ష్మి లేఅవుట్‌లో సర్వే నంబర్లు 181, 183, 186లో ఉన్న సుమారు 1,800-2,000 చదరపు గజాల పార్క్ స్థలాన్ని అధికారులు తక్షణమే రక్షించాలని పార్క్ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు.పార్క్ స్థలంలో గత వారం రోజులుగా రెండు జేసీబీలతో మట్టి తవ్వకాలు, నిర్మాణ పనులు జరుగుతున్నాయని, వెంటనే వాటిని నిలిపివేసి స్థలాన్ని రెవెన్యూ అధికారులతో సర్వే చేయాలని కోరారు. గతంలో ప్రజల కోసం కేటాయించిన ఈ స్థలానికి ప్రగతి నగర్ గ్రామపంచాయతీ సుమారు రూ.10 లక్షలతో ప్రహరీ గోడ నిర్మించిందని, 2021లో తమ ఫిర్యాదుల ఆధారంగా అప్పటి ఐఏఎస్ అధికారి గోపీ పార్క్ స్థలాన్ని రక్షించి, నిర్మాణ అనుమతులను రద్దు చేయాలని హెచ్ఎండీఏకు లేఖ రాసినప్పటికీ, ప్రస్తుతం మళ్లీ నిర్మాణ కార్యకలాపాలు కొనసాగడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆరోపించారు. ఈ మేరకు కాలనీ వాసులతో కలిసి స్థలాన్ని పరిశీలించి డిప్యూటీ కమిషనర్‌కు ఫిర్యాదు చేయడంతో పాటు హైడ్రా, బాచుపల్లి ఎమ్మార్వో కార్యాలయంలో కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పార్క్ స్థలాన్ని రక్షించి రాజీవ్ గాంధీ నగర్, సాయి లక్ష్మి లేఅవుట్ తదితర పరిసర కాలనీల ప్రజల అవసరాలకు వినియోగించాలని డిమాండ్ చేశారు.
అధికారులు వెంటనే చర్యలు తీసుకోకపోతే చుట్టుపక్కల కాలనీల ప్రజలతో కలిసి పార్క్ స్థలం వద్ద భారీ ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్, బిక్షపతి, రవి నాయక్, ఎల్ల స్వామి, గోపాల్ నాయక్, హనుమయ్య, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ ఎస్ యు ఐ మేడ్చల్

- మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడిగా రాకేష్ ముదిరాజ్ నియామకం

మేడ్చల్,
సెప్టెంబర్ 10,(ఉదయం ప్రతినిధి ),



విద్యార్థుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న రాకేష్ ముదిరాజ్‌ను ఎన్ ఎస్ యు ఐ మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా రాకేష్ ముదిరాజ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన జాతీయ అధ్యక్షులు వినోద్ భయ్యా కు, తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు వెంకటస్వామికి జాతీయ లీగల్ సెల్ కన్వీనర్ అక్బర్ కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన నియామకానికి సహకరించిన రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఎన్ ఎస్ యు ఐ ని మరింత బలోపేతం చేస్తానని రాకేష్ ముదిరాజ్ తెలిపారు.

## బోబిలి చెరువు వద్ద నిమజ్జన పరిశీలన

బోబిలి



బోబిలి చెరువు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన గౌరవ చైర్మన్, గౌరవ కమిషనర్బాద్నగర్ పురపాలక సంఘం పరిధిలో గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు చేపట్టిన ఏర్పాట్లను గౌరవ చైర్మన్ గారు మరియు గౌరవ కమిషనర్ గారు బోబిలి చెరువు వద్ద పరిశీలించారు.ఈ సందర్భంగా నిమజ్జనానికి వచ్చే భక్తులకు, గణేష్ విగ్రహాల ఊరేగింపులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. చెరువు వద్ద పారిశుధ్య నిర్వహణ, తాగునీరు, విద్యుత్, లైటింగ్, భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర ఏర్పాట్లను పరిశీలించారు. గణేష్ నిమజ్జన కార్యక్రమం సజావుగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని గౌరవ చైర్మన్ గారు, గౌరవ కమిషనర్ గారు సూచించారు. ప్రజలు మరియు భక్తులు అధికారులకు సహకరిస్తూ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సంబంధిత పురపాలక అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో మదర్ ఫీడింగ్ రూమ్

సంగారెడ్డి,
సెప్టెంబర్ 10:ఉదయం.



ప్రయాణించే తల్లులు తమ శిశువులకు ప్రశాంతమైన, సురక్షితమైన వాతావరణంలో తల్లిపాలు అందించేందుకు సంగారెడ్డి న్యూ బస్టాండ్‌లో మదర్ ఫీడింగ్ రూమ్‌ను ప్రారంభించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా ఈ సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు.మదర్ ఫీడింగ్ రూమ్‌ను సంగారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్, జిల్లా సంక్షేమ అధికారి కె. లలిత కుమారి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రయాణ సమయంలో శిశువులకు తల్లిపాలు అందించేందుకు ఈ ప్రత్యేక గది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించడంతో పాటు మహిళలు, శిశువుల సంక్షేమానికి ఇలాంటి సౌకర్యాలు దోహదపడతాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో సంగారెడ్డి డిపో మేనేజర్ సుధాకర్ రావు, సీడీపీఓ చంద్రకళ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త గడ్డం పల్లవి, సంగారెడ్డి తహసీల్దార్ జయరాం, అంగన్వాడీ సూపర్వైజర్లు, పీఓ లింగం, మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాస్ తో.. అక్షరాస్యులుగా తీర్చిదిద్దుతున్నాం



- వికారాబాద్ జిల్లా మహిళ సమాఖ్య అధ్యక్షురాలు జానకి

(సెప్టెంబర్ 10,
బషీరాబాద్, ఉదయం)

మండల మహిళ స్వయం సహాయక సంఘాలలోని నిరక్షరాస్యత సభ్యురాలను ఉల్లాస్ కార్యక్రమంతో అక్షర జ్ఞానం పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని వికారాబాద్ జిల్లా మహిళ సమాఖ్య అధ్యక్షురాలు జానకి అన్నారు. గురువారం మహిళ సమాఖ్య కార్యాలయంలో నిర్వహించిన 18వ సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. అందరి సహకారంతో 20252026 ఆర్థిక సంవత్సరంలో రూ.3.82 లక్షలకు ఎప్పటికప్పుడు అవగాహన సదస్సులు నిర్వహించమన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రెండు జతల ఏకరూప దుస్తులు కుట్టేందుకు , పుస్తకాల నిర్వహణపై శిక్షణ కల్పించమన్నారు. దీంతోస్వయం ఉపాధితో ఆర్థికంగా వృద్ధిని సాధించేందుకు దోహపడ్డమన్నారు. సంఘం సభ్యులతో ఆర్థిక ప్రగతి నివేదికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏపీఎం పద్మారావు, ఎంపిడిఓ సంపత్ కుమార్, సీసీలు కృష్ణ, భీమ్ నాయక్, ఆయా గ్రామాల సంఘం సభ్యురాలు పాల్గొన్నారు.

## భూమి కొంటే.. ఖాళీ చేయరా?



- స్థలానికి సంబంధించి రవీందర్ చేసిన చట్టబద్ధమైన కొనుగోలు మరియు రిజిస్ట్రేషన్
- అద్దెదారు (చిన్న ఆర్ట్స్ చందర్‌రావు) ఖాళీ చేసేందుకు గడువు కోరడం మరియు కాలయాపన
- సెప్టెంబర్ 6న దోమల్‌గూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు మరియు ఏసీపీ సమక్షంలో చర్చలు
- మంత్రులు, రాజకీయ నాయకుల పేర్లతో అద్దెదారు
- రిజిస్ట్రేషన్ పూర్తైనా స్వాధీనం కోసం రవీందర్ పోరాటం
- చిన్న ఆర్ట్స్ యాజమాన్యంపై ఆరోపణలు.. పోలీసులను ఆశ్రయించిన బాధితుడు

ముషీరాబాద్,
సెప్టెంబర్ 10 (ఉదయం):

భూమిని చట్టబద్ధంగా కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్నప్పటికీ.. స్థలంలో కొనసాగుతున్న అద్దెదారులు ఖాళీ చేయకపోవడంతో వివాదం తలెత్తింది. తాను కొనుగోలు చేసిన స్థలాన్ని స్వాధీనం చేసుకునేందుకు పలుమార్లు ప్రయత్నించినా జాప్యం చేస్తున్నారని రవీందర్ ఆరోపించారు.2026 ఫిబ్రవరిలో అనిల్ కుమార్ యాదవ్ నుంచి భూమిని కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నానని రవీందర్ తెలిపారు. అదే స్థలంలో చిన్న ఆర్ట్స్ సంస్థ కొనసాగుతుండటంతో ఖాళీ చేసి అప్పగించాలని కోరినట్లు చెప్పారు. ఈ క్రమంలో చిన్న ఆర్ట్స్ యజమాని చందర్‌రావుతో మాట్లాడగా.. తమకు ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని, నెల రోజుల్లో ఖాళీ చేస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.అయితే నెల గడిచినా స్థలం ఖాళీ చేయకపోవడంతో ఏప్రిల్‌లో మరోసారి కోరినా కాలయాపన చేశారని రవీందర్ ఆరోపించారు. సెప్టెంబర్‌లో మరోసారి స్థలాన్ని అప్పగించాలని కోరిన సమయంలో.. తనకు సమాచారం ఇవ్వకుండా అనిల్ కుమార్ యాదవ్ భూమిని విక్రయించారని చందర్‌రావు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు రవీందర్ తెలిపారు.ఈ వ్యవహారంపై సెప్టెంబర్ 6న దోమల్‌గూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. అనంతరం ఏసీపీ యాదగిరి సమక్షంలో రవీందర్, అనిల్ కుమార్ యాదవ్, చందర్‌రావులతో చర్చలు జరిగాయని తెలిపారు. మరో 10-15 రోజుల గడువు ఇవ్వాలని సూచించగా.. చందర్‌రావు మాత్రం రెండేళ్ల సమయం కావాలని కోరినట్లు రవీందర్ పేర్కొన్నారు. "సొంతంగా ఇల్లు నిర్మించుకోవాలనే రెండేళ్లు వేచి ఉండే పరిస్థితి లేదు" అని రవీందర్ ఆవేదన వ్యక్తం చేశారు. చంపిస్తానని చెప్పినా ఇప్పటివరకు స్పందించలేదని రవీందర్ వాపోయారు... ఇస్తానని చెప్పినా ఇప్పటివరకు స్పందను,బీజేపీ కిషన్ రెడ్డి పేర్లను ప్రస్తావిస్తూ బెదిరిస్తున్నడు అని రవీందర్ తెలిపారు. "ఒక మధ్యతరగతి వ్యక్తి తన ఊరిలో ఉన్న స్థలాలను అమ్ముకుని, హైదరాబాద్‌లో భూమి కొనుగోలు చేస్తే చివరకు ఇలాంటి పరిస్థితిని ఎదుర్కోవాల్సిందేనా?" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తాను భూమిని చట్టబద్ధంగా కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్నానని, తన స్థలాన్ని ఖాళీ చేసి స్వాధీనం అప్పగించాలని రవీందర్ కోరుతున్నారు. అవసరమైతే న్యాయపరమైన మార్గాల్లో ముందుకు వెళ్తానని తెలిపారు. ప్రస్తుతం భూమి స్వాధీనం, ఖాళీ చేయించే అంశంపై వివాదం కొనసాగుతోంది.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే



చేవెళ్ల,
సెప్టెంబర్ 10 (ఉదయం)

చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నూతన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ గురువారం ఫ్రెషర్స్ డే వేడుకలను నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. కాంచనలత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు సానుకూల దృక్పథం, సమయ పాలనతో చదువుపై ప్రత్యేక దృష్టి సారించి లక్ష్యాలను సాధించాలని సూచించారు.ముఖ్య అతిథి శాంతి సాగర్ మాట్లాడుతూ..ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యతో పాటు ప్రాక్టికల్ స్కిల్స్ ఎంతో అవసరమని తెలిపారు. 5 W's ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థులకు శిక్షణా కార్యక్రమాలు, వర్క్‌షాప్‌ల ద్వారా సహకారం అందిస్తామని చెప్పారు.వైస్ ప్రిన్సిపాల్ డా. ఎం. రమేష్ బాబు, డా. ఎం.ఎ. మాలిక్ విద్యార్థులు కళాశాలలోని వనరులను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాల దిశగా ముందుకు సాగాలని సూచించారు.కాగా, విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అంత్యక్రియలకు ఆర్థికసాయం



సెప్టెంబర్
10, బషీరాబాద్, ఉదయం)

బషీరాబాద్ మండలం కాసింపూర్ గ్రామ మాజీ సర్పంచి చింతకింది వెంకటయ్య (50) అనారోగ్యంతో బుధవారం మృతి చెందడం పట్ల పాక్స్ ఉపాధ్యక్షుడు అజయ్ ప్రసాద్ సంతాపం తెలిపి, పార్థివ దేహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం కోసం రూ.5వేలు అందజేశారు. తాండూరు కాంగ్రెస్ నాయకులు, ఆర్బీఓఎల్ మేనేజింగ్ డైరెక్టర్ బయ్యని శ్రీనివాస్ రెడ్డి తన అనుచరులతో అంత్యక్రియలకు రూ.5వేలు వేందర్ గ్రామస్తులతో కలిసి మృతదేహానికి పూలమాలతో నివాళులర్పించి, రూ.5వేల చొప్పున వేర్వేరుగా చరమ సంస్కారానికి ఇచ్చారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పట్లోళ్ల రాజా వర్ధన్ రెడ్డి, విపణి ఉపాధ్యక్షుడు చందర్ నాయక్, గొట్టిగఖుర్దు మాజీ సర్పంచి విష్ణువర్ధన్ రెడ్డి, ఆవులం నర్సింలు ఉన్నారు.

IN THE COURT OF THE HONBLE PRINCIPAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT, AT L. B. NAGAR
I.A No.2446 OF 2025
in
ASSR No. 7957 OF 2025
Between:
P. Surender Kumar,
...Petitioner/Appellant
Surya Parvathamma,
...Respondent/Respondent
To.
R1. Surya Parvathamma, W/o. S. Venkata Swamy, Aged about: 42 years, Occ : House wife, R/o. H. No. 17-1-391/1/2/A, 2nd Floor, Plot No.3, Opp Sri Srinivas Apartment, S.B.H. Officers Colony, Saidabad, Hyderabad. T.S.
NOTICE
Please take notice that, the above said petitioner/appellant has filed a Appeal and along with Application under section 5 of limitation Act against you and that, you are arrayed as Respondent in the said Appeal. It is stated that, you are hereby directed to appear either in person or through your counsel to defend your case on 21.09.2026 at 10.30 a.m. in the court along with your material papers to defend your case. In failure, to appear before the Court in time either in person or through an Advocate matter shall be decided material available on record against you by the Hon'ble Court.
(BY ORDER OF THE HON'BLE COURT)
Sd/-
SURESH SHIV SAGAR
Advocates,
Gupta Estates, Ground Floor, Basheerbagh, X Road, Hyderabad, T.S. Cell: 9246525650, 9346817952, 040-23235650
sssagar_advo@yahoo.com




అంతర్జాతీయ సహకారమే కీలకం...

"భవిష్యత్తు అంతరిక్ష యాత్రలకు అంతర్జాతీయ సహకారమే కీలకంగా మారుతుంది. వివిధ దేశాలకు చెందిన మానవాళిలా కాకుండా.. విశ్వమానవుడి రూపంలో చంద్రుడి పైకి వెళుతుంది. ప్రతిష్ఠాత్మక అంతరిక్ష యాత్రలకు వివిధ దేశాలు సిద్ధమవుతున్న తరుణంలో సమస్యల పరిష్కారాలకు ఒకరి విధానాల నుంచి మరొకరు ప్రయోజనం పొందొచ్చు."

**- సునీతా విలియమ్స్, భారత సంతతి అమెరికన్ వ్యోమగామి**

## 'వేమన' పద్యం

నిక్కమైన మంచినీల మొక్కటి చాల
తళుకు బెళుకు రాళ్ళు తట్టెడేల?
చాటుపద్యములను చాలదా ఒక్కటి
విశ్వదాభిరామ! వినుర వేమ!



# సంపాదకీయం

## జీడీపీతో సామాన్యుడికి ఒరిగిందేమిటి...?

దేశ ఆర్థిక వ్యవస్థ 7.8 శాతం వృద్ధి సాధించిందని ప్రధాని నరేంద్ర మోడీ ముంబయిలో సోమవారం జరిగిన 'గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్'లో గర్వంగా ప్రస్తావించారు. ప్రపంచంలో అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ బలంగా ముందుకు సాగుతోందని చెప్పారు. నిజంగా వృద్ధి సమోదైతే దాన్ని స్వాగతించాల్సిందే. కానీ, ప్రభుత్వం దీన్ని ఆర్థిక బలానికి నిదర్శనంగా చూపడం మాత్రం సహేతుకం కాదు. దేశంలోని అత్యంత ధనికులైన ఒక శాతం చేతుల్లోనే దాదాపు నలభై శాతం జాతీయ సంపద ఉంది. అలాగే దేశంలో వచ్చే మొత్తం ఆదాయంలో దాదాపు అరవై శాతం మొదటి పది శాతం కుబేరులకే దక్కుతోంది. అంటే ఆర్థిక వ్యవస్థ పెరుగుతున్న కొద్దీ దాని ఫలితాలు అందరికీ సమానంగా చేరడం లేదని ఇది స్పష్టం చేస్తోంది. కొందరి సంపద వేగంగా పెరుగుతుంటే, మరోవైపు కోట్లాది మంది తమ ఆదాయంతో పెరుగు తున్న ధరలను అందుకోలేక ఇబ్బంది పడుతున్న దుస్థితి నెలకొంది. కాబట్టి జీడీపీ ఎంత పెరిగిందన్నదే కాదు.. ఆ వృద్ధి ఫలితం సామాన్యుడి ఆదాయం, ఉద్యోగం, కొనుగోలు శక్తిలో ఎంత కనిపించిందన్నదే అసలు ప్రశ్న. ఒకవైపు సంపద కొద్దిమంది చేతుల్లో మరింత కేంద్రీకృతమవుతుంటే, మరోవైపు ధరల భారంతో పేద, మధ్య తరగతి కుటుంబాల కొనుగోలు శక్తి క్షీణిస్తోంది. నేటికీ దేశంలో ఎనభై కోట్ల మందికి ఆహార భద్రత లేదంటే ఈ వృద్ధి ఎవరికోసం అన్న ప్రశ్న తలెత్తుతోంది. ఇది ఎవరో ఇచ్చిన గణాంకం కాదు, ప్రభుత్వమే ఇన్ని కోట్ల మందికి రేషన్ ఇస్తున్నామని చెబుతుంటే, వారంతా పేదరికం కింద మగ్గుతున్నట్టే కదా? అందుకే ప్రశ్న జీడీపీ ఎంత పెరిగిందన్నది కాదు.. ఆ వృద్ధి ఎవరి జీవితాలను మెరుగుపరిచిందన్నదే. ఇక జీడీపీల లెక్కల్నీ చూస్తే, ఇది ఒక నిర్దిష్ట కాలంలో ఉత్పత్తి అయిన వస్తువులు, సేవల మొత్తం విలువను కొలుస్తుంది. ఆర్థిక కార్యకలాపాల పరిమాణాన్ని తెలుసుకోవడానికి అది అవసరమైనదే. కానీ, అది సంపద పంపిణీని కొలవదు. అందుకే జీడీపీ వృద్ధిని ప్రజల సంక్షేమ వృద్ధిగా చూపించడం ఆర్థిక వాస్తవాన్ని దాచిపెట్టడమే. ఇప్పుడు మనం చూడాల్సింది... దేశ సంపద పెరుగుతున్న కొద్దీ అది ఎటు ప్రవహిస్తోంది? ఒకవైపు భారీ పెట్టుబడులు, కార్పొరేట్ లాభాలు, ఆస్తుల విలువలు పెరుగుతున్నాయి. మరోవైపు కుటుంబాల ఖర్చులు భారమవుతున్నాయి.

ఆహారం, విద్య, వైద్యం, ఇల్లు వంటి అవసరాల కోసం చేసే వ్యయం సామాన్యుడి ఆదాయాన్ని మించిపోతోంది. ఆర్థిక వ్యవస్థ వేగంగా పెరుగుతోందన్న వార్త అతని నెల జీతంలో కనిపించకపోతే, జీడీపీ వృద్ధి అతని జీవితంలో ఎక్కడ ఉన్నట్టు? Wealth Tracker India 2026 ప్రకారం దేశంలోని అత్యంత ధనికులైన ఒక శాతం ప్రజల వద్దే జాతీయ సంపదలో నలభై శాతం పోగుపడిన తీరు అసమానత తీవ్రతను చాటుతోంది. ఆర్థిక వ్యవస్థ విస్తరిస్తున్న కొద్దీ దాని ఫలాలు సమానంగా విస్తరిస్తున్నాయన్న భావనకు వాస్తవ గణాంకాలు సరిపోవడం లేదు. ఇదే అభివృద్ధి నమూనాపై అసలు ప్రశ్న. దేశ సంపదను సృష్టించడంలో రైతు భూమి, కార్మికుడి శ్రమ, ఉద్యోగి సమయం, చిన్న వ్యాపారి పెట్టుబడి కీలకం. కానీ, సంపద సృష్టి తర్వాత దాని పెద్ద భాగం మూలధనం చేతుల్లో కేంద్రీకృతమైతే వృద్ధి గణాంకం పెరగవచ్చు, అసమానత కూడా పెరగవచ్చు. జీడీపీ ఈ రెండింటినీ ఒకే సంఖ్యలో కలిపేస్తుంది. అందుకే జీడీపీ పెరుగుదల వెనుక ఎవరు లాభపడ్డారు, ఎవరు నష్టపోయారు అన్న లెక్కను కూడా ప్రజల ముందు పెట్టాలి.

పరిశ్రమలు, పెట్టుబడులు, సాంకేతిక రంగం విస్తరించినా వాటి ప్రయోజనం ఎక్కడికి వెళ్తుందన్నదే చూడాలి. ఒకవైపు దేశం ప్రపంచ స్థాయి మౌలిక వసతుల గురించి గర్వపడుతుంటే, మరోవైపు చిన్న ఉత్పత్తిదారు మార్కెట్‌లో నిలబడటానికి ఇబ్బంది పడే విషయాన్ని ఏ ఆర్థిక గణాంకం వెల్లడించదు! ఆర్థిక వ్యవస్థ డిజిటలైజ్ అవుతుంటే మరోవైపు ఉపాధి భద్రత ప్రశ్నార్థకంగా మారుతోంది. సంపద సృష్టి వేగం పెరుగుతున్నా దాని పంపిణీ న్యాయంగా లేకపోతే అది అభివృద్ధి కంటే సంపద కేంద్రీకరణకు దారితీసే వృద్ధే అవుతుంది. మోడీ ప్రసంగంలో యూపీఐ విజయాన్ని కూడా ప్రస్తావించారు. ఆగస్టులో యూపీఐ ద్వారా 24.51 బిలియన్ లావాదేవీలు జరిగాయని, మరిన్ని దేశాల చెల్లింపు వ్యవస్థలతో దాన్ని అనుసంధానించాలని చెప్పారు. ఫిన్‌టెక్ రంగం ఏఐ, టోకెనైజేషన్, క్వాంటమ్ టెక్నాలజీ వంటి కొత్త రంగాల్లోకి విస్తరించాలని కూడా పిలుపునిచ్చారు. సాంకేతిక పురోగతి అవసరమే. కానీ డిజిటల్ విజయాన్ని కూడా ప్రజల ఆర్థిక భద్రత, డేటా రక్షణ, ఉపాధి అవకాశాలతో కలిపి చూడాల్సిందే. దేశం ప్రపంచంలో పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగాలనుకోవడం మంచిదే. కానీ, పెద్ద ఆర్థిక వ్యవస్థ ఎవరి ప్రయోజనాలకు ఉపయోగపడుతోందన్నది సమాధానం లేని ప్రశ్నగా మారుతోంది. ఇది ఆందోళనకరం.

**రచనలు పంపండి**

వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.
voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

# ఆర్థిక సంక్షోభం లో ఆంధ్రప్రదేశ్ !

ఆంధ్రప్రదేశ్ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నది. అప్పులు చేయ కుండా పాలన చేయలేని పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం ఉంది. చంద్రబాబు చెప్పిన సంపద సృష్టి అప్పుల సృష్టిగా మారింది. చేసిన అప్పుల్లో అధిక మొత్తం ఆ అప్పుల వడ్డీలకే చెల్లించాల్సి వస్తున్నది. అందుకు సంబంధించి కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్CAG) నివేదికలు పలు కీలక అంశాలను వెల్లడించింది. రాష్ట్రంలో పెరుగుతున్న అప్పుల తీరుపై రాజకీయ చర్చ కూడా జరుగుతున్నట్లు నివేదిక పేర్కొన్నది. 2014 - 2026 మధ్య ఆంధ్రప్రదేశ్ అప్పులు: కాగ్ నివేదిక మరియు స్టేట్ అకౌంట్ ఎట్ ఎ గాన్సే డేటా ప్రకారం 2026 నాటికి రాష్ట్రం అప్పు 9.74 లక్షల కోట్లు. ఇందులో రాష్ట్ర విభజన జరిగినప్పుడు ఉన్న అప్పుల్లో, కార్పోరేషన్ అప్పుల తో కలిపి రాష్ట్ర వాటా కింద వచ్చింది సుమారు 1.08 లక్షల కోట్ల దాకా ఉంది. చంద్రబాబు పాలనలో 2019 నాటికి దాదాపు 3,00,000 కోట్లకు అప్పులు పెరిగాయి. అంటే టి డి పి ప్రభుత్వం చేసిన అప్పు సుమారు 1,92,000 కోట్ల రూపాయల గా ఉంది. వై సీ పీ పాలన లో 2024 మార్చి నాటికి రాష్ట్ర అప్పు కాగ్ నివేదిక ప్రకారం 6.43 లక్షల గా ఉంది. వై సీ పీ ప్రభుత్వ చేసిన అప్పు 3,43,000 కోట్లు. నేటి కూటమి ప్రభుత్వం గత రెండేళ్ల లో చేసిన అన్ని రకాల అప్పులు సుమారు 3,40,000



కోట్లు. అంటే నేడు రాష్ట్ర అప్పు సుమారు 10 లక్షల, 13 వేల కోట్లుగా ఉంది. కాగ్ నివేదిక ప్రకారం రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో అప్పుల శాతం స్థిరంగా 36% కొన సాగుతున్నది. ఒక ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం తన సొంత స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తిలో 3 లేక 3.5 % వరకు అప్పులు చేయడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇస్తుంది. ఆర్థిక జవాబు దారి తనం - బడ్జెట్ నిర్వహణ చట్టం (ఎఫ్ ఆర్ బీ ఎం) సవరణల ప్రకారం ఒక రాష్ట్రం యొక్క మొత్తం అప్పుల భారం , ఆ రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీ ఎస్ డీ పీ) లో 25% కి మించగూడదు. దీన్ని గమనిస్తే రాష్ట్రం అప్పుల పరిధిని దాటి పోయింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతి సంవత్సరం బడ్జెట్ లో నిర్దేశించుకున్న అప్పుల పరిమితిని ఆర్థిక సంవత్సరం పూర్తి కాక ముందే అధిగమిస్తుందని కాగ్ నివేదిక స్పష్టం చేస్తున్నది. 202526 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ లో 79,952 కోట్ల అప్పులు అంచనా వేయగా ఫిబ్రవరి నాటికే 94,436 కోట్ల రూపాయల అప్పులు చేసింది. 202627 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ లో 22,002 కోట్ల రూపాయల రెవిన్యూ లోటు కాగా మొదటి నాలుగు (మార్చిజూలై) నెలల్లోనే 36,942 కోట్లు అప్పులు చేయడం జరిగింది. ఇది బడ్జెట్ అంచనా 68% కంటే 168% ఎక్కువ. దేశంలోనే ప్రారంభ నెలల్లో అత్యధిక రెవిన్యూ లోటు మరియు అత్యధిక రుణాలు తీసుకున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉంది. లక్షల కోట్లు అప్పులు చేస్తున్న కూటమి ప్రభుత్వం, తీసుకున్న అప్పులను మౌలిక సదుపాయాలకు, సంపద సృష్టికి, ఉపాధి కల్పించే రంగాలకు ఉపయోగించింది చాలా తక్కువగా ఉంది. గత నాలుగు నెల్లలో చేసిన 49,134 కోట్లు చేసిన అప్పుల్లో 9,963 కోట్లు మాత్రమే అందుకు ఖర్చు చేయడం జరిగిందంటేనే, అప్పుల వినియోగ పరిస్థితి అర్థమౌతుంది. 202626 ఆర్థిక సంవత్సరంలో తెచ్చిన అప్పులకు 34,998 కోట్లు వడ్డీల కింద చెల్లించడం జరిగింది. రెవిన్యూ లోటు : బడ్జెట్లో పేర్కొనే రెవిన్యూ లోటు కన్నా ఆ తర్వాత పెరిగిన లోటు తీవ్రంగా ఉంది. 202627 బడ్జెట్ లో రెవిన్యూ లోటును 22,002.50 కోట్లుగా పేర్కొన్నారు. కాని ఆ ఆర్థిక సంవత్సరం ( మార్చి జూలై ) మొదటి నాలుగు నెలల్లోనే రెవిన్యూ లోటు 36,942 కోట్లకు పెరిగింది. రెవిన్యూ లోటు పెరుగుదల వల్ల అప్పులు కూడా పెరుగుతూ ఉన్నాయి. దీన్ని గమనిస్తే బడ్జెట్ కేటాయింపులు వాస్తవ విరుద్ధంగా, ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా లేవని అర్థమౌతుంది. ప్రభుత్వ అప్పులు - ప్రజల పై భారం : ప్రభుత్వాలు చేసిన భారీ అప్పులు సామాన్య కుటుంబాలపై, వారి జీవన ప్రమాణాలపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. తను చేసిన అప్పులు, వాటిపై వడ్డీలు చెల్లించటానికి ప్రభుత్వం ప్రజల పై అధిక పన్నులు విధిస్తుంది. అప్పులు పెరిగినప్పుడు ప్రభుత్వం జీ ఎస్టీ, వ్యాట్ , ఎక్స్ఛ జ్ సుంకాలు, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి పరోక్ష పన్నులు పెంచుతుంది. ఫలితంగా నిత్యావసర వస్తువులు, పెట్రోల్ , డీజిల్, గ్యాస్ మరియు సేవల ధరలు పెరిగి సామాన్య కుటుంబాల బడ్జెట్ తలకిందులు అవుతుంది. రోడ్లు, తాగు నీరు, ఆసుపత్రులు, పాఠశాలలు వంటి మౌలిక సదుపాయాల కల్పన కుంటుపడుతుంది. రాష్ట్రం అప్పుల వల్ల ఒక్కో వ్యక్తి పైన 1.5 లక్షల నుండి 2 వరకు అప్పు ఉంది. ఈ అప్పు పుట్టబోయే బిడ్డపైన కూడా ఉంటుంది. ప్రభుత్వాలు భారీగా అప్పులు చేస్తూ, మార్కెట్ లోకి అధిక డబ్బులు విడుదల చేసిన ఫలితంగా రూపాయి విలువ తగ్గి, వస్తువుల ధరలు పెరిగి ప్రజల కొనుగోలు శక్తి పడిపోతుంది. పేద, మధ్య తరగతి ప్రజలు ఆర్థిక సంక్షోభం లో కూరుకు పోతారు. మౌలిక సదుపాయాల, పరిశ్రమల పై పెట్టుబడులు పెట్టక పోతే కొత్తగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఉండవు. ఫలితంగా నిరుద్యోగం పెరుగుతుంది. వర్గ ప్రయోజనాలకు అనుగుణంగానే పాలక ప్రభుత్వాలు ప్రవేశ పెట్టే బడ్జెట్, అందులో కేటాయింపులు ఉంటాయి. చంద్రబాబు నాయకత్వాన ఉన్న నేటి కూటమి ప్రభుత్వం బడా పెట్టుబడిదారుల, బడా భూస్వాముల, కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం పని చేస్తున్నది. అందుకు అనుగుణంగానే బడ్జెట్ రూపొందిస్తుంది.



రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ జర్నలిస్ట్

## అణుబాంబురా అన్న గద్దరన్నా..!

నిన్న...
కసిని... కోపాన్ని...
విసిరాను—
ఎన్నో గుండెల్లో
గునపాలు
గుచ్చాను...!
నేడు...
ప్రేమానురాగాలు
విసురుతున్నాను—
ఎన్నో హృదయాల్లో
పూలు
పూయిస్తున్నాను...!
నిన్న...
విషాన్ని
విసిరాను—
మనసుల మధ్య
మంటలు రేపాను...!
నేడు...
అమృతం
విసురుతున్నాను—
అనుబంధాల
తేనెలు
పంచుతున్నాను...!
నిన్న...
కసితో కత్తులు
విసిరాను—
బలమైన
బంధాలెన్నో
తెంచాను...!
నేడు...
పూలగుత్తులు
విసురుతున్నాను—
ఎన్నో
హృదయాలను
ఏలుతున్నాను...!
నిన్న...
అందరి మీదికి
చెప్పులు
విసిరాను—
నాలోని
మానవత్వాన్ని
మట్టిలో కలిపాను
నేడు...
స్నేహపు
పావురాళ్ళి
ఎగురవేస్తున్నాను
శాంతిరెక్కలతో
మనసులకు
స్వేచ్ఛా



పోలయ్య కూకట్లపల్లి
అత్తాపూర్ హైదరాబాద్

## న్యాయం.. అన్యాయం...


న్యాయమనేది ఎప్పుడైనా ప్రాణం పోసేదిగా వుండాలి గానీ తీయడమే పనిగా పెట్టుకోకూడదు. తప్పు చేసిన వారికైనా ఎన్నో రకాల శిక్షలుండగా కేవలం కుత్తుక కత్తిరించడమే కరెక్టని భావిస్తే ఎలా? కానీ ఆ న్యాయమూర్తి మాత్రం అదే రైటంటాడు. ఆయన సర్వీసుకు ఉరి తాడే గుర్తుగా పెట్టుకున్నాడా అనిపిస్తుంది కథ వింటే. ఆ ఉరిశిక్షల న్యాయమూర్తి పేరు రవి కుమార్ దివాకర్. తాను ప్రాణం తీసినా పిరికి వాడనిపించుకోవడానికి సిద్ధంగా లేనని ప్రకటిస్తున్నాడు. ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్ నగర్ అదనపు జిల్లా న్యాయమూర్తిగా ఉన్న సెషన్స్ జడ్జి దివాకర్ గత అయిదు నెలల్లో విధించిన ఉరి శిక్షలు అక్షరాలా 22. సోమవారం నాడు ఒక వరకట్నం కేసులో మరో శిరచ్ఛేద శిక్ష విధించి పాతికతో రజతోత్సవం పూర్తి చేసుకోవాలన్నట్టుంది ఆయన తీరు. అన్నట్టు ఈయన కేవలం ఉరితీతలకే కాదు. మత వివాద కేసులకూ పెట్టింది పేరట. 2022లో జ్ఞానవాపి మసీదు సర్వేకు ఉత్తర్వులిచ్చింది కూడా సారువారే. తాజాగా మహ్మద్ నదీమ్ అనే నిందితుడు తన భార్య షెహజాదీని కిరోసిన్ పోసి నిప్పంటించిన కేసులో ఆయనకు ఉరి వేశారు. అత్యంత అరుదైన కేసులలోనే మరణశిక్ష వేయాలన్న నిబంధన దీనికి బాగా వర్తిస్తుందంటారు రవి దివాకర్. ఈ విచారణ క్రమంలో చాలా మంది సాక్షులు అడ్డం తిరిగారు. కానీ ఆమె మరణ వాంగ్మూలమే ఆధారంగా చేసుకుని జడ్జి ఉరి వేశారు. కేసుల్లో తప్పులు తీవ్రమైనవే గానీ ఇలా కోర్టు కూడా వరుస ఉరితీతలతో చంపేయడమే జరుగుతుంది కదా అని ఒక ప్రశ్న? తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ అనేక సంచలనాలకు కారణమవుతున్నారు. కొన్ని సానుకూల చర్యలు తీసుకున్నా వివాదాలకూ అవకాశమిస్తున్నారు. ఒకరిద్దరు అస్మదీయులకు పదవులు ఇవ్వడం దుమారం రేపింది. ఆ పైన అనవసరంగా ఆయన స్నేహితురాలు త్రిష పేరు తీసి వివాదాలు రగిలించేవని ప్రతిపక్షాలు,



మీడియా చేస్తూనే వుంటాయి. ఈ క్రమంలోనే ప్రతిపక్ష నేత డింఎకె ఉదయనిధి స్టాలిన్ కొద్ది రోజుల కిందట డబుల్ మీనింగ్‌తో మాట్లాడి చర్యలకు గురైనారు. విజయ్ ప్రస్తుత శాసనసభ సమావేశాలలో ఈ విధమైన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. మహిళలను కించపరిస్తే ఊరుకోబోనన్నారు బాగానే వుంది. కానీ అదే సమావేశాలలో ఆయన మాజీ ముఖ్యమంత్రి స్టాలిన్‌ను అపహాస్యం చేసే విధంగా వ్యవహరించి విమర్శలకు గురైనారు. ఎమర్జెన్సీలో తనను అరెస్టు చేసి హింసించినందువల్ల దవడ దెబ్బతిన్నదని స్టాలిన్ రాసిందేగాక ఆయన బాడీ లాంగ్వేజ్‌కు దాన్ని ఒక సంకేతంగా భావిస్తుంటారు. సి.ఎం విజయ్ అందుకే అలా చేశారని అందరూ భావించారు. సిపిఎం కార్యదర్శి షణ్ముగం గట్టిగా విమర్శించారు. కాంగ్రెస్, కమ్యూనిస్టుల మద్దతుతోనే విజయ్ సర్కారు నడుస్తుంది. ఈ విమర్శల వేటుకు విజయ్ కాస్త తగ్గి తాను అనుకోకుండా అలా అన్నానే గానీ ఎవరినీ ఇబ్బంది పెట్టాలని కాదని సంజాయిషీ చెప్పారు. ఇలాంటివన్నీ ముందే జాగ్రత్తపడాలి గానీ తర్వాతేమి చెప్పినా అడుసు తొక్కనేల చందంగా వుంటుంది మరి.

సనాతనం, హిందూత్వం పేరుతో రెచ్చిపోయే బిజెపి, ఆర్.ఎస్.ఎస్ పరివార్‌లకు నిజానికి ఈ దేశంలో ఉన్న అపారమైన వైవిధ్యం, లోతుపాతులు తెలియదు. తెలిసినా గౌరవించరు. ఉత్తరప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్‌ను మించి అస్సాంలో హిమంత బిశ్వశర్మ, బెంగాల్‌లో సువేందు అధికారి తామే హిందూత్వ రక్షకులమని చెలరేగిపోతున్నారు కదా.. ఇప్పుడు దుర్గాపూజలపైనా తమ రాజకీయం ప్రయోగించబోయి భంగపడ్డారు. బెంగాల్‌లో దుర్గాపూజా పందిళ్లు ప్రసిద్ధమే కదా.. మూడున్నర దశాబ్దాల వామపక్ష పాలనలో అవేనాడూ వివాదం కాలేదు. సరికదా సర్వజన సంతోష కారణంగా నడుస్తూ వచ్చాయి. కానీ ఇప్పుడు బిజెపి పాలనలోనే దుర్గమ్మ కన్నెర్ర చేయవలసి వచ్చింది. ఏమంటే ఉత్తరాదిన తాము అనుసరించే సనాతనాన్ని వారు బెంగాల్‌పైనా రుద్దాలనుకున్నారు. మధ్యప్రదేశ్‌కు చెందిన బాగేశ్వర్ ధామ్ బాబా అధిక ప్రసంగం, బెంగాల్‌లో విహెచ్‌పి జారీ చేసిన ఆంక్షలు ఇందుకు కారణమైనాయి. దుర్గాదేవి పందిళ్లలో అన్ని రకాల ప్రసాదాలు పెడతారు. బెంగాల్‌లో కులమతాలకు అతీతంగా మాంసాహారం మరీ ముఖ్యంగా చేపలు తింటారు. అమ్మకు పెట్టే ప్రసాదంలో మాంసం ఉండకూడదని ఈ బాబా ఫర్మానా జారీ చేశారు. ఇక విహెచ్‌పి వారేమో హిందూయేతరులు ఈ పందిళ్లలోకి రావద్దని ఆదేశించారు. ఈ రెంటిపైనా ప్రజల్లో తీవ్ర నిరసన వచ్చింది. తరతరాల మా పద్ధతులను మీరెలా నిర్ణయిస్తారని వారు ఆగ్రహించారు. నషాళానికంటినా సర్కారు తోక ముడవక తప్పలేదు. దుర్గాదేవికి మాంసం ప్రసాదంగా పెట్టరాదని తామెన్నడూ ఆదేశించలేదని మంత్రి దిలీప్ ఘోష్ ప్రకటించాల్సి వచ్చింది. అలాగే పందిళ్ల పైనా నిబంధనలేమీ లేవన్నారు. మరోసారి బెంగాల్‌లో ఇలాంటి వేషాలు వద్దని చెబుతున్నారు
విమర్శకులు. 'రుద్రాలిక, నయనజ్వాలిక కలకత్తా కాళిక నాలిక' అన్నట్టు అక్కడెలా కుదురుతుంది? బ్రహ్మసమాజం వంటి వాటికి జన్మనిచ్చిన బెంగాల్‌లో ఆరాధనా పద్ధతులు, సంస్కరణలూ అన్నీ ఉన్నాయి.

# ఇస్రో ప్రయివేటీకరణ





దేశ భద్రతకు, ప్రజా
సేవలకు అవసరమైన
ఉపగ్రహాలను నిర్దిష్ట
కక్ష్యల్లోకి చేర్చే ప్రయోగ
వాహనాలను మన
దేశంలోనే రూపకల్పన
చేసి, తయారు చేసుకునే
సామర్థ్యాన్ని
సాధించింది. దేశ శాస్త్ర–
సాంకేతిక
స్వావలంబనకు నిలువెత్తు
నిదర్శనంగా నిలిచింది.
ఇంత ప్రతిష్ఠాత్మక
సంస్థను నరేంద్ర మోడీ
నేతృత్వంలోని బిజెపి
ప్రభుత్వం ప్రైవేటు
కలిగిస్తున్నాయి.

నేల, నీళ్లు, భూగర్భానికి ముప్పుగా మారిన ప్రైవేటీకరణ రక్కసి ఇప్పుడు అంతరిక్షానికీ ఎగబాకుతోంది. ఇప్పటికే ఎయిర్ ఇండియాను దిగమింగిన కార్పొరేట్ రాబందుల కళ్లు ఇప్పుడు భారత అంతరిక్ష సంస్థ (ఇస్రో)పై పడ్డాయి. ప్రజల సొమ్ముతో, ఆరు దశాబ్దాలకు పైగా వేలాది మంది శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు, కార్మికుల అంకితభావంతో నిర్మితమైన ఈ సంస్థ దేశ శాస్త్ర సాంకేతిక స్వావలంబనకు ప్రతీక. 1962లో కేరళలోని తుంబలో తడబడుతూ మొదలైన ఇస్రో ప్రయాణం నేడు ప్రపంచంలోనే ప్రముఖ అంతరిక్ష శక్తిగా మనదేశాన్ని నిలబెట్టింది. సైకిళ్ల మీద నమూనా రాకెట్లను తరలించిన దశ నుండి బాహుబలి సైజు ఉపగ్రహాలను ప్రయోగించే స్థితికి చేరింది. నిప్పులు చెరుగుకుంటూ రాకెట్లు నింగిలోకి దూసుకుపోవడం వెనుక ఇస్రోలోని ప్రతి ఒక్కరి కృషితో పాటు, దేశ ప్రజలు చేసిన త్యాగాలు ఉన్నాయి. ఫలితంగా దేశ ఆర్థిక వ్యవస్థను, ప్రజల దైనందిన జీవితాన్ని నేరుగా ప్రభావితం చేసే అనేక రంగాల్లోకి ఉపగ్రహ సాంకేతికతను ఇస్రో తీసుకువచ్చింది. దేశ భద్రతకు, ప్రజా సేవలకు అవసరమైన ఉపగ్రహాలను నిర్దిష్ట కక్ష్యల్లోకి చేర్చే ప్రయోగ వాహనాలను మన దేశంలోనే రూపకల్పన చేసి, తయారు చేసుకునే సామర్థ్యాన్ని సాధించింది. దేశ శాస్త్ర-సాంకేతిక స్వావలంబనకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. ఇంత ప్రతిష్ఠాత్మక సంస్థను నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం ప్రైవేటు రంగానికి అప్పగించనుందంటూ వస్తున్న వార్తలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. తక్కువ భూ కక్ష్యలోకి ఉపగ్రహాలను పంపేందుకు అభివృద్ధి చేసిన ఎస్ఎస్ఎల్వికి సంబంధించిన తయారీ, ప్రయోగ సౌకర్యాలను ప్రైవేటు భాగస్వామ్యానికి అనుమతించడం, తమిళనాడులోని తూత్తుకుడి ప్రాంతంలో ఈ తరహా ప్రయోగాల కోసం ప్రభుత్వ నిధులతో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తుండటం వంటి పరిణామాలు ఇప్పటికే చోటుచేసుకున్నాయి. ఇటీవల విక్రమ్ 1 రాకెట్ విజయవంతమైన ప్రయోగానికి లభించిన విస్తృత ప్రచారం కూడా ప్రైవేటు అంతరిక్ష రంగానికి ఇస్తున్న కొత్త ప్రాధాన్యానికి ఒక సంకేతంగా చూడవచ్చు. శ్రీహరికోటలోని ఇస్రో ప్రయోగ సౌకర్యాలను ఉపయోగించుకునే ఈ ప్రయోగం జరిగింది. స్వయంగా ప్రధానమంత్రి ఈ సంస్థను అభినందించారు. అదే సమయంలో ఇస్రో చేసిన 'పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ '(పిఎస్ఎల్వి)కు చెందిన రెండు ప్రయోగాలు వరుసగా విఫలం కావడం చర్చనీయాంశంగా మారింది. ఈ వైఫల్యాల వెనుక ఒక వ్యూహం ప్రకారం చేసిన కుట్ర ఉందన్న అనుమానాలకు ఆధారాలు లేకపోయినప్పటికీ పూర్తిగా విస్మరించలేం.

ఈ ఏడాది మార్చి 25న పార్లమెంటులో సమర్పించిన శాఖపరమైన స్టాండింగ్ కమిటీ సైతం ఈ విషయాన్ని ప్రస్తావించడం ఇస్రోకు పొంచి ఉన్న ముప్పునకు నిదర్శనం. అంతరిక్ష రంగంలోని సాంకేతికతలను వాటి వాణిజ్య సామర్థ్యంతో పోలిస్తే చాలా తక్కువ ధరలకు ప్రైవేటు సంస్థలకు బదిలీ చేస్తున్నారని ఈ కమిటీ పేర్కొంది. ఇస్రోకు చెందిన తొమ్మిది ఉద్యోగ సంఘాలు ఇటీవల సంస్థ చైర్మన్‌కు ఈ విషయమై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ రాసిన లేఖ కలకలం రేపింది. పిఎస్ఎల్వి, ఎల్వీఎం3, ఎస్ఎస్ఎల్వివంటి ప్రయోగ వాహనాల రూపకల్పన, అభివృద్ధి, తయారీ, పరీక్షలు, ప్రయోగ కార్యకలాపాలు భవిష్యత్తులో ఇస్రో ఆధ్వర్యంలోనే కొనసాగుతాయా, లేక ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తారా అని ఆ లేఖలో సంఘాలు ప్రశ్నించాయి. ఇస్రోను కేవలం పరిశోధన సంస్థగా పరిమితం చేసి, ఇప్పటివరకు స్వయంగా నిర్వహించిన తయారీ, ప్రయోగ సంబంధిత బాధ్యతలను ప్రైవేటు రంగానికి అప్పగిస్తే సంస్థ భవిష్యత్ పాత్ర ఏమిటని కూడా ఆ సంఘాలు నిలదీశాయి. భవిష్యత్తులో కొత్త నియామకాలు ఉంటాయా? ప్రస్తుత ఉద్యోగుల కెరీర్ అవకాశాలు ఎలా ఉంటాయి? దేశానికి కీలకమైన సాంకేతిక పరిజ్ఞానం బదిలీపై ఎలాంటి నియంత్రణలు ఉంటాయి అనే ప్రశ్నలకూ ఉద్యోగులు ఈ లేఖలో సమాధానాలు కోరడం గమనార్హం.

ఉద్యోగుల ప్రశ్నలకు సమాధానమా అన్నట్లు ఇస్రోను ప్రభుత్వ ఆధీనంలోనే ఉంచుతామని చెబుతూనే, దాని సామర్థ్యాలను ప్రైవేటు సంస్థలకు విస్తృతంగా అందుబాటులోకి తీసుకువస్తామని, ప్రైవేటు ఉద్యోగులను నియమించుకుంటామంటూ ఇస్రో ఛైర్మన్ చెప్పిన మాటలు దేనికి సంకేతమో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ప్రజల పన్నుల సొమ్ముతో, దశాబ్దాల శాస్త్రీయ పరిశోధనతో అభివృద్ధి చేసిన సాంకేతిక పరిజ్ఞానం, మౌలిక వసతులు, ప్రయోగ సదుపాయాలు, శాస్త్రీయ నైపుణ్యం ప్రైవేటు సంస్థలకు ఏ ధరకు, ఏ నిబంధనలతో అప్పగిస్తున్నారన్నదే కీలక ప్రశ్న! ఒకవైపు విశ్వగురువునని చెప్పుకుంటూ, మరోవైపు ఉన్న కొద్దిపాటి వనరులను ప్రైవేటు కప్పగించడం ఎవరికి ఊడిగం చేయడమో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఒక రాకెట్ ఆకాశంలోకి ఎగిసినప్పుడు దానితో పాటు ఎగిసేది కొద్దిమంది కార్పొరేట్ల లాభాల కాంక్ష కాకూడదు! అది కోట్లాది భారతీయుల శాస్త్రీయ స్వప్నం. దానికి యజమానులు వారే! ఇస్రోను కాపాడటం అంటే కేవలం ఒక సంస్థను మాత్రమే కాపాడటం కాదు. దేశ శాస్త్ర స్వావలంబనను, ప్రజా సంపదను, భవిష్యత్ తరాల హక్కులను కాపాడటం! ఈ పోరాటంలో భాగస్వాములు కావడం ప్రతి ఒక్కరి బాధ్యత!

# జాతీయం-అంతర్జాతీయం

## ఢిల్లీలో ఓటుహక్కుపై భారీ కోత

- సర్‌కు ముందే11 లక్షల ఓట్ల తొలగింపు!
- 70 నియోజకవర్గాల్లో 68 చోట్ల గెలుపు మెజారిటీ
- కంటే అధికంగా ఓటర్ల తొలగింపు
- 'సర్' ప్రారంభానికి కొద్ది నెలల ముందే
- అసాధారణంగా పెరిగిన డిలీషన్లు
- ఎన్నికల సంఘం తీరుపై తీవ్ర ప్రశ్నలు
- ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే కుట్ర అంటూ వెల్లువెత్తుతున్న విమర్శలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10 (ఎ.ఎం.ఎస్) :** ఢిల్లీలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రారంభానికి ముందే ఏకంగా 11 లక్షల మందికి పైగా ఓటర్లు జాబితా నుంచి తొలగించబడటం తీవ్ర కలకలం రేపుతోంది. గతేడాది అసెంబ్లీ ఎన్నికల్లో 70 నియోజకవర్గాల్లో 68 చోట్ల గెలుపు మెజారిటీ కంటే తొలగించిన ఓటర్ల సంఖ్య అధికంగా ఉండటం ఎన్నికల ప్రక్రియ విశ్వసనీయతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఓటరు జాబితాల ప్రక్షాళన పేరుతో ప్రజల ఓటుహక్కును హరించే ప్రయత్నం జరుగుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ఢిల్లీలో సర్ ప్రారంభానికి ముందే 11 లక్షల మందికి పైగా ఓటర్లు జాబితా నుంచి తొలగించబడినట్టు తాజా నివేదిక వెల్లడించింది. మరింత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే.. ఢిల్లీలోని 70 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 68 చోట్ల తొలగించిన ఓటర్ల సంఖ్య గతేడాది అసెంబ్లీ ఎన్నికల్లో నమోదైన గెలుపు మెజారిటీ కంటే అధికంగా ఉంది. ఈ పరిణామాలు ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఓటరు జాబితాల సవరణ ప్రక్రియపై తీవ్ర అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఓటర్ అధికార్ మంచ్ నిర్వహించిన అధ్యయనంలో ఈ అంశాలు వెలుగులోకి వచ్చాయి. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ), ఢిల్లీ ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) విడుదల చేసిన రికార్డులతో పాటు సబర్ ఇన్‌స్టిట్యూట్ గణాంకాలను ఆధారంగా చేసుకుని ఈ అధ్యయనం చేపట్టారు.ఈ నివేదిక ప్రకారం.. 2025 జనవరి 31 నాటికి ఢిల్లీలో 1,56,14,000 మంది ఓటర్లు ఉండగా.. 2026 జూన్ 30 నాటికి ఈ సంఖ్య 1,45,10,299కు పడిపోయింది. అంటే సర్ ప్రారంభమయ్యేలోపే 11,03,701 మంది ఓటర్లు జాబితా నుంచి తొలగించబడ్డారు. సాధారణంగా ఓటరు జాబితా సవరణల మధ్య ప్రతి నెలా పేర్ల చేర్పులు, తొలగింపులు జరుగుతుంటాయి. ప్రతి నియోజకవర్గానికి సంబంధించిన ఈ వివరాలను ఢిల్లీ సీఈఓ విడుదల చేస్తుంటారు. అయితే సర్ ప్రారంభానికి రెండు నుంచి మూడు నెలల ముందు ఓటర్ల తొలగింపు అసాధారణంగా పెరిగిందని నివేదిక పేర్కొంది. గతేడాది ఫిబ్రవరి నుంచి డిసెంబర్ వరకు మొత్తం 70 నియోజకవర్గాల్లో నికరంగా 1,00,613 మంది ఓటర్లు పెరిగారు. కానీ ఈ ఏడాది జనవరి నుంచి జూన్ మధ్య కాలంలో ఏకంగా 11,70,885 మంది ఓటర్లు తగ్గిపోయారు. ముఖ్యంగా ఏప్రిల్‌లోనే 3,39,509 మంది ఓటర్ల పేర్లు తొలగించబడటం గమనార్హం. ఈ సంఖ్య అంతకుముందు ఆరు నెలల సగటు నెలవారీ తొలగింపుల కంటే దాదాపు 20 రెట్లు అధికం. అలాగే గతేడాది జులై నుంచి డిసెంబర్ వరకు జరిగిన మొత్తం ఓటర్ల తొలగింపుల కంటే ఇది మూడు రెట్లకు పైగా ఉండటం గమనార్హం. ఒక్కసారిగా ఇంత భారీ స్థాయిలో ఓటర్ల పేర్లు ఎందుకు తొలగించాల్సి వచ్చిందనే ప్రశ్నకు ఎన్నికల సంఘం సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని ప్రజాస్వామ్య వాదులు, సామాజిక కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. పది కంటే ఎక్కువ నియోజకవర్గాల్లో ఓటర్ల తొలగింపు రేటు 40 శాతానికి మించి ఉన్నట్టు అధ్యయనం గుర్తించింది.

సామాజిక కార్యకర్త యోగేంద్ర యాదవ్ ఎన్నికల ప్రక్రియపై తీవ్ర విమర్శలు చేశారు. సర్ ప్రక్రియ ముగిసే నాటికి దేశంలో 103 కోట్ల మంది వయోజనులు ఉన్నప్పటికీ, ఓటర్ల సంఖ్య 88 కోట్లకే పరిమితమయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నట్టు తెలిపారు. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో దేశంలో 99 కోట్ల మంది వయోజనులు ఉండగా.. 98 కోట్ల మంది ఓటర్లుగా నమోదయ్యారని ఆయన గుర్తుచేశారు. ఇప్పుడు కోట్లాది మంది వయోజనులు ఓటరు జాబితాలకు దూరమవుతున్న పరిస్థితి ఏర్పడటం ప్రజాస్వామ్యానికి ప్రమాదకర సంకేతమని ఆందోళన వ్యక్తం చేశారు. "ఇది సాధారణంగా జరిగే విషయం కాదు. ముందస్తు ప్రణాళిక లేకుండా, వ్యవస్థ మొత్తం ప్రమేయం లేకుండా ఇంత భారీ స్థాయిలో ఓటర్ల తొలగింపు జరగదు. ముఖ్యంగా సర్ ప్రారంభానికి ముందే జరిగిన భారీ తొలగింపులపై దర్యాప్తు జరగాలి. ఇది నేరపూరిత కుట్రగా విచారించాల్సిన అంశం. ప్రజలను ఓటు హక్కుకు దూరం చేయడమే సర్ లక్ష్యంగా కనిపిస్తోంది" అని యోగేంద్ర యాదవ్ ఆరోపించారు.

సర్ వడో దశ ముసాయిదా ఓటరు జాబితాల్లో అత్యధిక తొలగింపులు జరిగిన ఐదు రాష్ట్రాల్లో గత మూడేండ్లలో అసెంబ్లీ ఎన్నికలు జరిగిన రాష్ట్రాలే ఉన్నాయి. మహారాష్ట్ర, ఏపీలో 2024లో, కర్నాటక, తెలంగాణలో 2023లో, ఢిల్లీలో 2025లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ పరిణామం రాజకీయంగానూ తీవ్ర చర్చకు దారితీస్తోంది. ఎన్నికలు జరిగిన కొద్ది కాలానికే అదే రాష్ట్రాల్లో భారీ స్థాయిలో ఓటర్ల తొలగింపులు వెలుగులోకి రావడం యాదృచ్ఛికమా? లేక ఓటరు జాబితాల నిర్వహణలో తీవ్రమైన లోపాలున్నాయా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

సామాజిక కార్యకర్త అంజలి భరద్వాజ్ కూడా ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించారు. గతేడాది ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు 1.56 కోట్ల మంది ఓటర్లతో జరిగాయనీ, ఇప్పుడు దాదాపు 91 లక్షల మంది ఓటర్లు తొలగించబడటం లేదా వారికి నోటీసులు వెళ్లే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. "ఇప్పుడు ఎన్నికల సంఘమే తన ఓటరు జాబితాలో ఇన్ని తప్పులు ఉన్నాయని చెప్తుంటే.. గతేడాది జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల విశ్వసనీయత ఎంత? ప్రజలు ఈ ప్రక్రియను ఎలా నమ్మాలి? ఇన్ని లోపాలు బయటపడితే బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు?" అని ఆమె ప్రశ్నించారు. గతేడాది అసెంబ్లీ ఎన్నికల్లో ఢిల్లీలో బీజేపీ అధికారంలోకి వచ్చిన విషయం విదితమే.

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యమని గొప్పలు చెప్పుకునే దేశంలో ఓటుహక్కు పరిరక్షణ అత్యంత కీలకమైన అంశం. ఓటరు జాబితాల నుంచి పేర్లు తొలగించడం అనేది కేవలం సాంకేతిక ప్రక్రియ మాత్రమే కాదు. ఒక పౌరుడి రాజకీయ హక్కును నేరుగా ప్రభావితం చేసే చర్య. అయితే ప్రస్తుతం దేశంలో ఎన్నికల సంఘం స్వతంత్రత, ఎన్నికల ప్రక్రియ పారదర్శకతపై ఇప్పటికే అనేక ప్రశ్నలు తలెత్తుతున్న సమయంలో ఢిల్లీలో ఈ భారీ తొలగింపుల అంశం మరింత ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా బీజేపీ పాలనలోని కేంద్ర ప్రభుత్వ హయాంలో ఎన్నికల సంస్థల స్వతంత్రతపై ప్రతిపక్షాలు, పౌరసంఘాలు పదేపదే సందేహాలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో తాజా గణాంకాలు ఆ అనుమానాలకు మరింత బలం చేకూర్చుతున్నాయి.

## ఆర్థిక యుద్ధంలో సహకరించండి

- చైనాను కోరుతున్న అమెరికా
- ససేమిరా అంటున్న డ్రాగన్ దేశం
- మా వ్యాపారాలపై అమెరికా నిర్ణయమా?
- చైనా పరపతి తెలిసే ఆంక్షలకు దూరం



**బీజింగ్, సెప్టెంబరు 10 :** ఇరాన్‌తో వ్యాపార సంబంధాలకు స్వస్తి చెప్పేందుకు నిరాకరించే దేశాలపై ఆంక్షలు విధిస్తామని బెదిరించిన అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెస్సెంట్ చైనా పేరును మాత్రం ప్రస్తావించలేదు. ఇరాన్‌పై యుద్ధంలో అమెరికా విజయాన్ని లేదా వైఫల్యాన్ని నిర్ణయించగల ఏకైక దేశం చైనాయే. ప్రపంచంలో రెండో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన చైనా చాలా కాలంగా ఇరాన్‌కు కీలక ఆర్థిక జీవనాధారంగా కొనసాగుతోంది. ఇరాన్ చమురులో అధిక భాగాన్ని కొనుగోలు చేస్తోంది చైనాయే. ఇరాన్ నాయకత్వాన్ని అణచివేసేందుకు చేస్తున్న తాజా ప్రయత్నాలలో చైనాను భాగస్వామిని చేయాలని అమెరికా అనుకుంటోంది. అయితే అదంత తేలిక కాదు. ఒకవేళ అమెరికా ఆంక్షలు విధించినా వాటిని చైనా కచ్చితంగా తిరస్కరిస్తుంది. ఇరాన్, రష్యా వంటి భాగస్వాములతో వాణిజ్యాన్ని కొనసాగించేందుకు తనకున్న హక్కును ఎవరూ కాదనలేరని బీజింగ్ స్పష్టం చేస్తోంది. చట్టబద్ధమైన హక్కులు, ప్రయోజనాల పరిరక్షణ కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని చైనా తాజాగా ప్రకటించింది. వచ్చే నెలలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ అమెరికాలో పర్యటిస్తారు. మేలో జిన్‌పింగ్‌తో సమావేశమైనప్పుడు ఇరాన్ విషయంలో చైనా సాయం కోరలేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గతంలో చెప్పారు. అయితే వచ్చే నెలలో జరిగే సమావేశం సందర్భంగా... ఘర్షణలను ముగించడానికి అమెరికా పడుతున్న ఆరాటాన్ని గురించి జిన్‌పింగ్‌కు ట్రంప్ తెలియజేసే అవకాశం ఉంది. అయితే చైనా సాయం విషయంలో ట్రంప్ కోరికను జిన్‌పింగ్ మన్నించే అవకాశాలు లేవు. చైనా కంపెనీలు అమెరికాయేతర దేశాలతో ఏయే వ్యాపారాలు చేయాలో వాషింగ్టన్ ఎలా నిర్ణయిస్తుందని అధికారులు ప్రశ్నించారు.

అమెరికా డాలర్ వ్యవస్థకు, ఆంక్షలకు దూరంగా ఉండేందుకు చైనా ఓ వ్యవస్థను రూపొందించుకొని దాని ద్వారా ఇరాన్ చమురును దిగుమతి చేసుకుంటోంది. కొన్ని ప్రైవేటు రిఫైనరీలు అమెరికా ఆంక్షలకు గురైన ఇరాన్ ముడి చమురును కొనుగోలు చేసి శుద్ధి చేస్తున్నాయి. ఇవి అంతర్జాతీయ ప్రభావం పడని ఓడరేవులు, ఆర్థిక సంస్థలు, ట్యాంకర్ నెట్‌వర్క్‌లపై ఆధారపడతాయి. ఈ రిఫైనరీల కార్యకలాపాలను చైనా అధికారికంగా నమోదు చేయడం లేదు. చైనాపై ఆంక్షల విషయంలో గతంలో అమెరికా అనేక పర్యాయాలు బెదిరింపులకు దిగింది. అయితే ఆ తర్వాత వెనకడుగు వేసింది. అమెరికాలో చైనాకు ఉన్న గణనీయమైన ఆర్థిక పరపతి... ముఖ్యంగా కీలకమైన అరుదైన ఖనిజాల సరఫరాలపై చైనాకు ఉన్న పట్టు గురించి వాషింగ్టన్‌కు తెలియనిదేమీ కాదు. ఒకవేళ అమెరికా హద్దు దాటితే చైనా తీవ్రంగా ప్రతిస్పందిస్తుందని అధికారులు స్పష్టం చేశారు. వాషింగ్టన్‌లో ట్రంప్, జిన్‌పింగ్ మధ్య జరిగే శిఖరాగ్ర సమావేశంపై దాని ప్రభావం ఉంటుందని వారు తెలిపారు. ఇరాన్‌పై ఇప్పుడు కొత్తగా దాడులు చేసే ఆలోచన ఏదీ లేదని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో తెలియజేశారు. అయితే ఆర్థిక, నౌకాయాన ఒత్తిడులను కొనసాగిస్తామని ఆయన చెప్పారు. ఇరాన్‌పై కొంతకాలం పాటు సైనిక చర్యలు చేపట్టబోమని, అయితే నౌకా దిగ్బంధనం, ఆంక్షల ద్వారా ఒత్తిడిని తీవ్రతరం చేస్తామని ఆయన అమెరికా మిత్రదేశాల విదేశాంగ మంత్రులకు తెలిపారు. ఏదేమైనా సంఘర్షణల నివారణలో ప్రత్యక్ష మధ్యవర్తిత్వ పాత్ర పోషించేందుకు చైనా విముఖత చూపుతోంది. తన స్వీయ ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకుంటూనే ప్రాంతీయ శాంతికి మద్దతు ఇచ్చే స్థిరమైన శక్తిగా ప్రతిష్టను పెంచుకోవడానికి ప్రాధాన్యత ఇస్తోంది. సంక్షోభ నివారణలో సహకరించడానికి చైనా సిద్ధంగానే ఉన్నదని, అయితే అమెరికా ఒత్తిడి వ్యూహంలో ఓ సాధనంగా మారేందుకు మాత్రం సిద్ధంగా లేదని పరిశీలకులు అభిప్రాయపడ్డారు.

## ఎంపీ అభిషేక్ బెనర్జీ పీఏ అరెస్టు

**కలకత్తా, సెప్టెంబరు 10 :** ఝూర్‌గ్రామ్‌లో జరిగిన ఒక భూ కుంభకోణం కేసులో తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ బెనర్జీ వ్యక్తిగత సహాయకుడు సుమిత్ రాయ్‌ను పశ్చిమ బెంగాల్ సీఐడీ గురువారం అరెస్టు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కేసులో రాయ్‌కు ముందస్తు బెయిల్ మంజూరు చేయ నికి సుప్రీంకోర్టు నిరాకరించిన నేపథ్యంలో ఈ అరెస్టు జరిగింది. అభిషేక్ బెనర్జీ తరఫున రాయ్ డబ్బు వసూలు చేయడంలో పాలుపంచుకున్నాడని అభియోగాలు నమోదు చేయబడ్డాయి. పీఏ అరెస్ట్ నేపథ్యంలో అభిషేక్ బెనర్జీ నివాసం వెలుపల పోలీసులు భారీగా మోహరించారు.



## రాజకీయాల నుంచి తప్పకుంటున్నా...

- రాజ్యసభ మాజీ సభ్యుడు అశోక్ సిద్ధార్థ్
- ఉత్తర ప్రదేశ్ రాజకీయాల్లో చర్చ



**లక్నో, సెప్టెంబరు 10 (ఎ.ఎం.ఎస్) :** మాజీ సీఎం మాయావతి ఆదేశాలతో రాజ్యసభ మాజీ సభ్యుడు అశోక్ సిద్ధార్థ్ రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు సంచలన ప్రకటన చేశారు. తన అల్లుడు, మాయావతి మేనల్లుడు అయిన ఆకాశ్ ఆనంద్‌కు పార్టీలో మళ్లీ అవకాశం ఇవ్వాలంటే సిద్ధార్థ్ రాజకీయ సన్యాసం తీసుకోవాలని మాయావతి షరతు పెట్టిన మరుసటి రోజే ఈ పరిణామం చోటుచేసుకోవడం ఉత్తరప్రదేశ్ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. గురువారం సోషల్ మీడియా [illegible] అశోక్ సిద్ధార్థ్ ఒక సుదీర్ఘ పోస్ట్ [illegible]. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారనే ఆరోపణలతో ఆగస్టు 2న రెండోసారి పార్టీ నుంచి బహిష్కరణకు గురైన ఆయన, తనపై వచ్చిన ఆరోపణలను తోసిపుచ్చారు. మాయావతిని తన "రాజకీయ గురువు, అక్క" అని సంబోధిస్తూ, బీఎస్పీకి తన విధేయతను పునరుద్ఘాటించారు. "ప్రపంచంలో మరేదానికన్నా మీ ఆదేశమే నాకు ముఖ్యం. మీ ఆజ్ఞల ముందు నా వ్యక్తిగత సంబంధాలు, కుటుంబం కూడా చిన్నవే" అని ఆయన పేర్కొన్నారు. గత 35 ఏళ్లుగా బీఎస్పీకి అంకితభావంతో పనిచేస్తున్నానని సిద్ధార్థ్ తెలిపారు. "సాధారణ కార్యకర్తనైన నాకు ఎమ్మెల్సీ, రాజ్యసభ సభ్యుడిగా అవకాశం ఇచ్చారు. మీ కుటుంబంలో ఒకడిగా నన్ను భావించారు. ఈ రుణం ఈ జన్మలో తీర్చుకోలేనిది. గౌతమ బుద్ధుడు, కాన్షీరాం సాక్షిగా చెబుతున్నా.. పార్టీ ప్రయోజనాలకు వ్యతిరేకంగా నేను ఎన్నడూ పనిచేయలేదు" అని ఆయన స్పష్టం చేశారు. ఆకాశ్ ఆనంద్‌ను తప్పుదోవ పట్టించారని, పార్టీని నియంత్రణలోకి తీసుకునేందుకు ప్రయత్నించారని తనపై వచ్చిన ఆరోపణలను ఆయన ఖండించారు. "గత కొన్ని నెలల్లో నేను ఆకాశ్ ఆనంద్‌ను కలిసింది చాలా తక్కువసార్లు. అది కూడా ఎన్నికల రాష్ట్రాల్లో మీరు నాకు అప్పగించిన బాధ్యతల నేపథ్యంలోనే. సంస్థలో నాకు లభించిన గౌరవాన్ని చూసి అసూయపడిన కొందరు సహచరులే నాపై కుట్ర చేసి తప్పుడు ఆరోపణలు చేశారు" అని సిద్ధార్థ్ ఆవేదన వ్యక్తం చేశారు. తన రిటైర్మెంట్‌ను కేవలం ఆకాశ్ ఆనంద్ పునరాగమనంతో ముడిపెట్టవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. "బహుజన ఉద్యమానికి నా రాజకీయ జీవితం అడ్డంకిగా ఉందని మీరు భావిస్తే, ఈ క్షణం నుంచే నేను రాజకీయ, సామాజిక జీవితం నుంచి విరమించుకుంటున్నాను. నా జీవితం మీకు రుణపడి ఉంది. దానితో పోలిస్తే ఈ పదవీ విరమణ చాలా చిన్నది. మీ కోసం ప్రాణాలు ఇవ్వాల్సి వచ్చినా అది నా అదృష్టంగా భావిస్తాను" అని సిద్ధార్థ్ తన లేఖను ముగించారు.

## ప్రతిపక్ష నేతలే లక్ష్యంగా దర్యాప్తు సంస్థలతో మోడీ టార్గెట్

- ఈడీ చర్యలను నిరసించిన సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో
- ఏజెంట్‌గా వ్యవహరించొద్దంటూ సతీశన్ ప్రభుత్వానికి హెచ్చరిక



**న్యూ ఢిల్లీ, సెప్టెంబరు 10 (ఎ.ఎం.ఎస్) :** కేరళం మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్, ఆయన కుమార్తె వీణ, అల్లుడు, సీపీఐ(ఎం) నేత మహ్మద్ రియాజ్‌లపై అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కేరళం పోలీసులను కోరడాన్ని సీపీఐ(ఎం) తీవ్రంగా నిరసించింది. రాజకీయంగా, చట్టపరంగా తమ శాయశక్తులా ఈ రాజకీయ ప్రతీకార చర్యలను వ్యతిరేకిస్తామని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో స్పష్టం చేసింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. వీణపై జరిగిన దర్యాప్తు అప్పటి ముఖ్యమంత్రి పినరయి విజయన్‌ను లక్ష్యంగా చేసుకునేందుకు సాకు అన్నది మొదటినుంచే స్పష్టమైందని పేర్కొంది. ప్రతిపక్ష నేతలను లక్ష్యంగా చేసుకోవడానికి మోడీ ప్రభుత్వం ఇలా కేంద్ర సంస్థలను ఉపయోగించుకునే తీరుకు ఇది ఒక ఉదాహరణ అని తెలిపింది. ''ఈడీ చర్యను కేపీసీసీ అధ్యక్షుడు సమర్థించడమే కాక కేసు నమోదు చేయాలని కోరుతున్నారు. ఇది, కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ ప్రమాణాలను ఎత్తి చూపుతోంది. అదే కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ సహా పలువురు నేతలపై ఈడీ చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. పినరయి విజయన్‌పై కేసు నమోదు చేయాలంటూ గతంలో కేరళంకు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే విజిలెన్స్ కోర్టుకు తర్వాత హైకోర్టు, ఆపై సుప్రీంకోర్టుకు వెళ్ళిన విషయాన్ని ఇక్కడ గుర్తు చేసుకోవాల్సి ఉంది. అయితే, ఈ విషయంలో ఆయన విజ్ఞప్తిని కోర్టులు తిరస్కరించాయి. అదే కేసును ఇప్పుడు మళ్ళీ తిరగదోడుతున్నారు'' అని పొలిట్‌బ్యూరో పేర్కొంది. ఈడీ ఏజెంట్‌గా వ్యవహరించొద్దంటూ సతీశన్ ప్రభుత్వాన్ని హెచ్చరించింది.

## తమ్ముడూ విజయ్..నువ్వు చెప్పింది నిజమే...

- తమిళనాడు సీఎంకు స్టాలిన్ స్ట్రాంగ్ కౌంటర్
- సర్వత్రా ఆసక్తికర చర్చ



**చెన్నై, సెప్టెంబరు 10 (ఎ.ఎం.ఎస్) :** తమిళనాడు ముఖ్యమంత్రి, టివికె అధ్యక్షుడు విజయ్ చేసిన బాడీ షేమింగ్ వ్యాఖ్యలకు డిఎంకె అధ్యక్షుడు స్టాలిన్ ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. ఎమర్జెన్సీ సమయంలో పోలీసులు తనపై జరిపిన దాడిలో దవడ ఎముకలు విరిగిపోయాయని, ఆ గాయాల మచ్చలు ఇప్పటికీ ఉన్నాయని తెలిపారు. గురువారం సోషల్ మీడియాలో విడుదల చేసిన వీడియోలో జైలులో తనకు ఎదురైన చేదు అనుభవాలను స్టాలిన్ వివరించారు. ''తమ్ముడు విజయ్.. మీరు చేసిన సైగ వాస్తవమే. పోలీసుల దాడిలో నా దవడ ఎముకలు విరిగిపోయాయి. ఆ గాయాల మచ్చలు ఇప్పటికీ ఉన్నాయి'' అని స్టాలిన్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం విజయ్ తన ఇంటికి మర్యాదపూర్వకంగా వచ్చిన సందర్భాన్ని గుర్తుచేశారు. అప్పట్లో ఎన్నికల ప్రచారంలో తనపై చేసిన కఠిన వ్యాఖ్యలకు విజయ్ విచారం వ్యక్తం చేశారని, తాను ఆ విషయాలను మనసులో పెట్టుకోలేదని చెప్పానన్నారు. ఇతరుల గురించి మాట్లాడేటప్పుడు హుందాతనాన్ని పాటించాలని కూడా సూచించానని తెలిపారు. ''మీరు ఆ విషయాన్ని మర్చిపోయినట్లున్నారు. ముఖ్యమంత్రికి తగిన హావభావాలు, మాటతీరు అలవర్చుకుని ఇతరులకు ఆదర్శంగా నిలవాలి. మీ స్థానం ఏమిటో గుర్తించి, అందుకు అనుగుణంగా వ్యవహరించాలి'' అని విజయ్‌కు స్టాలిన్ సూచించారు. పరిపాలనను సినిమా షూటింగ్‌లా, అసెంబ్లీని 'రీల్స్' తీసే వేదికగా మార్చేశారని విమర్శించారు. డిఎంకె ప్రభుత్వం నిర్మించిన వంతెనను సైతం ఫొటో షూట్‌కు ఉపయోగించుకున్నారని ఆరోపించారు. ఎమర్జెన్సీ కాలంలో తన అరెస్టు, జైలు అనుభవాలను కూడా స్టాలిన్ వివరించారు. పోలీసులు తన ఇంటికి వచ్చిన సమయంలో తాను పార్టీ పనిపై బయటకు వెళ్లినట్లు తెలిపారు. తాను తిరిగి వచ్చిన తర్వాత తన తండ్రి, అప్పటి ముఖ్యమంత్రి ఎం.కరుణానిధి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో తనను అరెస్టు చేశారని చెప్పారు. మరో తొమ్మిది మందితో కలిసి చిన్న గదిలో నిర్బంధించారని, అక్కడ మూత్ర విసర్జనకు ఒకే కుండ ఉండేదని, అదే దుర్వాసనతో కూడిన ప్రదేశంలో నిద్రించాల్సి వచ్చేదని తెలిపారు. రాత్రిళ్లు నిద్రపోకుండా పోలీసులు లాఠీలతో కొట్టడం, బూట్లతో తన్నడం చేసేవారని స్టాలిన్ చెప్పారు. ఖైదీలతోనూ తమపై దాడులు చేయించేవారని, ఆ క్రూరమైన దాడుల కారణంగానే జైలులో డిఎంకె ఎంపి చిట్టిబాబు మరణించారని పేర్కొన్నారు. ''ప్రజా జీవితంలో ఉంటూ తమిళుల ప్రయోజనాల కోసం పోరాడిన వారు ఇలాంటి అమానుష దాడులను ఎదుర్కొన్నారు. మేము ఆ ఘటనలను దాటి ముందుకు సాగాం. పోరాడటం, దాని పర్యవసానాలను ఎదుర్కోవడం మాకు కొత్తేమీ కాదు. డిఎంకె చరిత్రే అలాంటిది. ఆ చరిత్రలో భాగం కావడం నాకు గర్వకారణం. నన్ను ఎవరైనా తక్కువ చేసి మాట్లాడినా ఆ చరిత్రను మార్చలేరు'' అని స్టాలిన్ అన్నారు. అసెంబ్లీలో పోలీస్, అగ్నిమాపక, రక్షణ సేవల శాఖలకు నిధుల కేటాయింపుపై జరిగిన చర్చ సందర్భంగా సిఎం విజయ్, స్టాలిన్ విరిగిన దవడను సూచించేలా సైగలు చేసిన సంగతి తెలిసిందే. విజయ్ వ్యాఖ్యలపై సిపిఐ(ఎం) తీవ్రంగా ఖండించింది.

## ఆర్థిక భారం నుంచి కుటుంబాలకు ఊరట

- ఇంటి వద్దే రోగిని సంరక్షించి సాంత్వన కలిగించే 'పాలియేటివ్ కేర్'..
- బంధుమిత్రుల సమక్షంలో చివరి క్షణాలు గడిపే అవకాశం
- అందుబాటులో ప్రైవేటు -స్వచ్ఛంద సేవలు
- గ్రామీణ ప్రాంతాలకు చేరని వైనం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10 (ఎ.ఎం.ఎస్) :** మరణానికి చేరువ అవుతున్న రోగుల సంరక్షణ విషయంలో తాను ఈ విధానాన్ని సూచిస్తున్నానని డాక్టర్ ఫిలిప్స్ తెలిపారు. రోగి బతికే అవకాశం ఏ మాత్రం లేదని వైద్యులు నిర్ధారించిన తర్వాత ఖరీదైన అత్యాధునిక వైద్య సేవల పేరుతో అతనిని ఇబ్బంది పెట్టే బదులు కుటుంబసభ్యుల మధ్య చివరి రోజులను ఇంటి వద్దే గడిపే అవకాశాన్ని కల్పించడం మేలని ఆయన అభిప్రాయపడ్డారు. ఆసుపత్రిలో దీర్ఘకాలిక చికిత్స జేబులు ఖాళీ చేస్తుందని, కుటుంబంపై మోయలేని ఆర్థిక భారాన్ని మోపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సామాజిక మాధ్యమంలో డాక్టర్ ఫిలిప్స్ పెట్టిన పోస్ట్ ముఖ్యమైన ప్రశ్నను లేవనెత్తుతోంది. మన దేశంలో పాలియేటివ్ కేర్ (తీవ్ర అనారోగ్యంతో ఉన్న వారి బాధను కొంత మేరకైనా ఉపశమింపజేయడం) ఎంత వరకూ అందుబాటులో ఉంది? ముఖ్యంగా ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య సదుపాయాలు, చికిత్స అందుబాటులో ఉన్నప్పుడు ఇంటి వద్ద లేదా ఇంటి వాతావరణాన్ని తలపించే ప్రత్యేక కేంద్రాలలో రోగిని సంరక్షించడం ఎలా సాధ్యం?. వాస్తవానికి ప్రస్తుతం కోట్లాది మంది భారతీయులకు పాలియేటివ్ కేర్ అవసరం ఉంది. ఆరోగ్యకుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ గత డిసెంబరులో లోక్‌సభకు ఇచ్చిన సమాధానం ప్రకారం మన దేశంలో ప్రతి సంవత్సరం సుమారు 70 లక్షల నుంచి కోటి మందికి పాలియేటివ్ కేర్ అవసరం ఉంది. నేషనల్ ప్రోగ్రామ్ ఫర్ పాలియేటివ్ కేర్ (ఎన్‌పీపీసీ) కింద పాలియేటివ్ కేర్ సేవలు అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలోని సుమారు 600 జిల్లాలలో అందుబాటులో ఉన్నాయని ప్రభుత్వం తెలి పింది. ప్రభుత్వం 202425 సంవత్సరానికి సంబంధించి అందించిన తాజా వార్షిక గణాంకాల ప్రకారం ఎన్‌పీసీసీ కింద 60,82,069 మంది రోగులు ఔట్‌పేషెంట్ పాలియేటివ్ కేర్ సేవలు పొందారు. 25,17,663 మంది ఇన్‌పేషెంట్లుగా సేవలు పొందారు. ఇక 5,50,056 మంది గృహ ఆధారిత సేవలు పొందారు. ఎవరైనా తీవ్రమైన లేదా ప్రాణాంతకమైన అనారోగ్యంతో బాధపడుతున్నప్పుడు... అంటే మరణానికి చేరువ అయినప్పుడు అతని వ్యాధిని నయం చేయడంపై కంటే నరకయాతన అనుభవిస్తున్న ఆ రోగికి సాంత్వన కలిగించడంపైన, బాధను ఉపశమింపచేయడం పైన దృష్టి సారిస్తే ?. రోగి కుటుంబానికి అది అత్యంత క్లిష్టమైన దశ కావచ్చు. ఆసుపత్రికి తరచూ తీసుకొని వెళ్లాల్సి రావడం, ఖరీదైన చికిత్స చేయించాల్సి రావడం ఏ కుటుంబానికి అయినా ఇబ్బందికరమే. ఇలాంటి పరిస్థితులలో 'ఇంటి వద్దే రోగిని సంరక్షించే' అవకాశం లభిస్తే బంధువులకు ఎంతో ఊరట కలుగుతుంది. 'దిలివర్‌డాక్'గా పేరొందిన హెపటాలజిస్ట్ డాక్టర్ సిరియాక్ అబ్బీ ఫిలిప్స్ తన ఎక్స్ ఖాతాలో ఈ ఆలోచనను ముందుకు తెచ్చారు. ఈ విధానంపై ఇటీవలి కాలంలో పెద్దఎత్తున చర్చ జరుగుతోంది. శిక్షణ పొందిన ఆశా కార్యకర్తలు, కమ్యూనిటీ వాలంటీర్ల ద్వారా పాలియేటివ్ కేర్ సేవలను అందిస్తారు. ఆరోగ్య సంరక్షణ బృందాలు రోగులకు, వారి కుటుంబాలకు ఇంటి వద్దే అవసరమైన మద్దతు ఇస్తాయి. పైన తెలిపిన గణాంకాలు కేవలం ప్రభుత్వ పాలియేటివ్ కేర్ కార్యక్రమానికి సంబంధించినవి మాత్రమే. ప్రైవేటు ఆసుపత్రులు, స్వచ్ఛంద సంస్థలు లేదా ఇతర సంస్థల ద్వారా సంరక్షణ పొందిన రోగులను ఇందులో చేర్చలేదు. అంటే మన దేశంలో పాలియేటివ్ కేర్ సేవలు పొందుతున్న వారి సంఖ్య ప్రభుత్వం చెబుతున్న దాని కంటే చాలా ఎక్కువగానే ఉంటుంది. గత సంవత్సరానికి...అంటే 202526కు సంబంధించిన పాక్షిక డేటాను కూడా ప్రభుత్వం విడుదల చేసింది. గత సంవత్సరం అక్టోబర్ వరకూ సుమారు 12.6 లక్షల మంది రోగులకు ఔట్‌పేషెంట్ సేవలు, 19 లక్షల మందికి గృహ సంబంధమైన సేవలు, 3.3 లక్షల మందికి ఇన్‌పేషెంట్ పాలియేటివ్ కేర్ సేవలు లభించాయి. పాలియేటివ్ కేర్ అంటే రోగికి వైద్య చికిత్స నిలిపివేయడం కాదు. నెప్పి, ఇతర లక్షణాలకు చికిత్స అందిస్తారు. తీవ్రమైన అనా రోగ్యంతో బాధ పడుతున్న వారి శారీరక, భావోద్వేగ సంబంధమైన, సామాజిక అవసరాలకు మద్దతు ఇస్తారు. సంరక్షణ విషయంలో, నిర్ణయాలు తీసుకోవడంలో రోగి బంధువులకు సాయపడతారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల ద్వారా అందిస్తున్న 12 అత్యవసర వైద్య సేవలలో పాలియేటివ్ కేర్ కూడా ఒకటని ప్రభుత్వం చెబుతోంది. ఇంటి వద్ద సంరక్షణ అవసరమైన రోగులను ఆశా కార్యకర్తలు, కమ్యూనిటీ వాలంటీర్లు గుర్తిస్తారు. వారిని తరచూ సందర్శిస్తారు. అవసరమైనప్పుడు కుటుంబాలను ఆరోగ్య సంరక్షణ సేవలతో అను సంధానించడంలో సాయపడతారు. పాలియేటివ్ కేర్ సేవలను ప్రభుత్వం గణనీయంగా విస్తరిం చింది. అయితే 600 జిల్లాలలో ఈ సేవలు అందుబాటులో ఉన్నంత మాత్రాన ప్రతి రోగి వాటిని ఇంటి వద్దే సులభంగా పొందుతాడని అర్థం కాదు. ఈ సేవలను ప్రభుత్వ ఆరోగ్య సంరక్షణ కేంద్రాలలోనే అందజేస్తారని, అదే సమయంలో గృహ ఆధారిత సేవలను శిక్షణ పొందిన సిబ్బంది, వాలంటీర్ల ద్వారా అందిస్తారని గత డిసెంబరులో ప్రభుత్వం పార్లమెంటుకు తెలియజేసింది. సేవలను ఎంతగా విస్తరించి నప్పటికీ వాటి అవసరం ఉన్న వారిలో... అంటే 70 లక్షల నుంచి కోటి మందిలో...కేవలం నాలుగు శాతం కంటే తక్కువ మందికి మాత్రమే అవి సకాలంలో అందుతున్నాయని స్వతంత్ర పరిశీలనలు చెబుతున్నాయి. ముఖ్యంగా గ్రామీణ, మారుమూల ప్రాంతాలలో ఈ విషయంలో అంతరం చాలా ఎక్కువగా ఉంది. ఆధునిక చికిత్స అందించి నప్పటికీ అర్థవంతమైన ప్రయోజనం చేకూరే అవకాశం లేనప్పుడు రోగు లకు, వారి కుటుంబ సభ్యులకు గృహ ఆధారిత సంరక్షణ గురించి సమాచారం అందిం చాల్సిన అవసరం ఉంది.



చికిత్స చేయించాలా లేక వదిలేయాలా అనే విషయంపై మాత్రమే రోగి కుటుంబం ఆలోచించదు. ఎందుకంటే మరణ శయ్యపై ఉన్న వారికి...అంటే జీవనయానంలో చివరి దశలో ఉన్న వారికి సరైన వైద్య సంరక్షణతో పాటు సౌకర్యం, గౌరవం, జీవన నాణ్యత కూడా అవసరమే.

# వరంగల్ | ఖమ్మం | నల్లగొండ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## బస్ స్టేషన్ కు ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**కాజీపేట, సెప్టెంబర్ 10 (వుదయం ప్రతినిధి) :**

ప్రయాణికుల సౌకర్యాలను మెరుగు పరిచే లక్ష్యంతో ప్రతిపాదిత కాజీపేట శాశ్వత ఆర్టీసీ బస్ స్టేషన్ నిర్మాణానికి రైల్వేకు సంబంధించిన ప్రతిపాదిత స్థలాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి గురువారం పరిశీలించారు. ప్రస్తుతం సిటీ బస్సుల రాకపోకలకు కొనసాగుతున్న రైల్వే స్టేషన్ ముందు ఉన్న స్థలాన్ని, రైల్వే పాఠశాల స్థలం, రైల్వే స్టేడియం ప్రాంతంతో పాటు, స్టేడియానికి ఎదురుగా ఉన్న రైల్వేకు చెందిన సుమారు ఎకరం భూమిని కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. కాజీపేట ప్రధాన రహదారి పక్కన ఉన్న హైదరాబాద్ కు వెళ్లే ఆర్టీసీ బస్సులు ఆగే బస్టాండ్ ను కలెక్టర్ పరిశీలించారు. కాజీపేట రైల్వే స్టేషన్ వద్ద శాశ్వత బస్ స్టేషన్ నిర్మాణానికి అవసరమైన రైల్వే శాఖ ద్వారా ప్రతిపాదిత భూమిని సమకూర్చుకోవడం, రైల్వే శాఖతో భూమి మార్పిడి ప్రక్రియను పూర్తి చేయడం, తదితర అంశాలను చర్చించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ఆర్ఎం భవానీ ప్రసాద్, డిప్యూటీ ఆర్ఎం కిషన్ రావు, డిఎం ధరమ్ సింగ్, రైల్వే శాఖ ... లార్ రాజు, రైల్వే శాఖ ఇన్స్పెక్టర్ ఆఫ్ వర్క్స్ శ్రీనివాస్, కాజీపేట రైల్వే స్టేషన్ మేనేజర్ రవీందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు పంపిణీ చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా సెప్టెంబర్,10 (వుదయం ప్రతినిధి):**



రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సరసమైన ధరలకు అందించ డంతో పాటు పంపిణీ ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.గురువారం మహాముత్తారం మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విత్తనాలు,ఎరువులు,పురుగుమందుల విక్రయ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.అనంతరం విక్రయ కేంద్రంలోని ఆన్లైన్ బిల్లింగ్ సాఫ్ట్‌వేర్, స్టాక్ రిజిస్టర్లు, డిజిటల్ సేవల నిర్వహణను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొట్టమొదటి సారిగా ప్రాథమిక సహకార సంఘం ద్వారా పురుగు మందులు, విత్తనాలు విక్రయ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులను యాప్ ద్వారా నమోదు చేసి పురుగు మందులు, విత్తనాలు విక్రయాలు నిర్వహిస్తారని, కొనుగోలు చేసిన తదుపరి రైతు మొబైల్ నంబర్ కు మెసేజి వస్తుందని తెలిపారు. దీని ద్వారా పారదర్శకత ఉంటుందని తెలిపారు. రైతులకు జారీ చేసే బిల్లులు, రసీదులను నేరుగా వారి వాట్సాప్ నంబర్లకు పంపించే ఆన్‌లైన్ బిల్లింగ్ విధానం వల్ల పంపిణీలో పారదర్శకత, జవాబుదారీతనం పెరుగుతాయని తెలిపారు. స్టాక్ వివరాలను ఎప్పటికప్పుడు పక్కాగా నమోదు చేస్తూ, రైతులకు అవసరమైన సమయంలో విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.మహాముత్తారం, పలిమెల మండలాల రైతులకు ఇబ్బందులు లేకుండా కాటారం నుంచి విత్తనాలు, ఎరువుల సరఫరా అందుబాటులో ఉండేలా మ్యాపింగ్, సరఫరా సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.రైతులు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించాల్సిన అవసరం లేకుండా పీఏసీఎస్ కేంద్రాల ద్వారా ప్రభుత్వ గుర్తింపు పొందిన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులను సరసమైన ధరలకు అందించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు సకాలంలో అవసరమైన సేవలు అందిస్తూ, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సహకార అధికారి వాలియా నాయక్, మహాదేవపూర్ వ్యవసాయ శాఖ ఏడీఏ శ్రీపాల్, ఎంపిడిఓ నిశాంత్, పీఏసీఎస్ సీఈఓ, డైరెక్టర్లు సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు

## వీరనారి చాకలి ఐలమ్మ భావితరాలకు స్ఫూర్తి

**మహిళా సాధికారత, సామాజిక న్యాయం దిశగా ప్రభుత్వం కృషి.**

**కుడా ఛైర్‌పర్సన్ గుండు సుధారాణి.**

**వరంగల్ జిల్లా సెప్టెంబర్ 10. వుదయం ప్రతినిధి**



వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందని కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) ఛైర్‌పర్సన్ గుండు సుధారాణి అన్నారు. వీరనారి చాకలి (చిట్యాల) ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం న్యూ శాయంపేట జంక్షన్‌లోని చాకలి ఐలమ్మ విగ్రహానికి కుడా ఛైర్‌పర్సన్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, అధికారులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుడా ఛైర్‌పర్సన్ గుండు సుధారాణి మాట్లాడుతూ చాకలి ఐలమ్మ కేవలం ఒక వర్గం కోసం మాత్రమే పోరాడిన మహిళ కాదని, రైతులు, పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన వీరవనితగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ వెనుకడుగు వేయకుండా అన్యాయానికి వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ పోరాటం మహిళా సాధికారత, ఆత్మగౌరవం, సామాజిక న్యాయానికి ప్రతీకగా నిలిచిందన్నారు. ఆమె చూపిన ధైర్యం, తెగువ, ఆత్మవిశ్వాసాన్ని నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత, సామాజిక న్యాయం, సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందన్నారు.మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి, వారిని కోటీశ్వరులుగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం వివిధ కార్యక్రమాల ద్వారా చేయూతనందిస్తోందని తెలిపారు. పోరాట యోధుల త్యాగాలు, వారి పోరాట చరిత్రను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. చాకలి ఐలమ్మ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని, ఆమె స్ఫూర్తిని నేటి తరానికి అందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మీసాల ప్రకాశ్, వరంగల్ హనుమకొండ, జిల్లాల అదనపు కలెక్టర్లు వై.వి. గణేష్, ఎల్. కిషోర్ కుమార్,ఎన్. రవి,వరంగల్ ఆర్డీవో సుమ,కుడా సీపీఓ అజిత్ రెడ్డి, హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారులు పుష్పలత, లక్ష్మణ్, మత్స్య శాఖ అధికారి శ్రీపతి, డాక్టర్ మధుచందర్, మాజీ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, మాజీ కార్పొరేటర్ చీకటి ఆనంద్, మున్సిపల్, కుడా, ఇతర శాఖల అధికారులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మకు ఘన నివాళి



**మహబూబాబాద్, సెప్టెంబర్ 10 (వుదయం ప్రతినిధి) :**

తెలంగాణ అమరవీరురాలు, వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ సూచనలు,

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమగ్ర జిల్లా కార్యాలయాల సముదాయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని, ఆమె చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ నేలలో చాకలి ఐలమ్మ చేసిన త్యాగాలు, చూపిన ధైర్య సాహసాలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆమె పోరాట పటిమను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమాభివృద్ధి శాఖ ఇన్‌ఛార్జ్ అధికారి T.A.V నాగలక్ష్మి, వసతి గృహ సంక్షేమాధికారులు, వివిధ జిల్లాల అధికారులు, కార్యాలయ సిబ్బంది, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శం

**యాదాద్రి భువనగిరిజిల్లా, సెప్టెంబర్10(వుదయం ప్రతినిధి):**



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శం అని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. గురువారం చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని... వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశం మందిరంలో వర్ధంతి కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు,రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి తో కలిసి వివిధ శాఖల అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన చాకలి ఐలమ్మ సేవలు మరువలేనివి అని అన్నారు.తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి అని కొనియాడారు. చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని, ఆమె ఆశయాల సాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు.

ఆమె ధీర చరిత్ర ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొంది ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమం జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి సుబ్బారెడ్డి వివిధ కుల సంఘాల నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శం

**– జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**జనగామ, సెప్టెంబర్ 10 (వుదయం ప్రతినిధి) :**



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అణగారిన వర్గాల ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపునిచ్చారు. గురువారం జనగామ కలెక్టరేట్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, తెలంగాణ మహిళా కమిషన్ సభ్యురాలు, ఐలమ్మ మనుమరాలు చిట్యాల శ్వేత ముఖ్య అతిథులుగా హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సాహసోపేత పోరాటం, విస్నూర్ దేశ్‌ముఖ్ దోపిడీకి, జమీందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా ఐలమ్మ చేసిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని కలెక్టర్ కొనియాడారు. హక్కుల కోసం, మహిళలు తమ సమస్యలపై ధైర్యంగా స్పందించి, హక్కుల కోసం నిర్భయంగా ముందుకు రావాలని చిట్యాల శ్వేత సూచించారు. ఐలమ్మ ఖ్యాతి విదేశాల్లోనూ విస్తరించిందని పేర్కొన్నారు.

ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ బెన్షాలోమ్, మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి, బీసీ సంక్షేమ అధికారి నరసింహారావు, వివిధ కుల సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఆదర్శనీయం



**– కుడా ఛైర్‌పర్సన్ గుండు సుధారాణి**

**హనుమకొండ, సెప్టెంబర్ 10 (వుదయం జిల్లా ప్రతినిధి) :**

భూమి, భుక్తి, వెట్టిచాకిరీ ముక్తి కోసం ధైర్యంగా పోరాడిన వీరనారి చాకలి (చిట్యాల) ఐలమ్మ పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందని కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) ఛైర్‌పర్సన్ గుండు సుధారాణి తెలిపారు. ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం హనుమకొండ న్యూ శాయంపేట జంక్షన్‌లోని ఆమె విగ్రహానికి హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు చాహత్ బాజ్‌పాయి, డాక్టర్ సత్య శారదలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుడా ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ..చాకలి ఐలమ్మ కేవలం ఒక వర్గానికి పరిమితం కాకుండా, అణగారిన వర్గాలు మరియు రైతుల హక్కుల కోసం పోరాడిన వీరవనిత అని కొనియాడారు. ఆమె పోరాటం మహిళా సాధికారతకు, సామాజిక న్యాయానికి ప్రతీక అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి, వారిని ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మీసాల ప్రకాశ్, అదనపు కలెక్టర్లు ఎన్. రవి, వై.వి. గణేష్, ఎల్. కిషోర్ కుమార్, ఆర్డీవో సుమ, కుడా సీపీవో అజిత్ రెడ్డి, బీసీ సంక్షేమ, మత్స్య శాఖల అధికారులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సంక్షేమ భవనంలో వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



**ములుగు, సెప్టెంబర్ 10 (వుదయం ప్రతినిధి) :**

తెలంగాణ సాయుధ పోరాట వీరవనిత, తొలి భూపోరాట యోధారణి చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం రోజున ములుగు జిల్లాలోని 'సంక్షేమ భవనం'లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బి. రామ్మోహన్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొరల అరాచకాలకు వ్యతిరేకంగా పోరాడిన ధీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ తొలి భూపోరాటానికి నాంది పలికిన వీరమాతగా, ప్రతీకగా నిలిచిన ఐలమ్మ ధైర్యసాహసాలు నేటి సమాజానికి ఎంతో ఆదర్శనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో చాకలి సంఘ నాయకులు, బీసీ కుల సంఘాల నాయకులు నేరెళ్ళ శంకర్, పరికిరాల రవి, ఎన్నిలా మహేందర్, వడ్డేపల్లి సారంగపాణి, జలిగం శ్రీనివాస్ పాల్గొన్నారు.బీసీ వెల్ఫేర్ శాఖ సిబ్బంది మొగిళి, సరిత,మానస, రేణుక, సాడాలు, ప్రతాప్ రత్నాకర్, కుమారస్వామి, జి. గోపాల్ చారి, నాలుగవ తరగతి ఉద్యోగులు, ఐలమ్మ సేవలను స్మరించుకున్నారు.

## వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ప్లాన్ - అప్రమత్తంగా ఉండాలి కలెక్టర్ తేజస్ పవార్

**రూట్ మ్యాప్, ట్రాఫిక్ డైవర్షన్ ముందే ప్రకటించాలి - ఎస్పీ నరసింహతో కలిసి కలెక్టర్ సమీక్ష**

**సూర్యాపేట సెప్టెంబర్ 10 (వుదయం ప్రతినిధి):**



గణేష్ నవరాత్రి ఉత్సవాలు, వినాయక నిమజ్జనం ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లో జిల్లా ఎస్పీ నరసింహ, అదనపు కలెక్టర్ బి. హరి సింగ్ తో కలిసి అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో నీటి లభ్యత తక్కువగా ఉందని, భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా అనువైన ప్రాంతంలో నిమజ్జనం జరిగేలా చూడాలన్నారు. ప్రతి సమాచారాన్ని ప్రజలకు ముందుగానే చేరేలా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు.

కలెక్టర్ కీలక ఆదేశాలు:

ట్రాఫిక్: నిమజ్జన రూట్ మ్యాప్, డైవర్షన్ వివరాలు ముందే ప్రకటించాలి. అప్రోచ్ రోడ్లు, రహదారి మరమ్మతులు యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలి. విద్యుత్ భద్రత: మండపాలకు లైన్ మ్యాన్ ద్వారానే కనెక్షన్ ఇవ్వాలి. అనధికార కనెక్షన్లు వద్దు. విగ్రహాల తరలింపులో కరెంట్ తీగలు, కేబుల్స్, చెట్ల కొమ్మలు అడ్డు లేకుండా చూడాలి. నిమజ్జన పాయింట్ల వద్ద: బ్యారికేడ్లు, క్రేన్లు, లైటింగ్, తాగునీరు, సీసీ కెమెరాలు, కంట్రోల్ రూమ్, గజ ఈతగాళ్లు, స్విమ్మర్లు షిఫ్టుల వారీగా ఉండాలి. వైద్యం: ప్రతి పాయింట్ వద్ద మెడికల్ క్యాంపు, అత్యవసర మందులు, పారిశుధ్య సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలి. ప్రతి మండపం వద్ద పోలీస్, ఫైర్, విద్యుత్, హెల్త్ ఎమర్జెన్సీ నంబర్ల పోస్టర్ పెట్టాలి. నిమజ్జనం రోజు మద్యం విక్రయాలు పూర్తిగా నిషేధం. సమావేశంలో డీఆర్వో ప్రేమ్ రాజ్, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలి అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

**రైతులు ధాన్యాన్ని శుభ్రపరిచి, నిర్దేశిత తేమ శాతంతోనే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి**

**ప్రతి కొనుగోలు కేంద్రంలో పంచాయతీ సిబ్బందిని నియమించాలి**

**వానాకాలం ధాన్యం కొనుగోళ్ల సన్నాహకాలపై అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్**

**ఖమ్మం, సెప్టెంబర్ 10 (వుదయం ప్రతినిధి) :**



వానాకాలం సీజన్ 202627లో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు.

గురువారం కలెక్టరేట్‌లో సంబంధిత శాఖల అధికారులు, ధాన్యం రవాణా కాంట్రాక్టర్లు, గోదాముల నిర్వాహకులతో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్ల సన్నాహకాలపై అదనపు కలెక్టర్ సమీక్షించారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం ఈ సీజన్‌లో సుమారు 2.79 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున, అందుకు అనుగుణంగా కొనుగోలు అక్టోబర్ 1, 2026 నుంచి జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**రైతులకు ముందస్తుగా అవగాహన కల్పించాలి:**

రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ముందు తప్పనిసరిగా శుభ్రపరచుకునేలా రైతు వేదికలు, వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ధాన్యంలో నిర్దేశిత తేమ శాతం వచ్చిన తర్వాతే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని రైతులకు తెలియజేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు.

**కొనుగోలు కేంద్రాల్లో సిబ్బంది, శిక్షణ:**

ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో పంచాయతీ నుంచి ఒక సిబ్బందిని నియమించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రతి కేంద్రం ఇన్‌చార్జికి ధాన్యం కొనుగోలు ప్రక్రియ, నాణ్యతా ప్రమాణాలు, రికార్డుల నిర్వహణ, తదితర అంశాలపై పూర్తి స్థాయి అవగాహన ఉండేలా అవసరమైన శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రతి మూడు మండలాలకు ఒక శిక్షణా సమావేశం చొప్పున నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు సంబంధించిన అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నమోదు చేసి భద్రపరచాలని, కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి లోపాలకు అవకాశం లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

**కొనుగోలు కేంద్రాల వివరాలను చిత్రాలతో నమోదు చేయాలి:**

కొత్తగా ప్రవేశపెట్టిన కొనుగోలు కేంద్రాలపర్యవేక్షణ దరఖాస్తులో ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాల వివరాలను చిత్రాలతో సహా అక్టోబర్ 10లోపు నమోదు చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అన్ని కొనుగోలు కేంద్రాలు ప్రమాణాలతో సిద్ధంగాఉండాలని,నిబంధనలకు అనుగుణంగా ఏర్పాట్లు లేని కేంద్రాలకు కమీషన్ చెల్లింపులు ఉండవని స్పష్టం చేశారు.

**ఏడు సన్న రకాల ధాన్యానికి రూ.500 బోనస్:**

ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర ప్రకారం ఎగ్రేడ్ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2,461, సాధారణ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2,441 చెల్లించనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం గుర్తించిన ఏడు సన్న రకాలైన బీపీటీ5204, ఆర్ఎన్ఆర్15048, హెచ్ఎంటీ సోనా, జై శ్రీరామ్ సెగ్మెంట్, కేఎన్ఎం1638, డబ్ల్యూజీఎల్44, కేఎన్ఎం7715 రకాల ఎగ్రేడ్ ధాన్యానికి మాత్రమే క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లించనున్నట్లు తెలిపారు. ఏడు సన్న రకాల ధాన్యాన్ని వ్యవసాయ శాఖ అధికారులు ధృవీకరించాలని, ప్రతి రకానికి సంబంధించిన నమూనాలను సిద్ధం చేయాలని సూచించారు. మొత్తం 300 నమూనాలను సిద్ధం చేసి, ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఏడు రకాల ధాన్యం నమూనాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

**గోదాముల స్థలాలను ముందుగానే సిద్ధం చేయాలి:**

కొనుగోలు చేసిన ధాన్యాన్ని అధికారికంగా గుర్తించిన గోదాములకు మాత్రమే తరలించాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో అవసరమైన గోదాముల స్థలాలను ముందుగానే గుర్తించి సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం రవాణా చేసే ప్రతి వాహనానికి జీపీఎస్ ఆధారిత పర్యవేక్షణ పరికరాలను ఏర్పాటు చేయాలని ధాన్యం రవాణా కాంట్రాక్టర్లకు సూచించారు.ఈ సమావేశంలో సహాయ పౌర సరఫరాల అధికారి మల్లికార్జున బాబు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు, జిల్లా పౌర సరఫరాల సంస్థ అధికారులు, మెప్మా, మార్క్‌ఫెడ్, తూనికలు కొలతల శాఖ, రవాణా శాఖ అధికారులు, పాల్గొన్నారు.

## తెలంగాణ పోరాట స్ఫూర్తికి ప్రతీక చాకలి ఐలమ్మ

**జిల్లా కలెక్టర్ అంకిత్**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 10 (వుదయం ప్రతినిధి):**



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భూమి, భుక్తి కోసం ధైర్యసాహసాలతో పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ మహిళా శక్తికి, సామాజిక న్యాయానికి ప్రతీకగా నిలిచారని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, అణగారిన వర్గాల హక్కుల కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం, త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. భూమి, భుక్తి కోసం ఆమె ప్రదర్శించిన పోరాటపటిమ నేటికీ ప్రజలకు స్ఫూర్తినిస్తోందని తెలిపారు. ముఖ్యంగా యువత, మహిళలు ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సామాజిక అభివృద్ధి, సమానత్వం కోసం కృషి చేయాలని సూచించారు.

ఆమె పోరాటం నుంచి నేటి తరాలు ధైర్యసాహసాలు, మానవీయ విలువలు, సామాజిక బాధ్యత, న్యాయం వంటి విలువలను అలవరుచుకోవాలని అన్నారు. సమాజంలోని అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, జిల్లా రెవెన్యూ అధికారి పద్మావతి, కలెక్టరేట్ పరిపాలన అధికారి అనంత రామకృష్ణ, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి విజయలక్ష్మి, జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి ఎ. శ్రీలత, బీసీ సంఘాల నాయకులు నేరెళ్ల రమేష్, అజిత్ కుమార్, రెచర్ల సర్వేశ్వరరావు, కణతాల వసంతరావు, పోగుల లక్ష్మీనారాయణ, చిటికెన ముసలయ్య, ముదిగొండ రాంబాబు, కొదుమురి సత్యనారాయణతో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సమస్యలపై అసెంబ్లీ లో గొంతెత్తినా కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**నల్గొండ జిల్లా సెప్టెంబర్ 10 (వుదయం ప్రతినిధి)**



నల్గొండ పట్టణ కేంద్రంలోఈ ప్రభుత్వం పేదవాళ్ల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇద్దరమ్మ ఇండ్ల కార్యక్రమం చేపట్టినందుకు ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి ,గృహ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభినందిస్తున్న గ్రామాలలో ఆటోలు నడుపుకునేవారు పాత ఇనుప సామాను అమ్ముకునేవారు, ట్రాక్టర్ల ద్వారా వ్యవసాయ పనులు చేసుకునే వాళ్ళు అర్హులై ఉండి చిన్నచిన్న కారణాల వల్ల ఎంపిక కాలేకపోయారు బ్రతుకుతెరువు కోసం తీసుకొచ్చుకున్న వాహనాలు ఉన్నాయని వారిని ఎంపిక చేయలేదు అటువంటి నిరుపేదల విషయంలో ప్రభుత్వం అధికారులు ఆలోచించి నిబంధనలను సడలించాలని కోరుతున్న ఎంతమందికి ఇల్లులు కట్టిస్తున్నాం అనేది ప్రాధాన్యం కాదు నిజమైన అర్హులకు ఎంతమందికి ఇల్లులు ఇచ్చామన్నది ముఖ్యం ఇచ్చే ప్రతి ఇల్లు అర్హులైన పేద వారికే దక్కాలనేదే నా ఉద్దేశం

నిర్మాణ వ్యయం బాగా పెరిగింది. తక్కువలో తక్కువ మూడు లక్షల పైనే అవుతుంది ఇద్దరమ్మ ఇల్లు పూర్తి అవ్వడానికి మినిమం 10 లక్షలు అవుతుంది ఇండ్లు మంజూరైన కొంతమంది మొదలుపెట్టుకోలేని స్థితిలో ఉన్నారు ఇద్దరమ్మ ఇల్లుల కార్యక్రమం చాలా మంచి కార్యక్రమం పేదలకు తమ జీవితంలో ఇది ఒక గర్వంగా చెప్పుకునే కార్యక్రమం అర్హులైన పేదవారికి ప్రభుత్వం ఇచ్చే ఇందిరమ్మ ఇంటి నిధులు పెంచితే బావుంటుంది క్షేత్రస్థాయిలో మేము తిరుగుతున్నప్పుడు మా దృష్టికి వచ్చిన పలు సమస్యలను మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు ఇచ్చే నిధుల పెంపు ప్రభుత్వం మంత్రిగారు ఒకసారి ఆలోచించాలని కోరుతున్నా ఇంటి స్థలం కూడా లేని నిరుపేదలు చాలామంది ఉన్నారు వాళ్లందర్నీ గుర్తించి వారికి ఇంటి స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లులు కట్టిస్తే బాగుంటుంది ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఇటీవల తీసుకొచ్చిన జీవో నిబంధనల ప్రకారం మొదటి విడతలో ఇల్లు మంజూరైన వాళ్లకు బిల్లులు రావట్లేదు మొదటి విడతలో ఇల్లు కట్టుకున్న వాళ్లకు ఈ జీవో నుండి సడలింపు ఇవ్వాలని కోరారు

# కరీంనగర్ |అదిలాబాద్ | నిజామాబాద్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా మట్టి వినాయక విగ్రహాలను వినియోగించాలి... కలెక్టర్

**జలాశయాలు కాలుష్యానికి గురికాకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి...**

**పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి...**

**2,000 మట్టి వినాయక విగ్రహాల ఉచిత పంపిణీ...**

**మట్టి వినాయక విగ్రహాల వినియోగంపై అవగాహన కల్పించే వాల్ పోస్టర్ ను విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

**జగిత్యాల సెప్టెంబర్ 10 (వుదయం ప్రతినిధి)**

పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పిఓపి)తో తయారు చేసిన వినాయకవిగ్రహాలకుబదులుగా మట్టి వినాయక విగ్రహాలను వినియోగించాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తెలిపారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ) ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రూపొందించిన వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా పర్యావరణహిత విగ్రహాలను వినియోగించాలని సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను నిమజ్జనం చేయడం వల్ల జలాశయాలు చెరువులు ఇతర నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందని తెలిపారు మట్టి వినాయక విగ్రహాలను వినియోగించడం ద్వారా నీటి వనరుల పరిరక్షణతో పాటు పర్యావరణాన్ని కాపాడవచ్చని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ కేవలం ప్రభుత్వ శాఖల బాధ్యత మాత్ర మే కాదని ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వినాయక చవితి



ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో పాటు పర్యావరణహితంగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

**2,000 మట్టి వినాయక విగ్రహాల ఉచిత పంపిణీ**

పర్యావరణహిత వినాయక చవితిని ప్రోత్సహించేందుకు 2,000 మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మట్టి వినాయక విగ్రహాలను వినియోగించాలని సూచించారు. మట్టి విగ్రహాల వినియోగంపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని జలాశయాలు కాలుష్యానికి గురికాకుండా నిమజ్జన కార్యక్రమాలను పర్యావరణహితంగా నిర్వహించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించడం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బిరాజగౌడ్ తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అసిస్టెంట్ సైంటిస్ట్ జి మహేష్ డిఆర్డిఓ రఘువరన్ డిపిఓ మదన్మోహన్ జగిత్యాల మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాలనే పూజిద్దాం

**పర్యావరణహితంగా గణేశ్ ఉత్సవాలు నిర్వహించాలి**

**2 వేల మట్టి విగ్రహాల ఉచిత పంపిణీ చేసిన కలెక్టర్, ఎస్పీ**

**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబరు 10 (వుదయం ప్రతినిధి) :**

పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజలకు పిలుపునిచ్చారు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీఓపీ) విగ్రహాలకు బదులుగా మట్టితో తయారు చేసిన విగ్రహాలను వినియోగించాలని సూచించారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి. గితే ప్రారంభించారు. అనంతరం పర్యావరణహిత గణేశ్ ఉత్సవాలపై రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. జిల్లాలో 2 వేల మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయాలని సూచించారు.ఈ



సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణేశ్ నవరాత్రి ఉత్సవాలను పర్యావరణహితంగా నిర్వహించాలని అన్నారు. ప్రకృతి, జలవనరులను పరిరక్షిస్తూ భక్తి శ్రద్ధలతో పండుగను జరుపుకోవాలని కోరారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వివిధ శాఖల అధికారులు, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఏఈఈ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురిలో కాంగ్రెస్ శ్రేణుల నిరసన..

**కేసీఆర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి**

**అంబేద్కర్ చౌరస్తా వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన**

**మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి**

**ధర్మపురి, సెప్టెంబర్ 10 (వుదయం ప్రతినిధి):**

దళితుల ఆత్మగౌరవాన్ని కించ పరిచే విధంగా వ్యవహరించిన బీఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనే స్పీకర్ గడ్డం ప్రసాద్ కు క్షమాపణ చెప్పాలని ధర్మపురి మున్సిప ల్ చైర్పర్సన్ వేముల నాగలక్ష్మి డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి తీవ్ర నిరసన కార్యక్ర మం చేపట్టారు. ఈ సందర్భంగా చైర్మన్ వేముల నాగలక్ష్మి మాట్లా డుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దళితులకు కేసీఆర్ తీవ్రమైన మోసం చేశారని మండిపడ్డారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని నమ్మించి ఆ తర్వాత ఆ పదవిని తానే అట్టేపెట్టుకుని దళిత జాతిని మోసం చేశారని విమర్శించారు.దానికి విరుద్ధం గా, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన మాటకు కట్టుబడి ఏకంగా ఐదుగురు దళిత నాయకులకు మంత్రివర్గంలో స్థానం కల్పించి, నిజమైన సామాజిక న్యాయం చేకూర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని కొనియాడారు.ఇటీవల దళిత నాయకులు కేసీఆర్ ఫామ్‌హౌ స్‌ను ముట్టడించిన ఘటనను ప్రస్తావిస్తూ ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత నాయకులు ఆ ప్రాంతానికి వెళ్లిన తర్వాత బీఆర్ఎస్ నాయకులు ఫామ్‌హౌస్‌ను శుద్ధి చేయడం అత్యంత హేయమైన చర్య అని, ఇది నేరుగా దళితుల ఆత్మగౌరవాన్ని కించపరచడమేనని ధ్వజమెత్తారు. ఒక ప్రధాన పార్టీకి అధ్యక్షుడిగా ఉన్న వ్యక్తి ఇలాంటి అవమానకర ధోరణులను ప్రోత్సహించడం సిగ్గుచేటన్నారు.దళిత సామాజిక వర్గానికి నిజంగా మేలు జరగాలని భావిస్తే, వెంటనే స్పీకర్ గడ్డం ప్రసాద్కి, అలాగే దళిత సమాజానికి కేసీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని స్పష్టం చేశారు. దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే కుట్రలను ప్రతీ



ఒక్కరూ ఏకమై ఖండించాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనబట్ల దినేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు చిలుములలక్ష్మణ్, ఉపాధ్యక్షుడు వేముల. రాజేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చిపిరిశెట్టి రాజేష్, నాయకులు కుంట సుధాకర్, కౌన్సిలర్లు సంగి ఆనంద్, ముదుసుల ప్రశాంత్, వొజ్జల లక్ష్మణ్,విరవేణి నాగలక్ష్మి, చుక్క.సంధ్య, నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీయూఎఫ్ఐడీసీ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి : కలెక్టర్

**రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో 15 మెగావాట్ల సోలార్ ప్లాంట్‌కు 30 ఎకరాల భూమిని గుర్తించాలి**

**స్టార్మ్ వాటర్ డ్రైన్ల నిర్మాణానికి 11.56 కిలోమీటర్ల మేర ప్రతిపాదనలు**

**శుద్ధి చేసిన నీటి పునర్వినియోగం, వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**టీయూఎఫ్ఐడీసీ నిధులపై సమీక్షా సమావేశంలో అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు**

**పెద్దపల్లి, సెప్టెంబర్-10 (వుదయం ప్రతినిధి)**

టీయూఎఫ్ఐడీసీ నిధులతో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధ్యక్షతన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీతో కలిసి టీయూఎఫ్ఐడీసీ నిధులతో చేపట్టనున్న పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. నీటి సరఫరా, పారిశుధ్యం, స్టార్మ్ వాటర్ డ్రైనేజీ, సోలార్ విద్యుత్ ప్లాంట్, పట్టణ పునర్వికాసం, వేస్ట్ టు ఎనర్జీ తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 15 మెగావాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ విద్యుత్ ప్లాంట్‌ను రూ.60 కోట్ల అంచనా వ్యయంతో ఏర్పాటు చేసేందుకు అనువైన 30 ఎకరాల భూమిని గుర్తించాలని అధికారులను ఆదేశించారు. భూమి కేటాయింపునకు సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.ఎస్టీపీల శుద్ధి చేసిన నీటిని పున ర్వినియోగించాలిరామ గుండ ం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎస్టీపీలలో శుద్ధి చేసిన నీటిని సంస్థాగత వినియోగదారులకు, ముఖ్యంగా ఎన్‌టీపీసీకి పునర్వినియోగించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందుకు సంబంధించి ఎంఓయూ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు.జూలై 8న ఎన్‌టీపీసీతో నిర్వహించిన కన్వర్జెన్స్ సమావేశం అనంతరం ప్రీ–ఫీజిబిలిటీ అధ్యయనం కోసం నాగ్‌పూర్‌కు చెందిన పురాణిక్ బ్రదర్స్ కన్సల్టింగ్ ఇంజినీర్స్‌ను నియమించినట్లు తెలిపారు. ప్రస్తుతం సర్వే కొనసాగుతోందని, ప్రీ–ఫీజిబిలిటీ నివేదికను వచ్చే వారంలోగా సమర్పించనున్నట్లు అధికారులు వివరించారు.స్టార్మ్ వాటర్ డ్రైన్ల నిర్మాణానికి చర్యలు చేపట్టాలిరామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో మొత్తం 11.56 కిలోమీటర్ల పొడవున స్టార్మ్ వాటర్ డ్రైన్లు నిర్మించేందుకు ప్రతిపాదించినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన క్షేత్రస్థాయి సర్వే పూర్తయిందని, డీపీఆర్‌ను ఈ నెలాఖరులోగా సమర్పించాలని అధికారులను ఆదేశించారు.భవిష్యత్‌లో భారీ వర్షాల సమయంలో పట్టణ ప్రాంతాల్లో నీటి నిల్వలు ఏర్పడకుండా శాస్త్రీయ విధానంలో డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేయాలని సూచించారు.రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాత నగర కేంద్ర ప్రాంతాలను పునర్వికసిస్తూ మున్సిపల్ సంస్థకు ఆదాయం సమకూర్చేలా వాణిజ్య సముదాయాలను అభివృద్ధి చేయాలని సూచించారుపాత అశోకా ప్రాంతం, గాంధీ చౌరస్తా సమీపంలో, పాత మున్సిపల్ కార్యాలయం వద్ద, ప్రస్తుత మున్సిపల్ కార్యాలయం వద్ద, మజీద్ టర్నింగ్ ప్రాంతాల్లో మొత్తం 5 వాణిజ్య సముదాయాలను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు ఉన్నాయని తెలిపారు. సర్వే పూర్తయిందని, డీపీఆర్‌ను నెలాఖరులోగా సమర్పించాలని ఆదేశించారు. వాణిజ్య భూముల మార్కెట్ విలువ అధ్యయనం కోసం సీటీఓకు లేఖ రాసినట్లు తెలిపారు.వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలురామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సింగరేణి క్లస్టర్‌లో ఇంటిగ్రేటెడ్ వేస్ట్ టు ఎనర్జీ/గ్రీన్ చార్కోల్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు.డీపీఆర్ తయారీ కోసం ఈఓఐ పిలిచినట్లు, క్లస్టర్ స్థాయిలో డీపీఆర్ తయారీకి పీఎస్ ఇంజినీరింగ్



కన్సల్టెంట్స్‌కు వర్క్ ఆర్డర్ జారీ చేసినట్లు తెలిపారు. డీపీఆర్ సమర్పించబడిందని, తదుపరి ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆ దేశించారు. టీయూఎ ఫ్ఐ డీసీ– కేఎఫ్‌డబ్ల్యూ నిధుల కింద రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నీటి సరఫరా, పారిశుధ్యం తదితర పనులకు రూ.320 కోట్లు, క్రియేటివ్ రీడెవలప్‌మెంట్ ఆఫ్ సిటీస్ కింద రూ.85 కోట్లు, మొత్తం రూ.405 కోట్ల విలువైన పనులకు ప్రతిపాదనలు ఉన్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు.నీటి వనరులు, పారిశుధ్యం విభాగంలో రూ.135 కోట్లతో పనులు, నీటి వనరుల మెరుగుదల పనులకు రూ.65 కోట్లు, శుద్ధి చేసిన నీటి పునర్వినియోగానికి సంబంధించిన పనులు, స్టార్మ్ వాటర్ డ్రైన్ల నిర్మాణానికి రూ.120 కోట్ల ప్రతిపాదనలు ఉన్నట్లు తెలిపారు.క్రియేటివ్ రీడెవలప్‌మెంట్ కింద పాత నగర కేంద్ర ప్రాంతాల పునర్వికాసానికి రూ.25 కోట్లు, 15 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు రూ.60 కోట్ల ప్రతిపాదనలు ఉన్నట్లు పేర్కొన్నారు.అదనంగా సింగరేణి క్లస్టర్‌లో ఇంటిగ్రేటెడ్ వేస్ట్ టు ఎనర్జీ/గ్రీన్ చార్కోల్ ప్లాంట్ ఏర్పాటుకు 20 ఎకరాల విస్తీర్ణంలో రూ.152 కోట్ల అంచనా వ్యయంతో ప్రాజెక్టును ప్రతిపాదించినట్లు అధికారులు తెలిపారు.అన్ని పనులకు సంబంధించిన భూకేటాయింపు, సర్వే, డీపీఆర్‌లు, అనుమతులు తదితర ప్రక్రియలను సమన్వయంతో పూర్తి చేసి, నిర్దేశిత గడువులోగా పనులను ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య ,సంబంధిత మున్సిపల్ అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు, టీయూఎఫ్ఐడీసీ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం: అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

**కరీంనగర్ సెప్టెంబర్ 10 (వుదయం ప్రతినిధి):**

భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం, గడీల పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కరీంనగర్ అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా కరీంనగర్‌లోని ఆ మహనీయురాలు విగ్రహానికి శ్రీనివాస్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈకార్యక్రమంలో కార్పొరేటర్ కాల్వ మల్లేశం, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూస్వామ్య దోపిడీ, నిరంకుశత్వానికి ఎదురొడ్డి నిలిచి పేదలు, బలహీన వర్గాల హక్కుల కోసం ఐలమ్మ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవం కోసం ఆమె చూపిన తెగువ ఆదర్శనీయమని పేర్కొన్నారు. అన్యాయాన్ని ప్రశ్నించే ధైర్యం, హక్కుల కోసం పోరాడే సంకల్పం, సమాజ శ్రేయస్సు కోసం నిబద్ధతతో పనిచేయాలనే సందేశాన్ని చాకలి ఐలమ్మ జీవితం అందిస్తోందని శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

## చాకలి ఐలమ్మ నివాళులర్పించిన అదనపు కలెక్టర్

**ఆసిఫాబాద్ (వుదయంప్రతినిధి )**

అణగారిన వర్గాల హక్కులు, సామాజిక సమానత్వం కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్ అన్నారు.
గురువారం కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ డేవిడ్, డిఆర్ఓ వేణు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ అనిల్ మర్మాట్, మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ తో కలిసి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



కార్యక్రమంలో బీసీ సంక్షేమశాఖ అధికారి నదీం మాజీద్, బీసీ సంఘం నాయకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మట్టి గణపతులను పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం: జిల్లా అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు.

**నిర్మల్ జిల్లా 10 సెప్టెంబర్ 2026 (వుదయం ప్రతినిధి)**

మట్టి గణపతులు పూజించి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు అన్నారు. కలెక్టరేట్ లో గురువారం అధికారులకు, సిబ్బందికి అదనపు కలెక్టర్ ఉచిత మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో మంచి మార్పు మన నుంచే ప్రారంభం కావాలని అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు, కృత్రిమ రంగుల వల్ల పర్యావరణా




నికి ఎంతో హాని కలుగుతుందని, ప్రతి ఒక్కరూ మట్టితో చేసిన విగ్రహాలనే పూజిం చాలని అన్నారు. పండుగలన్ని సాంప్రదాయ పద్ధతుల్లో పర్యావరణహితంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పాల్గొన్నారు.

## నీటి వనరులు వృధా కాకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలి

**అధికారులతో సమీక్షలో ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి**

**నిజామాబాద్, సెప్టెంబర్ 10 :**

ఎల్ నినో ప్రభావంతో వర్షాభావం నెలకొని ఉన్న ప్రస్తుత తరుణంలో, అందుబాటులో ఉన్న నీటి వనరులు వృధా కాకుండా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గురువారం కలెక్టర్ భవేష్ మిశ్రాతో కలిసి వివిధ శాఖల అధికారులతో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి సమీక్ష జరిపారు. వివిధ జలాశయాలలో అందుబాటులో ఉన్న నీటి నిల్వల గురించి ఇరిగేషన్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత ఏడాదితో పోలిస్తే శ్రీరాంసాగర్ సహా ఇతర ప్రాజెక్టులలో అతి తక్కువ నీటి నిల్వలు మాత్రమే అందుబాటులో ఉన్నాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎక్కడ కూడా చుక్క నీరు సైతం వృధా కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. తాగునీటి అవసరాలకు నీటిని నిలువ ఉంచుతూ, పంటలను కాపాడేందుకు వీలుగా రెండు తడుల వరకు సాగు నీటిని విడుదల చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. నిజాంసాగర్, శ్రీరాంసాగర్ జలాలు చివరి ఆయకట్టు వరకు చేరేలా గట్టి నిఘా ఉంచాలని, నెల రోజుల పాటు క్షేత్రస్థాయిలో సందర్శిస్తూ నీటి నిల్వలు వృధా కాకుండా చూడాలని సూచించారు. ఈ విషయంలో ఎవరైనా నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతుల ప్రయోజనాలతో ముడిపడి ఉన్న అంశాలలో ఎంతమాత్రం రాజీ పడబోమని, నీటి వృధా జరిగి పంటలు ఎండితే సంబంధిత అధికారులను బాధ్యులుగా పరిగణిస్తామని తేల్చి చెప్పారు. నీటి వృధాను నిలువరించేందుకు అవసరమైన చోట కాలువలు, తూముల మరమ్మతులు వంటి పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని, ఈ పనులకు కావాల్సిన నిధులను సమకూరుస్తామని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. కాగా, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో ఉంటూ రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని అన్నారు. ఖరీఫ్ పంట సేకరణకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు వీలుగా గోడౌన్ లలో నిలువ ఉన్న బియ్యం నిల్వలను నిర్దేశిత ప్రాంతాలకు వేగంగా తరలించాలని సూచించారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుకుంటున్న బాలబాలికలకు ఏకరూప దుస్తులను త్వరితగతిన అందించాలని సూచించారు. విద్యార్థిని, విద్యార్థుల కొలతలకు అనుగుణంగా నాణ్యతతో యూనిఫాంలు కుట్టి అందించేలా స్వయం సహాయక సంఘాలకు బాధ్యతను అప్పగించడం జరిగిందని, వారు సకాలంలో దుస్తులు కుట్టి ఇచ్చేలా చూడాలన్నారు. సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా రెవెన్యూ అధికారిణి గీత, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, పౌర సరఫరాల శాఖ అధికారి అరవింద్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.




## ఐలమ్మ చేసిన పోరాటం చిరస్మరణీయం

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎస్.వై. గిరి**



**కామారెడ్డి, సెప్టెంబర్ 10 (వుదయం ప్రతినిధి):**

– తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఐడీఓసీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. సామాజిక అన్యాయానికి వ్యతిరేకంగా ఐలమ్మ చూపిన ధైర్యం, పట్టుదల, పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.

## హియరింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి: కలెక్టర్

**మంచిర్యాల/సెప్టెంబర్ 10 (వుదయం ప్రతినిధి)**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ – 2026లో మ్యాపింగ్ కాని, అనమలిస్ జాబితాలో ఓటర్లకు జారీ చేసిన నోటీసులకు సంబంధించి ఓటర్లు అందిస్తున్న ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలం లక్ష్మీపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి మండల తహసిల్దార్ దిలీప్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్ లతో కలిసి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో నోటీసుల జారీ, విచారణ ప్రక్రియలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హత గల ప్రతి ఒక్క ఓటరు వివరాలు ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు ప్రక్రియ నిర్వహించాలని, బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్ల సమన్వయంతో ఓటర్లకు అవగాహన కల్పించి తగు



తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని తెలిపారు. ఆసరా పింఛన్ల కోసం వచ్చిన

చర్యలు తీసుకోవాలని తెలిపారు. మిట్టపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి తరగతి గదులు, మధ్యాహ్న భోజన నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. విద్యారంగ అభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ఈ క్రమంలో పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించాలని, మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించి విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని న దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి మం డల పరిషత్ అభివృద్ధి అధి కారి లాగిన్ నుండి ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు కల్పిస్తున్న సౌకర్యాలు, ఆహారం నాణ్యతను పరిశీలించారు. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.

# మహబూబ్ నగర్ | మెదక్ - ఉమ్మడి జిల్లాల వార్తలు



## చాకలి ఐలమ్మ ఆశయాలు స్ఫూర్తిదాయకం

మహబూబ్ నగర్ సెప్టెంబర్10(వుదయం ప్రతినిధి)

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీలో గురువారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి మహబూబ్‌నగర్ ఎంపీ డి.కె. అరుణ, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, నగర మేయర్ జి. మమత,మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనితా మధుసూదన్ రెడ్డిలుపూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చేసిన పోరాటాన్ని వారు స్మరించుకున్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ధైర్యసాహసాలతో పోరాడి, పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, రజక సంఘం నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పేటలో చాకలి ఐలమ్మ కి ఘన నివాళి



నారాయణపేట సెప్టెంబర్10(వుదయం ప్రతినిధి)

నారాయణపేట జిల్లా కేంద్రం చౌక్ బజార్ లో చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ పోరాట పటిమ గురించి వక్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎం, రజక ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సురేష్, టీచర్ రజక ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి వెంకటప్ప,సత్యమ్మ, గోపాల్ ఉడుమలగిద్ద సర్పంచ్ గోపాల్, బంగారు షాప్ జిల్లా కోశాధికారి కృష్ణ, బంగారు షాప్ జిల్లా ఉపాధ్యక్షులు శేషు, కడెం పల్లి రఘు టౌన్ అధ్యక్షులు కడెంపల్లి రఘు, టౌన్ ప్రధాన కార్యదర్శి సాయిలు, జిల్లా రజక మహిళా సంఘం అధ్యక్షురాలు లలితమ్మ, జిల్లా రజక యూత్ అధ్యక్షులు నరేష్, బాలరాజ్ బంగారు షాప్,శరణప్ప, బాలరాజు,కరాటే మాస్టర్ అశోక్ తో పాటు రజకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐలమ్మ ఆశయాలే రాజకీయాలకు మార్గదర్శకం



- సామాజిక న్యాయం కోసం పోరాటం కొనసాగాలి

వట్‌పల్లి, సెప్టెంబర్ 10 (వుదయం ప్రదినిది):

పేదలు, రైతులు, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలను నేటి పాలకులు, ప్రజాప్రతినిధులు ఆచరణలో పెట్టాలని వక్తలు అన్నారు. ఐలమ్మ 41వ వర్ధంతిని పురస్కరించుకొని వట్‌పల్లి మండల కేంద్రంలో గురువారం ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె సేవలను కొనియాడారు. భూమి, భుక్తి, విముక్తి కోసం ఆమె సాగించిన పోరాటం నేటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పేదలు, రైతుల సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం, సమాన హక్కుల కోసం రాజకీయ పార్టీలు చిత్తశుద్ధితో పనిచేయాలని అన్నారు.

కార్యక్రమంలో చాకలి సర్పంచ్ రవీందర్ పుష్పలత, చాకలి వెంకట్, సీఐటీయూ మండల కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్, కేవీపీఎస్ మండల అధ్యక్షుడు బి. జనార్ధన్, అంబేద్కర్ యువజన సంఘాల ప్రధాన కార్యదర్శి గౌరెకల్ దాస్, నరసింహగౌడ్, నరేందర్‌గౌడ్, రాజు, భీమయ్య, అంజి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతే మహా గణపతి

- 5016 మట్టి వినాయకుల ప్రతిమల పంపిణీకి శ్రీకారం

సంగారెడ్డివుదయం :

పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా 'మట్టి గణపతే మహా గణపతి' నినాదంతో వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సేవా సంస్థ చేపడుతున్న కార్యక్రమం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. సంగారెడ్డి పట్టణంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు తోపాజి అనంత కిషన్ ఆధ్వర్యంలో గత 18 సంవత్సరాలుగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ప్రతి సంవత్సరం వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకుల ప్రతిమలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది 5016 మట్టి వినాయకుల ప్రతిమలను సిద్ధం చేశారు. వీటి పంపిణీ కార్యక్రమానికి ముందుగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చేతుల మీదుగా ప్రతిమలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..పర్యావరణాన్నికాపాడేందుకు వాసవి మా ఇల్లు సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పూజించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి పుల్లూరి ప్రకాష్, జిల్లా జర్నలిస్టు ఫోరం అధ్యక్షుడు బండారు యాదగిరి, సంస్థ ఉపాధ్యక్షులు మ్యాడమ్ రాధాకిషన్, ఆమేటి మహేందర్, కార్యదర్శి కొంపల్లి విద్యాసాగర్, సభ్యులు నామా భాస్కర్, జూలకంటి మల్లేశం, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## వరి ధాన్యం సేకరణ సజావుగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు

- రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి
- కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి
- సన్నాహక సమావేశంలో అధికారులకు కలెక్టర్ ప్రతీక్ జైన్ దిశానిర్దేశం

సంగారెడ్డి, సెప్టెంబర్ 10:-వుదయం

ప్రస్తుత వానాకాలం సీజన్‌లో రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సజావుగా సేకరించేందుకు ముందస్తు ప్రణాళికతో పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖల అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సమన్వయంతో అంకితభావంతో పని చేయాలని సూచించారు.2026-27 వానాకాలం సీజన్‌లో వరి ధాన్యం సేకరణకు సంబంధించి గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ టి.ఎల్. సంగీతతో కలిసి సంబంధిత శాఖల అధికారులు, రవాణా కాంట్రాక్టర్లతో కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ వానాకాలం సీజన్‌లో జిల్లాలో సుమారు రెండు లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేసినట్లు తెలిపారు. దీనికి అనుగుణంగా జిల్లాలో 227 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడానికి ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. సన్న రకంకు దొడ్డు రకం ధాన్యానికి అవసరమైన విధంగా వేర్వేరు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు.రైతుల పంట దిగుబడి చేతికందే సమయానికి ఆయా ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి పూర్తి మద్దతు ధర పొందేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, తేమ కొలిచే యంత్రాలు, తూకం యంత్రాలు, గన్నీ బ్యాగులు తదితరాలను తగినంతగా అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. తూకం, తరుగు తదితర అంశాల్లో రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. తగిన సంఖ్యలో రవాణా వాహనాలను ముందుగానే సమకూర్చుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిల్వ చేసేందుకు అవసరమైన ప్రదేశాలను/గోడౌన్లను గుర్తించాలని అధికారులకు సూచించారు. నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణకు అవసరమైన గన్నీ బ్యాగులను అన్ని కొనుగోలు కేంద్రాల్లో ముందుగానే సిద్ధంగా ఉంచాలని అన్నారు.ధాన్యం సేకరణ ప్రారంభమైనప్పటి నుంచి ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్. సాంగీత, డీఎస్ఓ బాలసరోజ, సివిల్ సప్లయిస్ డీఎం జయశ్రీ, డీసీఓ కిరణ్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్, జిల్లా మార్కెటింగ్, రవాణా, డీఆర్‌డీఓ, వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ అధికారులు, ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి వేడుకలు జరుపుకోవాలి

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్,
- మట్టి వినాయకులను పూజిద్దాం
- పర్యావరణాన్ని పరిరక్షిద్దాం
- జిల్లా అధికారులకు మట్టి వినాయక ప్రతిమలు అందజేత

మెదక్, సెప్టెంబర్ 10 (వుదయం ప్రతినిధి.)



వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లాలో వేడుకలను ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, డి.ఆర్.ఓ అంబదాస్ రాజేశ్వర్, మెదక్ ఆర్.డి.ఓ రమాదేవి, తూప్రాన్ ఆర్.డి.ఓ బావయ్యలతో కలిసి వినాయక చవితి సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. వినాయక చవితి వేడుకల సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలన్నారు. గణేష్ మండపాల ఏర్పాటు, నిరంతర విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారుల మెరుగుదల వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. విగ్రహాల ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జనం వరకు ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పకడ్బందీ భద్రతా చర్యలు చేపట్టాలని పోలీసు శాఖను కోరారు. హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

**శాంతిభద్రతలకు ప్రథమ ప్రాధాన్యం - ఎస్పీ శ్రీనివాసరావు**

జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ.. గణేష్ మండపాల నిర్వాహకులు నిబంధనలను విధిగా పాటిస్తూ పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. ఎలాంటి శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా వేడుకలు ప్రశాంతంగా జరిగేలా నిర్వాహకులు, ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

జిల్లా అధికారులకు మట్టి వినాయక ప్రతిమల అందజేతసమావేశం అనంతరం పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని ఇస్తూ.. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు లు జిల్లా అధికారులకు మట్టి గణపతి ప్రతిమలను అందజేశారు. ప్రజలు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వినియోగాన్ని పూర్తిగా తగ్గించి, పర్యావరణహితమైన మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే ప్రతిష్ఠించాలని సూచించారు. పి.ఓ.పి విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేయడం వల్ల చెరువులు, నదులు తీవ్రంగా కలుషితమవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. మట్టి విగ్రహాలను పూజించడం ద్వారా జల వనరులను కాపాడుకోవడంతో పాటు ప్రకృతిని పరిరక్షించిన వారమవుతామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, విద్యుత్, అగ్నిమాపక, ఆర్ అండ్ బి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు తదితర వివిధ శాఖల జిల్లా అధికారులు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి

వనపర్తి సెప్టెంబర్ 10 (వుదయం ప్రతినిధి)



ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణ కోసం చాకలి ఐలమ్మ చూపిన తెగువను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని, ఆమె పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించాలి : అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ గురువారం వనపర్తి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ ముఖ్య అతిథిగా హాజరై, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ తో కలిసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాటంలో ధైర్యంగా నిలిచి, భూస్వామ్య దోపిడీకి, సామాజిక అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడిన ధీర వనిత అని కొనియాడారు. సామాన్య కుటుంబంలో జన్మించినప్పటికీ అన్యాయాన్ని ఎదిరించి, ప్రజల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన ఐలమ్మ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.ప్రజల హక్కులు, ఆత్మగౌరవం కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని తెలిపారు. మహిళలు తమ హక్కుల పట్ల అవగాహన కలిగి, ఆత్మవిశ్వాసంతో అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు ఐలమ్మ జీవితం స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు.సామాజిక సమానత్వం, ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణ కో సం ఐలమ్మ చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని, ఆమె పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు.అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలు, పోరాట పటిమ సమాజంలోని ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు. అన్యాయాన్ని ప్రశ్నిస్తూ హక్కుల కోసం పోరాడిన ఐలమ్మ సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సామాజికవేత్తలు రాజారాం ప్రకాష్, గంధం నాగరాజు చాకలి ఐలమ్మ జీవితంపై పాడిన పాటలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారిని ప్రమీల, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

## సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్

- ఎస్సీ సెల్ వైస్. చైర్మన్ మేటి పురంజన్,

వుదయం మనూర్ సెప్టెంబర్:10

నారాయణఖేడ్, నియోజకవర్గం: మానూర్, మండలంలోని,షెల్గిర గ్రామ, సర్పంచ్,శ్రీశైలం గారి తండ్రి అనారోగ్యంతో,ఇటీవల మృతి చెందిన, విషయం,తెలుసుకున్న జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్, గురువారం,వారి నివాసానికి వెళ్లి సర్పంచ్, శ్రీశైలం గారిని, వారి కుటుంబ,సభ్యులను పరామర్శించారు.ఈ"సందర్భంగా, మృతునికి నివాళులర్పించిన, ఎంపీ, కుటుంబ సభ్యులకు, తన ప్రగాఢ సానుభూతిని,తెలియజేసి, ఈ కష్టకాలంలో, ధైర్యంగా ఉండాలని ఓదార్పు,పలికారు. మృతుని ఆత్మకు శాంతి,చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబానికి,మనోధైర్యాన్ని ప్రసాదించాలని,భగవంతుడిని కోరారు .ఈ"కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ వైస్. చైర్మన్ మేటి పురంజన్, చోటు పటేల్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



## ఎస్ఐఆర్ నోటీసులపై విచారణ పకడ్బందీగా చేపట్టాలి

- చెర్ల అంకిరెడ్డిపల్లిలో ఎస్ఐఆర్ విచారణ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్
- అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం
- ఆధారాల నమోదులో పొరపాట్లు జరగకుండా శ్రద్ధ వహించాలని ఆదేశం

సిద్దిపేట, సెప్టెంబర్ 10 (వుదయం బ్యూరో)



ఎస్ఐఆర్ నోటీసులపై విచారణను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు. బుధవారం చిన్నకోడూరు మండలం చెర్ల అంకిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ నోటీసుల విచారణ ప్రక్రియను ఆమె క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఆవరణలో జరుగుతున్న నోటీసుల జారీ, విచారణ తీరు, ఓటర్ల నుంచి సేకరిస్తున్న వివిధ ఆధారాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎన్నికల అధికారి మాట్లాడుతూ... ఓటర్ల నుంచి సేకరించిన అన్ని వివరాలను, ఆధారాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. డేటా ఎంట్రీలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. 'నో మ్యాపింగ్' ఓటర్లు మరియు 'అనామలీస్' ఓటర్లకు సంబంధించిన అన్ని నోటీసులను సంబంధిత వ్యక్తులకు వ్యక్తిగతంగానే అందజేయాలని స్పష్టం చేశారు. నోటీసుల పంపిణీ నుంచి విచారణ, ఆధారాల నమోదు వరకు ప్రతి దశనూ కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారమే నిర్వహించాలని అధికారులకు మార్గదర్శనం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో స్థానిక ఏఈఆర్ఓ/తహసీల్దార్ సలీం, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి సుదర్శన్, స్థానిక బిఎల్వోలు మరియు ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## నాణ్యమైన దర్యాప్తుతోనే నేరస్తులకు శిక్ష

- పెండింగ్ కేసుల పరిష్కారానికి పోలీస్–ప్రాసిక్యూషన్ సమన్వయం

గద్వాల సెప్టెంబర్ 10 (వుదయం కరస్పాండెంట్)

నాణ్యమైన దర్యాప్తు, పటిష్టమైన సాక్ష్యాధారాలతో నేరస్తులకు చట్టప్రకారం శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రాసిక్యూషన్ రివ్యూ కమిటీ సమావేశంలో ముఖ్యమైన, పెండింగ్, కోర్టు విచారణలో ఉన్న కేసుల పురోగతిని సమీక్షించారు.కేసుల వారీగా దర్యాప్తు, చార్జిషీట్ల దాఖలు, సాక్షుల హాజరు, కోర్టు విచారణలో ఎదురవుతున్న సమస్యలపై చర్చించారు. ఎలాంటి లోపాలకు తావులేకుండా దర్యాప్తు పూర్తి చేసి, శాస్త్రీయ, సాంకేతిక ఆధారాలతో కేసులను పటిష్టం చేయాలని సూచించారు. దర్యాప్తు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సమన్వయంతో పనిచేసి పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.బాధితులకు సత్వర న్యాయం అందించడంతో పాటు కన్విక్షన్ రేట్‌ను మరింత పెంచేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ సూచించారు. సమావేశంలో అదనపు ఎస్పీ కే. శంకర్, గద్వాల డీఎస్పీ వై. మొగిలయ్య, సీఐలు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు విజయ్ కుమార్, పి. శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత లైజన్ అధికారులు పాల్గొన్నారు.



## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం

- కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 10 (వుదయం బ్యూరో):

చాకలి ఐలమ్మ తెలంగాణలో సామాజిక న్యాయం, ఆత్మగౌరవం, అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన మహనీయురాలని, ఆమె పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు.వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అన్యాయం, దోపిడీ, అణచివేతకు వ్యతిరేకంగా ఐలమ్మ ప్రదర్శించిన తెగువ, పోరాట పటిమ, ఆత్మవిశ్వాసం సమాజానికి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమన్నారు. వెనుకబడిన, అణగారిన వర్గాలకు సామాజిక గౌరవం, సమాన హక్కులు కల్పించడంలో ఆమె వంటి మహనీయుల పోరాటాలు కీలక పాత్ర పోషించాయన్నారు. ఆమె ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.ఐలమ్మ జీవిత చరిత్ర, పోరాటం, సమాజం పట్ల ఆమె నిబద్ధతను యువత తెలుసుకోవాలని, ఆమె చూపిన ధైర్యం, ఆత్మగౌరవం, పట్టుదల నేటి తరానికి మార్గదర్శకం కావాలని ఆకాంక్షించారు.ప్రభుత్వం బీసీ వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యత నిస్తూ వివిధ పథకాలు అమలు చేస్తోందని, విద్య, ఉపాధి, ఆర్థిక సాధికారత రంగాల్లో అందుబాటులో ఉన్న పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఇందిర, గిరిజన సంక్షేమ అధికారి కోటయ్య, బీసీ సంక్షేమ సహాయ అధికారి శ్రీరాములు, సిబ్బంది, బీసీ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## వయోవృద్ధులకు ఉచిత ఛాతి ఎక్స్‌రే పరీక్షలు



గద్వాల సెప్టెంబర్ 10 (వుదయం కరస్పాండెంట్)

వయోవృద్ధుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, క్షయవ్యాధి నివారణ శాఖ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జోగులాంబ గద్వాల జిల్లా సహకారంతో ఉచిత ఛాతి ఎక్స్‌రే వైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని సెకండ్ రైల్వే గేట్ సమీపంలోని ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌లో జరిగిన శిబిరాన్ని రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ సంగాల అయ్యపు రెడ్డి ప్రారంభించారు. వయోవృద్ధుల్లో ఛాతి సంబంధిత సమస్యలు, క్షయవ్యాధిని ప్రారంభ దశలో గుర్తించేందుకు ఎక్స్‌రే పరీక్షలు దోహదపడతాయని అయ్యపు రెడ్డి తెలిపారు. శిబిరంలో సుమారు 30 మంది సీనియర్ సిటిజన్లకు ఉచితంగా ఛాతి ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి తదుపరి వైద్య సేవలపై సూచనలు అందించారు. కార్యక్రమంలో గంగాధర్ గౌడ్, మహేష్ నాయుడు, ఆర్. కిరణ్ కుమార్, కె. వెంకటేష్, పి. జయరాజు, ఎం. ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాకలి ఐలమ్మ 41 వర్ధంతి

మరికల్ సెప్టెంబర్ (10 వుదయం ప్రతినిధి)

మరికల్ మండల కేంద్ర పరిధిలోని ఎలిగండ్ల గ్రామంలో గురువారం వీరనారి చాకలి ఐలమ్మ 41 వర్ధంతి వేడుకలు ఘనంగా జరిపినారు తెలంగాణ సాయుధ సైతంగా పోరాట ఏది రాళ్లు పీడిత ప్రజా ఆత్మగౌత ప్రతీక వీరనారి సాకలి ఐలమ్మని కొనియాడారు సాకలి ఐలమ్మ ఫోటోకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఆకలి ఐలమ్మ గడియలపై తిరుగుబాటు కేక నిజం నిరంకుశ పాలన భూస్వామి దోపిడి రాజమేలుతున్న రోజులలో విసునూరు రామచంద్రారెడ్డి లాంటి ఘోరమైన దేశముఖులు ఎదురించి నిలిచిన ధీరమనిని అన్నారు ఈ కార్యక్రమం లో రజక సంఘ జిల్లా అధ్యక్షులు సాకలి చిన్న బాలు నరేష్ గౌడ్ మరియు కొండన్న తిరుపతయ్య చిన్నరాయుడు మధు నారాయణ రెడ్డి అనిల్ కుమార్ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# వార్డు సభ్యుల ఫోరం నాయకులకు ఘన సన్మానం..



*** ముత్తారం మండల నూతన కమిటీకి కాంగ్రెస్ పార్టీ అభినందనలు...**

**ముత్తారం,**
**సెప్టెంబర్ 10(వుదయం ప్రతినిధి):**

ముత్తారం మండల వార్డు మెంబర్స్ ఫోరం నూతన కమిటీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కుక్కల చంద్రమౌళి,ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నికైన మల్యాల లక్ష్మీ దేవేందర్‌లకు గురువారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఐటీ,భారీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా చొప్పరి సదానందం నూతనంగా ఎన్నికైన నాయకులను శాలువాలతో సత్కరించి అభినందించారు. గ్రామ స్వరాజ్య స్థాపనలో, స్థానిక సంస్థల బలోపేతంలో వార్డు సభ్యుల పాత్ర కీలకమని ఆయన పేర్కొన్నారు. వార్డు సభ్యుల హక్కుల పరిరక్షణతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంలో ఫోరం ముందుండాలని ఆకాంక్షించారు.నూతన అధ్యక్షుడు కుక్కల చంద్రమౌళి మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని వార్డు సభ్యులందరినీ సమన్వయం చేసుకుంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కోల విజయ్ గౌడ్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు,పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోరాట యోధురాలు, వీర వనిత చాకలి ఐలమ్మ..



**పెద్దపల్లి**
**సెప్టెంబరు 10 (వుదయం ప్రతినిధి)**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని తిలక్ నగర్లో, తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ, విగ్రహానికి పూలమాలలు వేసి, కొబ్బరికాయలు కొట్టి, ఘన నివాళుల ర్పించిన, రజక సంఘం నాయకులు, అనంతరం నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ, నిజాం నిరంకుశం పాలనలో, భూమికోసం భుక్తి కోసం, విముక్తి కోసం, దేశ్ ముఖ్ రామచంద్రారెడ్డి పై పోరాటం చేసిన, గొప్ప నాయకురాలు, చాకలి ఐలమ్మ, ఆమె స్ఫూర్తి, మహిళలు నూతన చైతన్యం, వచ్చినది. హైదరాబాద్ నగరంలోని, ట్యాంక్ బండ్ పైన, తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయాలని, మరియు రజకులను ఎస్సీ జాతుల చేర్చాలని, రజక సంఘం నాయకులు, రాష్ట్ర ప్రభుత్వానికి, విజ్ఞప్తి చేయుచున్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు, బొద్దుపల్లి రామ్మూర్తి, కుల సంఘం పెద్దమనిషి, బొద్దుపల్లి శ్రీనివాస్ గౌరవ అధ్యక్షులు, దొడ్డుపల్లి జగదీష్, 12వ వార్డు కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు. భూత గడ్డ సంపత్, సామాజిక కార్యకర్త, మంద భాస్కర్, బొద్దుపల్లి అశోక్, కృష్ణ, రాచమల్ల సతీష్, పవనూరి లక్ష్మయ్య, గుడికందుల శ్రీనివాస్, ఎలా పోతారం మొగిలి, నరసయ్య, బొద్దుపల్లి మొండయ్య, మహేష్, శ్రీనివాస్, మధునయ్య, గండు రంగయ్య, బొద్దుపల్లి మోహన్, ముత్తునూరి మల్లికార్జున్, శ్యాంసుందర్, పవన్, ముక్కెర రాజేశం, బొద్దుపల్లి సంతు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో నేడు ఆయిల్‌పామ్ సాగు



**పెద్దపల్లి,**
**సెప్టెంబర్ 10 (వుదయం ప్రతినిధి)**

పెద్దపల్లి జిల్లాలో ఆయిల్‌పామ్ సాగును విస్తృతంగా ప్రోత్సహించే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఆయిల్‌పామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్లో భాగంగా నేడు జిల్లాలో మొత్తం 80 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్‌పామ్ మొక్కల నాటకం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా గట్టు సింగారం గ్రామంలో శ్రీ దుగ్గెంపూడి రవీందర్ రెడ్డి గారి 20 ఎకరాల పొలంలో ఆయిల్‌పామ్ మొక్కలను నాటడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన మరియు పట్టుపరిశ్రమల శాఖ అధికారి శ్రీ గడ్డం శ్యామ్ ప్రసాద్ గారు పాల్గొని రైతులకు ఆయిల్‌పామ్ సాగు ప్రయోజనాలను వివరించారు.ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితులు మరియు నీటి కొరత నేపథ్యంలో నీటిని పొదుపుగా వినియోగిస్తూ దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయం పొందేందుకు ఆయిల్‌పామ్ సాగు మంచి ప్రత్యామ్నాయమని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించేందుకు ఉద్యాన శాఖ ద్వారా మొక్కలు, డ్రిప్ ఇరిగేషన్, అంతర పంటలు మరియు తోట నిర్వహణకు సబ్సిడీతో పాటు సాంకేతిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.రైతులు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకొని ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంచుకోవాలని జిల్లా ఉద్యాన అధికారి కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీ కేశు కళ్యాణ్కర్, CEO, తిరుమల ఆయిల్‌కెమ్ కంపెనీ, ఉద్యాన శాఖ అధికారి శ్రీ ఎస్.మహేష్ గారు, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీ అరవింద్ గారు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి...

*** జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**
*** నిర్మాణంలో ఉన్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని త్వరలో ప్రారంభం చేయాలి...**

**కోరుట్ల**
**సెప్టెంబర్ 10 (వుదయం ప్రతినిధి)**



కోరుట్ల పట్టణంలో కొనసాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను గురువారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పరిశీలించారు ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతి గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు ఎస్ఐఆర్ ఫారాల్లో నమోదైన వివరాల్లో తప్పులను ఎలా సరి చేస్తున్నారు ఇప్పటి వరకు ఎంతమంది ఓటర్లకు నోటీసులు జారీ చేశారు ఇంకా ఎన్ని నోటీసులు పెండింగ్‌లో ఉన్నాయి ఎన్ని కేసుల్లో సవరణలు పూర్తయ్యాయి తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు ఓటర్ల జాబితాలో ఇంటిపేరు ఓటరు పేరు ఫొటో తదితర వివరాల్లో తేడాలు ఉన్నట్లయితే వాటిని నిబంధనల ప్రకారం సరిచేయాలని అధికారులకు సూచించారు ఓటర్ల జాబితాలో అర్హత కలిగిన వారి పేర్లు తొలగిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు ఫొటోల్లో తప్పులు ఉంటే వాటిని సరి చేయడంతో పాటు పేరు లేదా ఇంటిపేరులో మార్పులు అవసరమైతే సంబంధిత ఆధారాలను పరిశీలించి సవరణలు చేయాలని సూచించారు ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా జారీ చేసిన నోటీసుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

నోటీసులు జారీ చేసిన అనంతరం సంబంధిత ఓటర్లకు విచారణ (హియరింగ్) నిర్వహిస్తున్నారా ప్రతిరోజూ ఎంతమంది విచారణకు హాజరవుతున్నారు వారి స్పందన ఎలా ఉందనే విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు విచారణకు ఓటర్లు హాజరవుతున్న తీరు ప్రజల స్పందనపై అధికారులు వివరించారు విచారణ ప్రక్రియ సజావుగా కొనసాగుతోందని నోటీసులు అందుకున్న ఓటర్లు విచారణకు హాజరవుతున్నారని తెలిపారు అనంతరం కోరుట్ల లో నిర్మిస్తున్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన పనులను పరిశీలించి నిర్మాణ పనులను దాదాపు పూర్తి అయ్యాయని ప్రారంభానికి కావలసిన పనులు వేగవంతం చేసి భవనాన్ని త్వరలో ప్రారంభించి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి జిల్లా వైద్య అధికారి సుజాత ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ వరుణ్ కుమార్ తహసీల్దార్ కృష్ణ చైతన్య ఎంపిడివో రామకృష్ణ వైద్యులు సూపర్‌వైజర్ లు బిఎల్ఓ లు తదితరులు పాల్గొన్నారు

# అభిరుచి గుర్తించి లక్ష్య సాధన దిశగా సాగాలి : ఎంపీ వంశీకృష్ణ



**పెద్దపల్లి,**
**సెప్టెంబర్ 10 (వుదయం ప్రతినిధి)**

విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న రంగాన్ని గుర్తించి, అందులో రాణించిన వారిని ఆదర్శంగా తీసుకుని లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ సూచించారు. డిల్లీ పబ్లిక్ స్కూల్ నాచారం ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఫెరియ వై ఫియస్టా 4వ ఎడిషన్ పాంథియోన్' లో భాగంగా జరిగిన యూత్ పార్లమెంట్ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. విద్యార్థి దశ భవిష్యత్ లక్ష్యాలను ఎంచుకునేందుకు కీలకమని, ప్రస్తుతం ఏఐ , సృజనాత్మక రంగంలో యువత ప్రతిభ కళలు, సంగీతం, సాంకేతికత తదితర ఏ రంగంలోనైన పట్టుదలతో కృషి చేస్తే ఉన్నత స్థాయికి చేసుకోవచ్చన్నారు. యూత్ పార్లమెంట్ లో విద్యార్థుల ప్రతిభను , ప్రజాస్వామ్య వ్యవస్థపై వారి అవగాహనను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు, నాయకత్వ లక్షణాలు, ఆత్మ విశ్వాసం, సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని అన్నారు. కార్యక్రమంలో పల్లవి, డిల్లీ పబ్లిక్ స్కూల్స్ ఛైర్మన్ మల్క కొమరయ్య, యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# మంథనిలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి



**మంథని,**
**సెప్టెంబర్ 10: ఉదయం ప్రతినిధి:**

మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని మంథనిలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ఏగోళం శంకర్ గౌడ కణవేన శ్రీనివాస్ పుప్పాల తిరుపతి ఆరేపల్లి కుమార్ దేవర్ల విజయ్ గొబ్బూరి వంశీ ప్రకాష్ రెడ్డి మంథని లక్ష్మణ్ మాజీ వైస్ ఎంపీపీ వేల్పుల గట్టయ్య యాకూబ్ సాగర్ గౌడ్ కొత్త బాలయ్య పోలు కనకయ్య నారమళ్ళ ధర్మేందర్ పిల్లి సత్యనారాయణ ఇర్ఫాన్ అసిఫ్ ఆకుల రాజబాబు రవి మల్లేష్ నారాయణ కుమార్ బొడ్డు మహేందర్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిపాల్ రెడ్డి మరో ఘనత




**పెద్దపల్లి,**
**సెప్టెంబర్ 10 (వుదయం ప్రతినిధి)**

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష గారి ఆలోచన మేరకు నిర్వహిస్తున్న యువశక్తి కార్యక్రమంలో భాగంగా యువతను మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంచడంతో పాటు, తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖలో కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందిస్తున్నారు. యువత పెద్ద సంఖ్యలో యూనిఫాం సర్వీసుల్లోకి వెళ్లేలా ప్రోత్సహించాలనే దృఢ సంకల్పంతో ఈ కార్యక్రమం కొనసాగుతోంది ఈ సందర్భంగా అంతర్జాతీయ పర్వతారోహకుడు లెంకల మహిపాల్ రెడ్డి సముద్ర మట్టానికి సుమారు 5,819 మీటర్ల ఎత్తులో ఉన్న రుద్రగైర పర్వత శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించారు.ఈ నెల 4వ తేదీన ప్రారంభమైన ఈ పర్వతారోహణ యాత్రలో భాగంగా, సెప్టెంబర్ 5వ తేదీన గంగోత్రి నుంచి భారతదేశానికి చెందిన తొమ్మిది మంది పర్వతారోహకులతో కలిసి ఆయన ప్రయాణం ప్రారంభించారు. సెప్టెంబర్ 9వ తేదీ అర్ధరాత్రి 12 గంటలకు సమిట్ క్యాంప్ నుంచి బయలుదేరిన లెంకల మహిపాల్ రెడ్డి, ప్రతికూల పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొంటూ రుద్రగైర పర్వత శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించారు.ఈ సందర్భంగా పర్వత శిఖరంపై "SAY NO TO DRUGS" అనే బ్యానర్‌ను ప్రదర్శించారు. యువత మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలనే బలమైన సందేశాన్ని సమాజానికి అందించాలనే ఉద్దేశంతో ఈ బ్యానర్‌ను పర్వత శిఖరంపై ఆవిష్కరించారు.

ఈ సందేశాన్ని మరింత బలంగా యువతలోకి తీసుకెళ్లాలనే ఉద్దేశంతోనే మహిపాల్ రెడ్డి రుద్రగైర పర్వత శిఖరంపై "SAY NO TO DRUGS" బ్యానర్‌ను ప్రదర్శించారు.

ఇదివరకే ఎన్నో పర్వతాలను విజయవంతంగా అధిరోహించిన లెంకల మహిపాల్ రెడ్డి, తాను అధిరోహించే ప్రతి పర్వత శిఖరంపై మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన కల్పించే బ్యానర్లను ప్రదర్శిస్తూ వస్తున్నారు. యువత మత్తు పదార్థాలకు లోనుకాకుండా, ఆరోగ్యకరమైన, లక్ష్యసాధనతో కూడిన జీవితాన్ని ఎంచుకోవాలనే సందేశాన్ని తన పర్వతారోహణల ద్వారా అందిస్తున్నారు.రుద్రగైర పర్వత శిఖరంపై "SAY NO TO DRUGS" బ్యానర్‌ను ప్రదర్శించడం ద్వారా లెంకల మహిపాల్ రెడ్డి మరోసారి తన సాహసంతో పాటు యువతలో సామాజిక చైతన్యం తీసుకురావాలనే తన సంకల్పాన్ని చాటిచెప్పారు.

## పోరాట యోధురాలు ఐలమ్మకు వందనం



*** లక్కారంలో ఘనంగా వర్ధంతి వేడుకలు**

**ముత్తారం**
**సెప్టెంబర్ 10(వుదయం ప్రతినిధి):**

ముత్తారం మండలం లక్కారం గ్రామంలో గురువారం మాజీ ఎంపీపీ, స్థానిక సర్పంచ్ అత్తె చంద్రమౌళి ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ కీలక పాత్ర పోషించారని, ఆమె స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గుజ్జుల రాజిరెడ్డి, దిలీప్,సల్లూరి రాజ్‌కుమార్, వార్డు సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ ఆశయ సాధన



**పెద్దపల్లి,**
**సెప్టెంబర్ 10 (వుదయం ప్రతినిధి)**

సమానత్వానికి, వీరోచిత పోరాటానికి ప్రతీకగా నిలిచిన చారిత్రక యోధుడు చాకలి ఐలమ్మ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వ అధికారిక ఆదేశాల మేరకు, పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ బి.శ్రీరాములు తో కలిసి , చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,, చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలు, పేదల భూముల కోసం, భుక్తి కోసం ఆమె చేసిన పోరాటాలు చిరస్మరణీయమని, ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి ,తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి అని అన్నారు. వరంగల్ జిల్లా, రాయపర్తి మండలం క్రిష్టాపురం గ్రామంలో 1895 సెప్టెంబర్ 26న ఓరుగంటి మల్లమ్మ, సాయిలులకు నాల్గవ సంతానంగా జన్మించారని, 194044 మధ్య కాలంలో విస్నూర్ దేశ్ముఖ్ , రజాకర్ల అరాచకాల పై ఎదురు తిరిగి తెలంగాణ రైతాంగ పోరాటం చేసి విజయం సాధించారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఎం. రవీందర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్ , జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు, పాల్గొన్నారు.

# అధికారమే తెచ్చిన అహంకారం



**పెద్దపల్లి,**
**సెప్టెంబర్ 10 (వుదయం ప్రతినిధి)**

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో బీఆర్ఎస్ యువజన విభాగం ఓదెల మండల అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్‌ను పోలీసులు తెల్లవారుజామున అదుపులోకి తీసుకున్నారని ఆయన వర్గం ఆరోపించింది. మడక గ్రామానికి చెందిన టిఆర్ఎస్ యువ నాయకులు శ్రీకాంత్ గౌడ్‌ను గురువారం ఉదయం సుమారు 5 గంటల సమయంలో పోత్కపల్లి పోలీసులు స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు.నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో 2 లక్షల ఉద్యోగాల భర్తీతో పాటు యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలోనే ఈ అరెస్టు జరిగిందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. టీఆర్ఎస్వీ, యువజన విభాగాలు ఈ కార్యక్రమానికి మద్దతు ప్రకటించడంతో ముందస్తు చర్యల్లో భాగంగా శ్రీకాంత్ గౌడ్‌ను అదుపులోకి తీసుకున్నారని విమర్శించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఏటా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిందని, ఆ హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ భృతి, విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు, విద్యార్థినులకు స్కూటీలు వంటి హామీలను ప్రభుత్వం అమలు చేయాలని కోరారు.అలాగే నిరుపేద విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.12 వేల కోట్లు ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యువత, నిరుద్యోగుల సమస్యలపై ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమిస్తుంటే అరెస్టులు చేయడం సరికాదని అన్నారు. అరెస్టులు, నిర్బంధాలతో ఉద్యమాన్ని అణచివేయలేరు. ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు యువత, నిరుద్యోగుల తరఫున పోరాటం కొనసాగుతుంది" అని శ్రీకాంత్ గౌడ్ స్పష్టం చేశారు .ఈ కార్యక్రమంలో యువ నాయకులు జోంగోని వెంకటేష్ గౌడ్, గడ్డం అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక గైర్హాజరుపై కలెక్టర్ చర్యలు



**పెద్దపల్లి,**
**సెప్టెంబర్-10 (వుదయం ప్రతినిధి)**

కమాన్‌పూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో రికార్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కె.చిరంజీవి 01.02.2025 నుండి ఎటువంటి అనుమతి లేకుండా విధులకు గైర్హాజరవుతున్న నేపథ్యంలో, ఆయనపై నిబంధనల ప్రకారం క్రమశిక్షణా చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత ఉద్యోగి దీర్ఘకాలంగా విధులకు గైర్హాజరవుతున్న విషయాన్ని కమాన్‌పూర్ మండల తహసీల్దార్ 25.04.2026న నివేదించారని తెలిపారు. అనధికారిక గైర్హాజరుపై వివరణ కోరుతూ జారీ చేసిన మెమోలను స్వీకరించేందుకు కె.చిరంజీవి నిరాకరించడంతో పాటు, ఫోన్ ద్వారా సంప్రదించేందుకు చేసిన ప్రయత్నాలకు కూడా స్పందించలేదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత ఉద్యోగిపై తదుపరి అవసరమైన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ నివేదించినట్లు తెలిపారు.

తదనంతరం 02.05.2026న జారీ చేసిన ఉత్తర్వుల ద్వారా కె. చిరంజీవిని సర్వీసు నుండి సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. తెలంగాణ సివిల్ సర్వీసెస్ (క్లాసిఫికేషన్, కంట్రోల్ అండ్ అప్పీల్) రూల్స్, 1991లోని సంబంధిత నిబంధనల ప్రకారం కె. చిరంజీవిపై "సర్వీసు నుండి తొలగింపు (Removal from Service)" శిక్ష విధించేందుకు ప్రతిపాదించినట్లు పేర్కొన్నారు.

ప్రతిపాదిత శిక్షను ఎందుకు విధించకూడదో, అందుకు గల సరైన, సముచితమైన కారణాలతో కూడిన లిఖిత పూర్వక వివరణను షోకాజ్ నోటీసు అందుకున్న తేదీ నుండి 15 రోజుల్లోగా సమర్పించాలని సంబంధిత ఉద్యోగిని కోరినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. నిర్ణీత గడువులోగా ఎటువంటి వివరణ సమర్పించని పక్షంలో, సంబంధిత ఉద్యోగికి సమర్పించేందుకు ఎటువంటి వివరణ లేదని భావించి, రికార్డులో అందుబాటులో ఉన్న సమాచారాన్ని ఆధారంగా చేసుకుని నిబంధనల ప్రకారం ప్రతిపాదిత శిక్షను విధించేందుకు తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేసారు.

# అప్పుల బాధతో మామిడి వ్యాపారి బషీర్ మృతి...

**కోరుట్ల**
**సెప్టెంబర్ 10 (వుదయం ప్రతినిధి)**



కోరుట్ల పట్టణంలో గత 25 సంవత్సరాలుగా మామిడి వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్న బషీర్ బుధవారం రాత్రి గుండెపోటుతో మరణించాడు కుటుంబ సభ్యులు మామిడి వ్యాపారులు తెలిపిన వివరాల ప్రకారం... బషీర్ గత 5 సంవత్సరాల నుండి మామిడి వ్యాపారంలో లాభాలు లేక అప్పులు పెరిగి ఒత్తిడికి గురయ్యాడని తెలిపారు ఇటీవలే ఓ బ్యాంకులో తన ఇంటిపైన లోన్ తీసుకున్నాడని ఆ బ్యాంకు వారు బషీర్ ను డబ్బులు కట్టాలని ఒత్తిడి చేయడంతో డబ్బులు కట్టె పరిస్థితి లేక పోవడంతో ఆ బ్యాంకు వారు బషీర్ ఇంటిని జప్తు చేసుకున్నారని తెలిపారు అప్పుల బాధతో ఇంటిని కూడా కోల్పోయానని మనస్థాపనతో అనారోగ్యపాలయ్యాడు వారం రోజుల క్రితం గుండె నొప్పి రావడంతో కరీంనగర్ లోని ఓ ఆసుపత్రిలో చేరి వైద్యం చేయించుకుని వచ్చాడని తెలిపారు బుధవారం రాత్రి సమయంలో మరోసారి గుండె నొప్పి అంటూ హఠాత్తుగా మృతి చెందాడని తోటి వ్యాపారులు తెలిపారు బషీర్ కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కోరుట్ల మామిడి వ్యాపారుల సంఘం సభ్యులు కోరారు

# పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ...

*** కలెక్టరేట్ లో నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**

**జగిత్యాల**
**సెప్టెంబర్ 10 (వుదయం ప్రతినిధి)**



తెలంగాణ రైతాంగ పోరాటంలో వీరవనితగా గుర్తింపు పొందిన ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం జిల్లా కలెక్టరేట్ లో గురువారం జిల్లా బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పాల్గొని వీరనారి చాకలి ఐలమ్మచిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ తెలంగాణ రైతాంగ పోరాటంలో వీరవనితగా గుర్తింపు పొందిందన్నారు వీరనారి చాకలి ఐలమ్మ త్యాగాలను స్మరిస్తూ ప్రభుత్వం ఆమె జయంతి వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తుందన్నారు వీరనారి చాకలి ఐలమ్మ పేరిట మహిళా విశ్వవిద్యాలయం ఏప్రిల్ 2022లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదులోని కోఠి మహిళా కళాశాలను తెలంగాణ తొలి మహిళా విశ్వవిద్యాలయంగా ప్రకటించింది ఆ తర్వాత 2024లో అది వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంగా అవతరించిందని వివరించారు ఆమెను ఆదర్శంగా తీసుకుని మహిళలు స్ఫూర్తి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి రాజ గౌడ్ జిల్లా రెవెన్యూ అధికారి కేవై ప్రసాద్ జిల్లా అధికారులు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొని వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పుష్పాలతో నివాళులర్పించారు

# ప్రభుత్వ ఆసుపత్రి పనుల వేగం

*** నాణ్యతతో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి...**
*** జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**

**మెట్ పెల్లి**
**సెప్టెంబర్ 10 (వుదయం విలేకరి)**



మెట్‌పల్లి పట్టణంలో ప్రభుత్వ వైద్యశాల భవన నిర్మాణ పనులను అర్బన్ కాలనీ లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పనులను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు పనుల పురోగతిని పరిశీలించి నిర్మాణంలో ఎలాంటి జాప్యానికి తావు లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు ప్రజలకు మెరుగైన విద్యా వైద్య సేవలు అందించడంలో ఈ భవనాలు కీలకమని నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని నాణ్యమైన సామగ్రిని ఉపయోగించాలని స్పష్టం చేశారు ప్రతి దశలో అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేపట్టి పనుల నాణ్యతను నిర్ధారించాలని ఆదేశించారు నిర్మాణ పనులను పూర్తి స్థాయిలో చేసి త్వరలో భవనాలను ప్రారంభించి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు.ఈ పరిశీలనలో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహ రావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ ఆసుపత్రి సూపరింటెంట్ తహసీల్దార్ మక్తర్ పాషా ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఆందోళనకర స్థాయిలో పెరుగుతున్న యాంటీ బయాటిక్స్ నిరోధకత..



భారత్‌లోని ఆసుపత్రుల్లో యాంటీ బయాటిక్స్‌కు నిరోధకత కలిగిన బ్యాక్టీరియా వల్ల వచ్చే ఇన్‌ఫెక్షన్లు ఆందోళనకర స్థాయిలో ఉన్నాయని లాన్సెట్ అధ్యయనం వెల్లడించింది. ముఖ్యంగా కార్బపెనెమ్ వంటి శక్తివంతమైన యాంటీబయాటిక్స్‌కు నిరోధకత కలిగిన గ్రామ్–నెగటివ్ బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్లు ఉన్న రోగుల్లో మరణించే ప్రమాదం గణనీయంగా ఎక్కువగా ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు. ఈ పరిస్థితి యాంటీ మైక్రోబయల్ నిరోధకతపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని సూచిస్తోంది. భారత్‌లోని 20 ప్రధాన వైద్య కేంద్రాల్లో ఆసుపత్రిలో చేరిన దాదాపు 1.6 లక్షల మంది రోగులపై ఈ అధ్యయనం నిర్వహించారు. వీరిలో 17.1 శాతం మందికి సూక్ష్మజీవుల పరీక్షల ద్వారా ఇన్‌ఫెక్షన్ నిర్ధారణ కాగా, మొత్తం రోగుల్లో 16.4 శాతం మందికి గ్రామ్–నెగటివ్ బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్ ఉన్నట్లు తేలింది. ఈ రకమైన బ్యాక్టీరియాకు బయటివైపు రక్షణ కవచం ఉండటంతో సాధారణంగా ఉపయోగించే యాంటీ బయాటిక్స్‌ను ఎదుర్కొనే సామర్థ్యం వీటికి ఉంటుంది.అధ్యయనంలో పాల్గొన్న గ్రామ్–నెగటివ్ బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్ ఉన్న రోగుల్లో 60 శాతానికి పైగా కార్బపెనెమ్ యాంటీ బయాటిక్స్‌కు నిరోధకత కలిగి ఉన్నట్లు గుర్తించారు. తీవ్రమైన ఇన్‌ఫెక్షన్లకు చివరి ప్రయత్నంగా తరచూ ఉపయోగించే ఈ యాంటీ బయాటిక్స్ పనిచేయకపోవడం చికిత్సను మరింత క్లిష్టతరం చేస్తోంది. కార్బపెనెమ్ నిరోధక ఇన్‌ఫెక్షన్లు ఉన్న రోగుల్లో ఆసుపత్రిలో మరణాల రేటు, కార్బపెనెమ్‌కు సున్నితంగా స్పందించే ఇన్‌ఫెక్షన్లు ఉన్న వారితో పోలిస్తే ఎక్కువగా ఉంది. అయితే ఇరు వర్గాల రోగులు ఆసుపత్రిలో గడిపిన సాధారణ వ్యవధిలో పెద్దగా తేడా కనిపించలేదు. యాంటీ బయాటిక్స్‌తో చికిత్స చేసినప్పటికీ బ్యాక్టీరియా వాటిని తట్టుకుని జీవించగలిగే పరిస్థితినే యాంటీ బయాటిక్ నిరోధకతగా పరిగణిస్తారు. గ్రామ్–నెగటివ్ ఇన్‌ఫెక్షన్లలో కార్బపెనెమ్ నిరోధకత ఉన్నవారిలో మరణాలు ఎక్కువగా ఉండటంతోపాటు చికిత్సకు అయ్యే ఖర్చు కూడా పెరుగుతున్నట్లు అధ్యయనం తెలిపింది. గతంలో నిర్వహించిన పరిశోధనలు కూడా కార్బపెనెమ్ నిరోధక గ్రామ్–నెగటివ్ రక్తప్రవాహ ఇన్‌ఫెక్షన్లు మరణాలకు ప్రధాన కారణాల్లో ఒకటిగా ఉన్నట్లు సూచించాయి. ముఖ్యంగా దక్షిణాసియాలో, అందులోనూ భారత్‌లో, ఈ సమస్య ప్రభావం ఎక్కువగా ఉన్నట్లు పరిశోధకులు పేర్కొన్నారు. భారత్‌లో ఇప్పటివరకు జరిగిన అనేక అధ్యయనాలు బ్యాక్టీరియా నమూనాల్లో కనిపించే నిరోధకతకు సంబంధించిన సమాచారానికే పరిమితమయ్యాయని పరిశోధకులు తెలిపారు. అయితే కార్బపెనెమ్ నిరోధక గ్రామ్–నెగటివ్ ఇన్‌ఫెక్షన్ల భారంతోపాటు వాటికి అందుతున్న చికిత్స, మరణాలపై బహుళ వైద్య కేంద్రాల్లో నిర్వహించిన సమగ్ర అధ్యయనం చాలా పరిమితంగా ఉందని పేర్కొన్నారు. అధ్యయనంలో పరిశీలించిన ప్రధాన బ్యాక్టీరియాల్లో ఈ.కోలి, క్లెబ్సియెల్లా న్యుమోనియే, అసినెటోబాక్టర్ బౌమానీ ఉన్నాయి. వీటిలో కార్బపెనెమ్ నిరోధకత ఉన్న ఇన్‌ఫెక్షన్లతో బాధపడుతున్న రోగుల్లో మరణాల రేటు, కార్బపెనెమ్‌కు సున్నితంగా స్పందించిన ఇన్‌ఫెక్షన్లతో పోలిస్తే ఎక్కువగా ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు. కార్బపెనెమ్ నిరోధక గ్రామ్–నెగటివ్ ఇన్‌ఫెక్షన్లు భారత్‌లో అధిక మరణాలకే కాకుండా ఎక్కువ కాలం ఆసుపత్రిలో చికిత్స పొందాల్సిన పరిస్థితికి, చికిత్స ఖర్చులు పెరగడానికి కూడా కారణమవుతున్నాయని అధ్య యనం పేర్కొంది. ఈ నేపథ్యంలో యాంటీమైక్రోబయల్ నిరోధకతపై సమగ్ర నిఘా వ్యవస్థలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పరిశోధకులు సూచించారు.

# చక్కని ఆరోగ్యం

## క్యాన్సర్ చికిత్సలో కేవలం మందులు మాత్రమే కాదు, పోషకాహారానిది కూడా ముఖ్య పాత్రే..

క్యాన్సర్ చికిత్సలో మందులు, శస్త్రచికిత్స, కీమోథెరపీ, రేడియోథెరపీ వంటి వైద్య విధానాలకు ఎంత ప్రాధాన్యత ఉందో.. పోషకాహారానికి కూడా అంతే ప్రాధాన్యత ఉంటుంది. అయితే క్యాన్సర్ చికిత్స సమయంలో పోషకాహారంపై చాలాసార్లు తగినంత శ్రద్ధ ఉండదు. క్యాన్సర్‌ను నయం చేసేందుకు పోషకాహారం ప్రత్యామ్నాయం కాదు. వైద్య చికిత్సను కూడా భర్తీ చేయలేదు. కానీ సరైన ఆహారం చికిత్సకు ముందు శరీరాన్ని సిద్ధం చేయడంలో, చికిత్స సమయంలో ఎదురయ్యే సవాళ్లను తట్టుకోవడంలో, చికిత్స వల్ల కలిగే శారీరక ఒత్తిడిని ఎదుర్కోవడంలో, కోలుకునే సమయంలో శక్తిని తిరిగి పొందడంలో సహాయపడుతుంది. క్యాన్సర్ నిర్ధారణ అయిన తర్వాత చికిత్స ప్రారంభించకముందే ఆహారపు అలవాట్లు, ఆకలి, మానసిక స్థితిలో మార్పులు వస్తాయి. అనేక రకాల క్యాన్సర్లలో శరీరానికి అవసరమైన కేలరీలు తగినంతగా అందకపోవడం వల్ల పోషకాహార లోపం, బరువు తగ్గడం వంటి సమస్యలు ఏర్పడతాయి. దీని ప్రభావం శరీరం కోలుకునే సామర్థ్యంపైనా పడుతుంది. అందుకే చికిత్స ప్రారంభానికి ముందే శరీరానికి అవసరమైన శక్తి, ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు తగిన మోతాదులో అందేలా చూసుకోవడం ముఖ్యం. కూరగాయలు, పండ్లు, సంపూర్ణ ధాన్యాలు, పప్పులు, గింజలు, విత్తనాలతో కూడిన సమతుల్య ఆహారంతో పాటు పాలు, గుడ్లు, చేపలు, చికెన్ లేదా మొక్కల ఆధారిత ఆహారాల నుంచి తగినంత ప్రోటీన్ తీసుకోవడం మొత్తం ఆరోగ్యానికి, శరీర శ్రేయస్సుకు తోడ్పడుతుంది. శరీర బరువును ఆరోగ్యకరమైన స్థాయిలో ఉంచుకోవడం, ఇప్పటికే ఉన్న పోషకాహార సంబంధిత సమస్యలను పరిష్కరించుకోవడం కూడా ముఖ్యమే. ఇప్పటికే బరువు తగ్గడం, ఆకలి తగ్గడం లేదా ఆహారం తీసుకోవడంలో ఇబ్బంది ఎదురవుతున్నవారు ముందుగానే డైటిషియన్‌ను సంప్రదించడం ప్రయోజనకరంగా ఉంటుంది. వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా ఇచ్చే ఆహార సూచనలు పోషకాహార లోపాన్ని నివారించడంలో, చికిత్స తీవ్రత పెరగకముందే శరీరానికి అవసరమైన పోషకాలను అందించడంలో సహాయపడతాయి. శస్త్రచికిత్స, కీమోథెరపీ, రేడియోథెరపీ వంటి క్యాన్సర్ చికిత్సలు తీసుకునే సమయంలో పోషకాహారం మరింత కీలకంగా మారుతుంది. ఈ చికిత్సలు ఆహారం తీసుకునే విధానాన్ని, శరీరం పోషకాలను గ్రహించే సామర్థ్యాన్ని లేదా ఆహారానికి శరీరం స్పందించే తీరును ప్రభావితం చేస్తాయి. చికిత్సను బట్టి వ్యక్తికి వ్యక్తికి సమస్యలు మారుతాయి. వికారం, వాంతులు, నోటిలో పుండ్లు, రుచిలో మార్పులు, మలబద్ధకం, విరేచనాలు, ఆకలి తగ్గడం వంటి సమస్యలు చాలామందిని ఇబ్బంది పెడతాయి. క్యాన్సర్ ఉన్న ప్రతి ఒక్కరికీ సరిపోయే ఒకే రకమైన ప్రత్యేకమైన క్యాన్సర్ డైట్ ఉండదు. వ్యక్తి ఆరోగ్య పరిస్థితి, తీసుకుంటున్న చికిత్స, ఎదురవుతున్న దుష్ప్రభావాలను బట్టి ఆహారాన్ని మార్చుకోవాల్సి ఉంటుంది. ఆకలి తక్కువగా ఉన్నప్పుడు ఒకేసారి ఎక్కువగా తినడం కంటే తక్కువ పరిమాణంలో తరచూ భోజనం చేయడం సులభంగా ఉంటుంది. ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారం కండరాల బలాన్ని కాపాడుకోవడంలో సహాయపడుతుంది. వైద్యపరంగా ద్రవాల పరిమితి సూచించనంతవరకు తగినంత నీరు, ఇతర ద్రవాలు తీసుకోవడం కూడా అవసరం. ఆహారం తీసుకోవడం కష్టంగా మారిన సందర్భాల్లో పోషకాలు అధికంగా ఉండే ఆహారాలు, అదనపు పోషకాలు కలిగిన భోజనం లేదా వైద్యులు సూచించే పోషకాహార సప్లిమెంట్లు శరీరానికి అవసరమైన శక్తి, ప్రోటీన్ అందించడంలో సహాయపడతాయి. అయితే వైద్య నిపుణుల సూచన లేకుండా కఠినమైన డైట్‌లు లేదా పరీక్షించని సప్లిమెంట్లను తీసుకోవడం సరికాదు. కొన్ని సప్లిమెంట్లు లేదా ప్రత్యేక ఆహారాలు చికిత్సపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉండటంతో పాటు, శరీరంలో కొన్ని పోషకాల లోపానికి కూడా కారణం అవుతాయి.



## బరువు తగ్గాలని చెప్పి అన్నం పూర్తిగా మానేస్తున్నారా.. అలా చేయాల్సిన పనిలేదు..

బరువు తగ్గాలని ప్రయత్నించేవారు ముందుగా అన్నం, రాజ్మా–చావల్ వంటి ఇంటి వంటకాలను తమ ఆహారం నుంచి తొలగించాలని అనుకుంటారు. అయితే బరువు తగ్గడంలో అసలు కీలకమైన విషయం ఏం తింటున్నామన్నదే కాకుండా, ఒక ప్లేట్‌లో ఏ ఆహారాన్ని ఎంత మోతాదులో తీసుకుంటున్నామన్నదే. సరైన పరిమాణంలో ప్రోటీన్, కూరగాయలు, పీచు పదార్థాలు ఉండేలా ప్లేట్‌ను సమతుల్యంగా మార్చుకుంటే, ఇష్టమైన ఇంటి భోజనాన్ని కొనసాగిస్తూనే బరువు తగ్గే ప్రయత్నం చేయవచ్చు. అన్నం ఎక్కువగా, కూరగాయలు లేదా ఇతర పోషక పదార్థాలు తక్కువగా ఉండే భోజనం త్వరగా ఎక్కువ కేలరీలను అందిస్తుంది. అలాగే కడుపు నిండిన అనుభూతి ఎక్కువసేపు ఉండదు. దీనికి బదులుగా అన్నం పరిమాణాన్ని తగ్గించి, ప్రోటీన్, కూరగాయలు, సలాడ్, పెరుగు వంటి వాటిని పెంచడం ద్వారా అదే భోజనాన్ని మరింత సంతృప్తికరంగా మార్చుకోవచ్చ నిపుణులు చెబుతున్నారు. ఉదాహరణకు, బరువు పెరగడానికి దారితీసే ప్లేట్‌లో 2 కప్పులు అంటే సుమారు 500 మిల్లీలీటర్ల అన్నంతోపాటు కేవలం ఒక చిన్న కటోరి (100 మిల్లీలీటర్లు) రాజ్మా, కొద్దిగా సలాడ్ ఉంటుంది. ఈ ప్లేట్‌లో ఎక్కువ భాగం పిండి పదార్థాలే ఉంటాయి. ఇవి త్వరగా జీర్ణమవడం వల్ల కొద్దిసేపటికే మళ్లీ ఆకలి వేస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అదే భోజనాన్ని బరువు తగ్గడానికి అనుకూలంగా మార్చాలంటే అన్నం పరిమాణాన్ని ఒక కటోరి (100 మిల్లీలీటర్లకు) తగ్గించాలి. అదే సమయంలో ప్రోటీన్‌ను పెంచేందుకు ఒక పెద్ద బౌల్ (200 మిల్లీలీటర్లు) మందమైన రాజ్మాను తీసుకోవాలి. దీనికి తోడు ఒక కటోరి పెరుగు, ఒక కటోరి సొరకాయ కూర, పెద్ద మొత్తంలో కచుంబర్ సలాడ్‌ను ప్లేట్‌లో చేర్చాలి. ఇలా ప్లేట్‌లోని ఆహార నిష్పత్తులను మార్చడం వల్ల అన్నం పూర్తిగా మానేయాల్సిన అవసరం లేకుండానే భోజనంలో కూరగాయలు, పీచు పదార్థాలు, ప్రోటీన్ పరిమాణాన్ని పెంచుకోవచ్చు. అదే సమయంలో మొత్తం కేలరీల తీసుకోవడం తగ్గించడంతోపాటు, తక్కువ ఆహారంతో కాకుండా ఎక్కువ పరిమాణంలో సంతృప్తికరమైన ఆహారం తీసుకునే అవకాశం ఉంటుంది. చాలామంది బరువు తగ్గలేకపోవడానికి ఇంట్లో తయారుచేసే భారతీయ వంటకాలనే కారణంగా భావిస్తుంటారు. కానీ సమస్య ఇంటి భోజనంలో కంటే, ప్లేట్‌ను ఏ విధంగా నింపుతున్నామన్నదానిలో ఎక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి ఇష్టమైన ఆహారాన్ని పూర్తిగా వదిలేయడం కంటే, అన్నం వంటి కార్బొహైడ్రేట్ల పరిమాణాన్ని నియంత్రించి, ప్రోటీన్, కూరగాయలు, సలాడ్, పెరుగు వంటి వాటికి ఎక్కువ స్థానం ఇవ్వడం ద్వారా భోజనాన్ని సమతుల్యంగా మార్చుకోవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు.



## వీటిని మాయిశ్చరైజర్లుగానూ..!

చర్మం పొడిబారినప్పుడు మాయిశ్చరైజర్లు వాడడం మామూలే. అయితే దీనికోసం ఎప్పుడూ బయట ఉత్పత్తులే వాడాల్సిన అవసరం లేదంటున్నారు నిపుణులు. ఇంట్లో లభించే కొన్ని సహజసిద్ధమైన పదార్థాలను కూడా మాయిశ్చరైజర్లుగా వాడుకోవచ్చని సూచిస్తున్నారు. మజ్జిగ, పెరుగు.. వంటి పులియబెట్టిన పదార్థాల్లో ల్యాక్టికామ్లం ఉంటుంది. దీనిలో చర్మానికి తేమనందించే గుణాలున్నాయని ఓ అధ్యయనంలో తేలింది. అందుకే వీటిని ఫేస్‌మాస్కుల్లో భాగం చేసుకోవడం వల్ల చక్కటి ఫలితాలు పొందచ్చంటున్నారు నిపుణులు.

రోజ్‌వాటర్‌లో చర్మానికి తేమనందించే గుణాలు ఉంటాయట! ఈ నీటిని స్ప్రే బాటిల్‌లో నింపి.. నిర్ణీత వ్యవధుల్లో చర్మం లేదా ముఖంపై స్ప్రే చేసుకుంటే తాజాగా ఉండచ్చంటున్నారు నిపుణులు. అధిక నీటి శాతం ఉండే కీరాదోస చర్మానికి తేమనందించడంలో సహకరిస్తుంది. ఇందుకోసం దీన్ని తినడమే కాదు.. దీంతో ప్యాక్స్ తయారుచేసుకొని కూడా ఉపయోగించచ్చు.. లేదంటే కీరా స్లైసుల్ని కనురెప్పలపై, ముఖమంతా పరచుకొని కాసేపు సేదదీరితే చక్కటి ఫలితం ఉంటుందట.

బాగా పండిన అరటిపండ్లను పడేయడం కంటే.. వాటిని పేస్ట్‌లా చేసుకొని చర్మంపై అప్లై చేసుకుంటే చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు. పొడి చర్మం ఉన్నవారు తేనెతో చర్మాన్ని మర్దన చేసుకొని పావుగంట తర్వాత గోరువెచ్చటి నీటితో స్నానం చేయాలి. ఇలా తరచూ చేయడం వల్ల సమస్య తగ్గుతుందని చెబుతున్నారు నిపుణులు. ఇవన్నీ సహజసిద్ధమైన పదార్థాలే అయినప్పటికీ చర్మతత్వాలను బట్టి కొంతమందికి కొన్ని పడకపోవచ్చు. కాబట్టి వాడే ముందు ఓసారి ప్యాచ్ టెస్ట్ చేసుకోవడం మర్చిపోకూడదని సూచిస్తున్నారు నిపుణులు.



## ఐబీడీ వేధిస్తుందా?

టీనేజ్‌లోకి అడుగుపెడుతున్న సమయంలో ఎంతోమందిని వేధించే సమస్య ఇన్‌ఫ్లమేటరీ బౌల్ డిసీజ్ (IBD). ఇది కేవలం జీర్ణవ్యవస్థకు సంబంధించిన తాతాలిక అనారోగ్యం మాత్రమే కాదు. జీవిత గమనాన్ని, భవిష్యత్తును ప్రభావితం చేసే దీర్ఘకాలిక సమస్య. శరీర రోగ నిరోధక వ్యవస్థ అసహజంగా స్పందించి జీర్ణవ్యవస్థలో నిరంతర మంట, వాపు కలిగించినప్పుడు ఐబీడీ వస్తుంది. చిన్నపిల్లలు, టీనేజర్లలో ఐబీడీని సకాలంలో గుర్తించకపోతే వారి శారీరక వికాసం దెబ్బతింటుంది. జీర్ణవ్యవస్థలో నిరంతరం వాపు ఉండటం వల్ల తిన్న ఆహారంలోని పోషకాలు శరీరానికి అందవు. ఫలితంగా బరువు పెరగడం కష్టమవుతుంది. ప్రారంభ దశలోనే వ్యాధిని గుర్తించి సరైన చికిత్స అందిస్తే శారీరక పెరుగుదల, ఆరోగ్య సమతుల్యత దెబ్బతినకుండా కాపాడవచ్చు. వయసుకు తగ్గ శరీర నిర్మాణం, సత్తువ లేకపోవడం, తరచూ విసర్జనకు వెళ్లాల్సి రావడంతో బాధితులు నలుగురిలోకి వెళ్లడానికి వెనుకాడతారు. ఇతరులు ఏమనుకుంటారోననే భయపడుతుంటారు. ఫలితంగా మానసిక ఆందోళన, డిప్రెషన్‌కు గురయ్యే అవకాశముంది. ఈ సమయంలో కుటుంబ సభ్యులు, స్నేహితుల నుంచి లభించే మద్దతు చాలా అవసరం. బయటికి వెళ్లేముందు వాష్‌రూమ్‌లు ఎకడ ఉన్నాయో తెలుసుకోవాలి. పాఠశాలలు లేదా పనిచేసే చోట ముందే తమ ఆరోగ్య పరిస్థితిని వివరించి వెసులుబాట్లు కోరడం అవసరం. నమ్మకమైన స్నేహితులు, ఉపాధ్యాయులు, సహోద్యోగులతో పరిస్థితిని పంచుకోవడం వల్ల అపోహలు తొలిగిపోతాయి. సరైన వైద్యం, జీవనశైలి మార్పులతో సాధారణ, ప్రశాంతమైన జీవితాన్ని గడపవచ్చు.



## కొలెస్ట్రాల్‌ను తగ్గించే మెడిసిన్..

గుండె సంబంధిత వ్యాధులు ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా భారత్‌లో, ప్రధాన ఆరోగ్య సమస్యల్లో ఒకటిగా మారాయి. గుండెపోటు, స్ట్రోక్, హార్ట్ ఫెయిల్యూర్, కొరోనరీ ఆర్టరీ వ్యాధులు వంటి సమస్యల కారణంగా అనేక మంది చిన్న వయసులోనే ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా వెలువడిన ఓ అధ్యయనం వృద్ధుల్లో కొలెస్ట్రాల్ తగ్గించే మందులు గుండెపోటు ముప్పును గణనీయంగా తగ్గిస్తాయని సూచించింది. ముఖ్యంగా అటోర్వాస్టాటిన్ అనే మందును ఉపయోగించిన వారిలో గుండెపోటు వచ్చే ప్రమాదం దాదాపు 30 శాతం తక్కువగా ఉన్నట్లు అధ్యయనంలో గుర్తించారు. వృద్ధుల్లో గుండె సంబంధిత సమస్యల ప్రమాదం పెరగడానికి చెడు కొలెస్ట్రాల్ ఎక్కువ కాలం శరీరంలో ఉండటం, అధిక రక్తపోటు, మధుమేహం, ఊబకాయం, శరీరంలో దీర్ఘకాలిక వాపు, రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోవడం, శారీరక శ్రమ లేకపోవడం వంటి అనేక కారణాలు ఉంటాయి. వయసు పెరిగే కొద్దీ ఈ ప్రమాదాలు మరింత పెరుగుతాయి. అందువల్ల ముందుగానే ప్రమాదాన్ని గుర్తించి తగిన నివారణ చర్యలు తీసుకోవడం కీలకంగా మారుతుంది. తాజా అధ్యయనంలో ఆస్ట్రేలియాకు చెందిన 9,971 మంది పాల్గొన్నారు. వీరికి గుండెపోటు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉండటంతో ప్రతిరోజూ 40 మిల్లీగ్రాముల అటోర్వాస్టాటిన్ లేదా ప్లేసిబో మందును అందించారు. దాదాపు 5.9 సంవత్సరాల పాటు వీరిని పరిశీలించారు. కొలెస్ట్రాల్ తగ్గించే మందు తీసుకున్నవారిలో గుండెపోటు వచ్చే ప్రమాదం సుమారు 30 శాతం తగ్గినట్లు పరిశోధకులు గుర్తించారు. ఈ అధ్యయనంలో పాల్గొన్న వారిలో సుమారు 52 శాతం మంది మహిళలు కూడా ఉన్నారు.ఈ అధ్యయనంలో నివారించగలిగిన ప్రధాన గుండె సంబంధిత సమస్యల్లో గుండెపోటు, స్ట్రోక్, గుండె సంబంధిత మరణాలు, గుండె వ్యాధి కారణంగా ఆసుపత్రిలో చేరాల్సిన పరిస్థితులు ఉన్నాయి. గుండె, కాలేయం, కండరాల ఆరోగ్యం, అలాగే మధుమేహం వంటి అంశాలు కూడా గుండె సంబంధిత సమస్యలకు గురయ్యే ప్రమాదాన్ని ప్రభావితం చేస్తాయి. ప్రపంచవ్యాప్తంగా గుండె జబ్బుల కారణంగా సంభవించే మరణాల్లో దాదాపు ఐదో వంతు భారత్‌కు సంబంధించినవే కావడంతో, గుండె జబ్బులను ముందుగానే నివారించేందుకు చర్యలు తీసుకోవడం అత్యంత అవసరం. గుండె ఆరోగ్యానికి కొలెస్ట్రాల్ స్థాయిలు కీలకమైనవి. మంచి కొలెస్ట్రాల్‌గా పిలిచే హెచ్‌డీఎల్ గుండెకు రక్షణ కల్పించడంలో సహాయపడుతుంది. మరోవైపు చెడు కొలెస్ట్రాల్ లేదా ఎల్‌డీఎల్ ఎక్కువైతే రక్తనాళాల గోడల్లో కొవ్వు పేరుకుపోయి ప్లాక్ ఏర్పడే అవకాశం పెరుగుతుంది. దీంతో రక్తప్రసరణకు ఆటంకం ఏర్పడి గుండెతోపాటు మెదడుపై కూడా తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉంటుంది. అటోర్వాస్టాటిన్ వంటి కొలెస్ట్రాల్ తగ్గించే మందులు రక్తంలోని ఎల్‌డీఎల్ కొలెస్ట్రాల్‌ను తగ్గించడమే కాకుండా రక్తనాళాల్లో ఏర్పడిన ప్లాక్‌ను స్థిరంగా ఉంచడంలో, శరీరంలోని వాపును తగ్గించడంలో, రక్తనాళాల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. దీంతో గుండెపోటు, స్ట్రోక్ వంటి ప్రధాన గుండె సంబంధిత సమస్యల ప్రమాదం తగ్గే అవకాశం ఉంటుంది. స్టాటిన్స్ అనే కొలెస్ట్రాల్ తగ్గించే మందులు ముఖ్యంగా గుండె సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉన్నవారికి ప్రయోజనం కలిగిస్తాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి. అయితే వీటిని వైద్యుల సూచన మేరకు మాత్రమే తీసుకోవాలి. సరైన మోతాదులో ఉపయోగించినప్పుడు గుండెపోటుతోపాటు స్ట్రోక్, గుండె సంబంధిత మరణాల ప్రమాదాన్ని కూడా తగ్గించడంలో ఇవి సహాయపడతాయి. ఈ అధ్యయన ఫలితాలు వృద్ధులకు ప్రత్యేకంగా ప్రాధాన్యత కలిగివున్నాయి. 65ఏళ్లు దాటిన తర్వాత గుండెసంబంధిత సమస్యల ప్రమాదం పెరిగే అవకాశంఉంటుంది. భారత్‌లో దాదాపు 16 నుంచి 17 కోట్లమంది వృద్ధులవర్గంలోకి వస్తున్నందున, ఈ వయసు వారికి గుండె ఆరోగ్యాన్ని కాపాడే నివారణ చర్యలు మరింత అవసరమవుతున్నాయి. ఇప్పటికే అధిక కొలెస్ట్రాల్, రక్తపోటు, మధుమేహం లేదా ఇతర గుండె సంబంధిత ప్రమాద కారకాలు ఉన్న కొందరి కి వైద్యులు ముందస్తు రక్షణ చర్యగా మందులను సూచించే అవకాశం ఉంది.



## వెజ్, నాన్ వెజ్ ఆహారాల్లో ఉండే ఐరన్ భిన్నంగా ఉంటుందని తెలుసా..?

శరీరంలో హిమోగ్లోబిన్ తయారవ్వడానికి ఐరన్ ఎంతో అవసరమైన పోషకం. శరీరానికి తగినంత ఐరన్ అందకపోయినా, అందిన ఐరన్ సరిగ్గా శోషించకపోయినా ఐరన్ లోపం, రక్తహీనత వంటి సమస్యలు ఏర్పడతాయి. దీంతో తరచూ అలసట, నీరసం, తల తిరగడం, శారీరక శ్రమ చేసినప్పుడు త్వరగా అలసిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. తక్కువ ఖర్చుతో ఐరన్ అందించే ఆహారాల కోసం చూస్తున్నవారికి మునగ ఆకులు, మసూర్ పప్పు వంటి వాటిని ఆహారంలో చేర్చుకోవాలి. అయితే ఐరన్ అధికంగా ఉన్న ఆహారం తీసుకోవడం మాత్రమే సరిపోదు. అందులోని ఐరన్‌ను శరీరం ఎంతమేర శోషించుకుంటుందనేది కూడా ముఖ్యమే. మొక్కల ఆధారిత ఆహారాల్లో ప్రధానంగా నాన్–హీమ్ ఐరన్ ఉంటుంది. ఇది మాంసాహార ఆహారాల్లో లభించే హీమ్ ఐరన్‌తో పోలిస్తే శరీరంలో తక్కువగా శోషణకు గురవుతుంది. అందుకే కేవలం ఐరన్ ఎక్కువగా ఉన్న ఆహారాన్ని ఎక్కువ మోతాదులో తీసుకోవడం వల్ల రక్తంలో ఐరన్ స్థాయిలు తప్పనిసరిగా పెరుగుతాయని చెప్పలేమని నిపుణులు చెబుతున్నారు. మునగ ఆకులు, మసూర్ పప్పు వంటి చవకైన ఆహారాలు ఐరన్‌ను అందించగలిగినా, వాటిని సరైన ఆహారాలతో కలిపి తీసుకోవడం ద్వారా శరీరానికి మరింత ప్రయోజనం కలిగే అవకాశం ఉంటుంది. నాన్–హీమ్ ఐరన్ శోషణను మెరుగుపరచడానికి విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాలను ఐరన్ ఉన్న పదార్థాలతో కలిపి తీసుకోవడం సులభమైన మార్గాల్లో ఒకటి. నిమ్మకాయ, ఉసిరికాయ, జామపండు, నారింజ, టమాటా వంటి వాటిలో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. ఉదాహరణకు మసూర్ పప్పు లేదా మునగ ఆకులతో చేసిన వంటకంలో కొద్దిగా నిమ్మరసం కలపడం, లేదా ఆహారంతో పాటు విటమిన్ సి అధికంగా ఉండే పండ్లను తీసుకోవడం ద్వారా ఐరన్ శోషణకు సహాయపడతాయి. అయితే ఐరన్ అధికంగా ఉండే భోజనంతోపాటు టీ లేదా కాఫీ తీసుకోవడం మాత్రం తగ్గించాలి. టీ, కాఫీలో ఉండే కొన్ని సమ్మేళనాలు ముఖ్యంగా మొక్కల నుంచి లభించే నాన్–హీమ్ ఐరన్ శోషణకు ఆటంకం కలిగిస్తాయి. కాబట్టి ఐరన్ ఉన్న ప్రధాన భోజనానికి దగ్గరగా టీ, కాఫీ తాగకుండా ఉండటం మంచిది. రక్తకణాల ఆరోగ్యానికి ఐరన్ ఒక్కటే సరిపోదు. శరీరానికి తగినంత ప్రోటీన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బి12తో పాటు ఇతర ముఖ్యమైన పోషకాలు కూడా అవసరం. ముఖ్యంగా ఎర్ర రక్తకణాల తయారీ, వాటి పనితీరు సక్రమంగా ఉండేందుకు వివిధ రకాల పోషకాలు అవసరమవుతాయి. అందువల్ల పప్పులు, కూరగాయలు, పండ్లు, సంపూర్ణ ధాన్యాలు, పాలు లేదా ఇతర అనుకూలమైన ప్రోటీన్ వనరులతో కూడిన సమతుల్య ఆహారం తీసుకోవడం ముఖ్యం. మునగ ఆకులు, మసూర్ పప్పు వంటి ఆహారాలు ఆరోగ్యకరమైన ఆహారంలో భాగంగా ఐరన్‌ను అందించడంలో సహాయపడతాయి. అయితే ఇప్పటికే రక్తహీనత ఉన్నవారు వీటినే చికిత్సగా భావించకూడదు. ఐరన్ లోపానికి ఆహారంలో ఐరన్ తక్కువగా ఉండటం ఒక్కటే కారణం కాదు. శరీరం ఐరన్‌ను సరిగ్గా శోషించుకోకపోవడం లేదా ఎక్కడైనా రక్తస్రావం జరగడం వంటి ఇతర కారణాల వల్ల కూడా ఐరన్ లోపం ఏర్పడుతుంది. ఐరన్ లోపం పదేపదే రావడం లేదా కారణం తెలియకుండా కొనసాగడం కనిపిస్తే జీర్ణవ్యవస్థకు సంబంధించిన సమస్యలను కూడా పరిశీలించాల్సి ఉంటుంది. గ్యాస్ట్రైటిస్, సీలియాక్ వ్యాధి, ఇన్‌ఫ్లమేటరీ బవెల్ డిసీజ్, పెప్టిక్ అల్సర్ లేదా జీర్ణవ్యవస్థలో దీర్ఘకాలిక రక్తస్రావం వంటి సమస్యలు ఐరన్ లోపానికి కారణమయ్యే అవకాశం ఉంటుంది. అందువల్ల రక్తంలో ఐరన్ స్థాయిలు తరచూ తగ్గుతున్నప్పుడు కేవలం ఐరన్ ఉన్న ఆహారం తినడం మీదే ఆధారపడకుండా అసలు కారణాన్ని గుర్తించడం అవసరం. ఆహారం శరీరానికి అవసరమైన పోషకాలను అందించి రక్తహీనత నుంచి కోలుకునే ప్రక్రియకు సహాయపడుతుంది. అయితే తీవ్రమైన లేదా ఇప్పటికే నిర్ధారణ అయిన రక్తహీనత ఉన్నప్పుడు ఆహారంలో మార్పులు చేయడం మాత్రమే సరిపోదు. హిమోగ్లోబిన్ లేదా ఫెరిటిన్ స్థాయిలు గణనీయంగా తగ్గిన సందర్భాల్లో ఐరన్ సప్లిమెంట్లు అవసరమయ్యే అవకాశం ఉంది. రక్త పరీక్షల ఫలితాలు, ఐరన్ లోపం తీవ్రత, దానికి కారణం, వ్యక్తి మొత్తం ఆరోగ్య పరిస్థితిని బట్టి చికిత్స నిర్ణయించాలి. అందువల్ల వైద్యుల సలహా లేకుండా ఐరన్ సప్లిమెంట్లను స్వయంగా తీసుకోవడం మంచిది కాదు. ఆహారం ద్వారా ఐరన్‌ను మెరుగ్గా పొందాలనుకునేవారు మునగ ఆకులు, మసూర్ పప్పు వంటి పదార్థాలకు నిమ్మకాయ లేదా టమాటాను జోడించాలి. భోజనంలో ఉసిరికాయ, జామపండు లేదా నారింజ వంటి విటమిన్ సి ఉన్న పండ్లను చేర్చుకోవచ్చు.



## హీరో మోటార్స్ ₹1000 కోట్ల ఐపీఓ..

ఆటో విడిభాగాల తయారీ సంస్థ హీరో మోటార్స్ లిమిటెడ్ ఐపీఓకు సిద్ధమైంది. రూ.1000 కోట్ల నిధుల సమీకరణే లక్ష్యంగా పబ్లిక్ ఇష్యూకు వస్తోంది. సెప్టెంబర్ 16న సబ్‌స్క్రిప్షన్ మొదలై.. సెప్టెంబర్ 18న ముగియనుంది. ఒక్కో షేరు ధర రూ.79–84గా కంపెనీ నిర్ణయించింది. ఐపీఓలో భాగంగా రూ.600 కోట్లు తాజా షేర్లు, రూ.400 కోట్లు ఆఫర్ ఫర్ సేల్ రూపంలో విక్రయిస్తున్నారు. ఐపీఓ నిధులను రుణాల చెల్లింపునకు, కంపెనీ కార్యకలాపాలకు వినియోగించనుంది. కంపెనీ షేర్లు సెప్టెంబర్ 23న స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్టింగ్ అయ్యే అవకాశం ఉంది. హీరో మోటార్స్ అతిపెద్ద ఆటోమెటివ్ టెక్నాలజీ కంపెనీ. ఇది అమెరికా, యూరప్, భారత్ వంటి దేశాల్లోని గ్లోబల్ వాహన తయారీ సంస్థలకు పవర్‌ట్రెయిన్ సొల్యూషన్స్‌ను రూపొందించి సరఫరా చేస్తుంది.




# స్వల్ప లాభాల్లో ముగిసిన సూచీలు



సెన్సెక్స్ ఉదయం 74,742.54 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 74,764.23) స్వల్ప నష్టాల్లో ఆరంభమై.. ఆ తర్వాత కాస్త కోలుకుంది. రోజంతా లాభనష్టాల మధ్య ఊగిసలాడింది. ఇంట్రాడేలో 74,598.47– 74,910.96 మధ్య చలించింది. చివరికి 138.36 పాయింట్ల లాభంతో 74,902.59 వద్ద ముగిసింది. నిఫ్టీ 46.30 పాయింట్ల పెరిగి 23,477.80 వద్ద స్థిరపడింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 95.44గా ఉంది. సెన్సెక్స్30లో పవర్‌గ్రిడ్, యాక్సిస్‌బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎన్‌టీపీసీ, టెక్‌మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. హెచ్‌సీఎల్, టాటాస్టీల్, ట్రెంట్, ఐటీసీ, అదానీ పోర్ట్స్, బీఈఎల్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ ధర 102.20 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ఔన్సు ధర 4,392.85 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు స్వల్ప లాభాల్లో ముగిశాయి. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా చమురు ధరలు 102 డాలర్ల వద్ద కొనసాగుతున్నప్పటికీ.. బ్యాంక్ షేర్లలో కొనుగోళ్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. దీంతో మూడు రోజుల వరుస నష్టాలకు బ్రేక్ పడింది.

# పాత ఐఫోన్‌ల ధరలు పెరిగాయ్..

స్మార్ట్‌ఫోన్ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూసిన యాపిల్ కొత్త ఫోన్లు వచ్చేశాయి. ఐఫోన్ 18 శ్రేణితో పాటు తొలి ఫోల్డబుల్ ఫోన్ 'ఐఫోన్ డ్యూయో'ను కంపెనీ విడుదల చేసింది. అయితే, అందరూ ఊహించినట్లుగానే వీటి రాకతో పాత ఐఫోన్‌ల ధరలనూ



యాపిల్ పెంచేసింది. దీంతో భారత్‌లో ఐఫోన్ 17 ధర 20శాతం మేర పెరిగింది. ఇక, యాపిల్ ఎయిర్ ధర ఏకంగా రూ.65వేలు పెరగడం గమనార్హం. సాధారణంగా యాపిల్ కొత్త ఉత్పత్తులు విడుదల చేసిన తర్వాత పాత ఐఫోన్ల ధరలను తగ్గిస్తుంది. గతంలో ఇదే విధానాన్ని అనుసరించింది. కానీ, ఈసారి మాత్రం అందుకు భిన్నంగా పాత ఐఫోన్ల ధరలను పెంచడం చర్చనీయాంశమైంది. మెమొరీ చిప్‌లు, ర్యామ్‌ల కొరత, ఏఐ డిమాండ్ వంటి కారణాలతో యాపిల్ వ్యయాలు పెరిగాయి. ఈ నేపథ్యంలో ఏడాది ఆరంభంలో మ్యాక్‌బుక్‌లు, ఐప్యాడ్‌ల ధరలను కంపెనీ పెంచేసింది. ఇప్పుడు ఐఫోన్ల పెంపునకు కూడా అదే కారణమని మార్కెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. పెంచిన ధరలు ఇలా ఉన్నాయి.

ఐఫోన్ 17

256 జీబీ స్టోరేజీ వేరియంట్ ధర గతంలో రూ.82,900 ఉండగా.. ఇప్పుడు దాన్ని రూ.99,900కు పెంచింది. అంటే రూ.17వేలు పెరిగింది. 512 జీబీ వేరియంట్ ధర రూ.1,02,900 నుంచి రూ.1,24,900కు చేరింది.

ఐఫోన్ 18 ఫోన్లు వచ్చేశాయ్

ఐఫోన్ ఎయిర్

256 జీబీ వేరియంట్ ధర ఇప్పటివరకు రూ.1,19,900 ఉండగా.. దాన్ని రూ.1,49,900కు పెంచింది.

512 జీబీ వేరియంట్ ధర రూ.1,39,900 నుంచి 1,74,900కు చేరింది.

ఇక, 1టీబీ వేరియంట్ ధర అయితే ఏకంగా రూ.65వేలు పెరిగింది. గతంలో ఈ మోడల్ ధర రూ.1,59,900 ఉండగా.. ఇప్పుడు రూ.2,24,900గా కంపెనీ నిర్ణయించింది.

ఐఫోన్ 17ఈ

256జీబీ వేరియంట్ ధర రూ.64,900 నుంచి రూ.79,900కు పెరిగింది.

512జీబీ వేరియంట్ ధర రూ.84,900 నుంచి రూ.1,04,900కు చేరింది.

# పైలట్లందరికీ డ్రగ్ పరీక్షలు: డీజీసీఏ



అన్ని విమానయాన సంస్థల పైలట్లకు డ్రగ్ పరీక్షలు నిర్వహించాలని డీజీసీఏ (DGCA) ఆదేశించింది. వచ్చే ఏడాది జులై నాటికి ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఎయిర్‌లైన్లకు సూచించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. మరోవైపు, పైలట్ల డ్రగ్ పరీక్షలకు సంబంధించిన కొత్త నిబంధనల ముసాయిదాను సంబంధిత వర్గాలతో చర్చల అనంతరం ఈ నెలాఖరులోగా డీజీసీఏ ఖరారు చేసే అవకాశం ఉందని పౌర విమానయానశాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు తెలిపారు. గత నెలలో థాయ్‌లాండ్ నుంచి దిల్లీకి వస్తున్న ఎయిరిండియా విమానం గాల్లో తీవ్ర కుదుపులకు లోనుకావడంతో 24 మంది ప్రయాణికులు గాయపడిన విషయం తెలిసిందే. అనంతరం పైలట్లు ఇద్దరికీ డ్రగ్ టెస్ట్ నిర్వహించారు. ప్రాథమిక పరీక్షలో పైలట్ –ఇన్–కమాండ్‌కు పాజిటివ్ వచ్చింది. అనంతరం సైకోయాక్టివ్ పరీక్షను నిర్వహించగా.. గంజాయి తీసుకున్నట్లు నిర్ధరణ అయ్యింది. దీంతో ఆ పైలట్‌ను ఎయిరిండియా విధుల నుంచి తొలగించింది. ఈ నేపథ్యంలోనే అన్ని విమానయాన సంస్థల పైలట్లకు డ్రగ్ పరీక్షలు నిర్వహించాలంటూ డీజీసీఏ నుంచి ఆదేశాలు వచ్చినట్లు తెలుస్తోంది. భారత్‌లో వివిధ విమానయాన సంస్థల్లో 12 వేలమందికి పైగా పైలట్లు ఉన్నారు. ప్రస్తుతం పైలట్లకు ర్యాండమ్ పద్ధతిలో డ్రగ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. డీజీసీఏ సివిల్ ఏవియేషన్ రిక్వైర్‌మెంట్స్ ప్రకారం.. ఏటా 10 శాతం మంది పైలట్లు, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్లు తదితరులకు ఈ పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుంది. థాయ్‌లాండ్– దిల్లీ విమాన ఘటన నేపథ్యంలో.. ఎయిరిండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్‌లలోని పైలట్లందరికీ డ్రగ్ టెస్టులు నిర్వహించాలని ఎయిరిండియా గ్రూప్ ఇప్పటికే నిర్ణయించింది.

# యాపిల్ ఫోల్డబుల్ ఫోన్‌పై సెటైర్లు!



యాపిల్ ఈవెంట్ అంటేనే మీమర్లకు పండగ. యాపిల్ తన కొత్త ఐఫోన్ మోడళ్లను లాంచ్ చేయడం.. దానిపై సెటైర్లు వేయడం ఏటా జరిగేదే. ఈ కంపెనీ తమ ఫోన్ల డిజైన్లలో పెద్దగా మార్పులు చేయకపోవడం గురించి నెట్టింట ఎక్కువగా జోకులు పేలుతుంటాయి. ఈ ఏడాది యాపిల్ తొలిసారి లాంచ్ చేసిన ఫోల్డబుల్ ఫోన్ 'ఐఫోన్ డ్యూయో' మీమర్లకు చేతికి చిక్కింది. ఈ ఫోన్ ప్రారంభ ధర దాదాపు రూ.3 లక్షలు ఉండడం చూసి.. 'ఫోన్ బదులు కొత్త కారే కొనుక్కోవచ్చు కదా బ్రో' అంటూ సెటైర్లు వేస్తున్నారు. దీనికి తోడు ఈ ఫోన్ ధర భారత్‌తో పోలిస్తే బ్యాంకాక్‌లో రూ.60వేలు తక్కువకు లభిస్తోంది. దీంతో 'రెండ్రోజులు బ్యాంకాక్ ట్రిప్‌నకు వెళ్లి.. పనిలో పనిగా ఫోల్డబుల్ ఫోన్ కొనుక్కోవడం బెటర్' అంటూ మరికొందరు సలహా ఇస్తున్నారు. బ్యాంకాక్ ప్రయాణానికి ఎంత ఖర్చవుతుందో పోస్ట్ చేస్తున్నారు. అలాంటి మరికొన్ని మీమ్స్ చూసేయండి..

# ఫ్లిప్‌కార్ట్ 'బిగ్ బిలియన్ డేస్' తేదీలు వచ్చేశాయ్!




ఆఫర్ల పండగ కోసం వేచిచూస్తున్న వారికి గుడ్‌న్యూస్. ప్రముఖ ఇ–కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ 'బిగ్ బిలియన్ డేస్ 2026' సేల్ తేదీలను ప్రకటించింది. అక్టోబర్ 9వ తేదీ నుంచి ఈ సేల్ ప్రారంభం కానుంది. అక్టోబర్ 8న ప్లస్ మెంబర్లకు అందుబాటులోకి రానుంది. ఎప్పటివరకు అనేది మాత్రం వెల్లడించలేదు. గతేడాది సెప్టెంబర్ 23న సేల్ నిర్వహించగా.. ఈసారి రెండు వారాల ఆలస్యంగా ప్రారంభం కానుంది. బిగ్ బిలియన్‌డేస్ సేల్‌లో భాగంగా ఐసీఐసీఐ, యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డులపై 10 శాతం డిస్కౌంట్ లభించనుంది. ప్లస్ మెంబర్లకు ఈసారి బ్యాంక్ ఆఫర్ కింద 12 శాతం డిస్కౌంట్ అందిస్తున్నట్లు ఫ్లిప్‌కార్ట్ తన అధికారిక పేజీలో పేర్కొంది. ప్రైస్ క్రాష్, బీబీడీ స్పెషల్, స్టీల్ డీల్, బ్రాండ్ అవర్స్, డబుల్ డిస్కౌంట్, రష్ అవర్స్ పేరుతో వివిధ రకాల సేల్స్ నిర్వహించనున్నట్లు తన మైక్రోసైట్‌లో పేర్కొంది. సేల్ తేదీలు దగ్గర పడ్డాక ఆఫర్ల వివరాలు వెల్లడి కానున్నాయి.




## జూనియర్ హాకీ ఆసియాకప్: పాక్ చిత్తు.. సెమీస్‌లో భారత్



పాకిస్థాన్‌ను టీమ్ఇండియా చిత్తు చేసింది. అదేంటి ఇప్పుడేం మ్యాచ్ అంటారా? జూనియర్ మహిళల హాకీ ఆసియా కప్‌లో భారత జట్టు విజృంభించింది. క్వార్టర్ ఫైనల్స్‌లో 19–0 తేడాతో పాకిస్థాన్‌పై ఘన విజయం సాధించింది. చైనా వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో భారత ప్లేయర్ల ముందు పాక్ ఏమాత్రం నిలవలేకపోయింది. గ్రూప్ స్టేజ్‌లో జపాన్, మలేషియా, దక్షిణ కొరియాను ఓడించిన భారత్.. చైనాతో మ్యాచ్‌ను డ్రా చేసుకుంది. ఇప్పుడు క్వార్టర్స్‌లో పాక్‌పై గెలిచి సెమీస్‌కు దూసుకెళ్లింది. దక్షిణా కొరియా – మలేషియా పోరులో విజేతగా నిలిచే టీమ్‌తో భారత్ సెమీఫైనల్‌లో తలపడనుంది. భారత యువ ప్లేయర్ పూజ ఏడో నిమిషంలోనే గోల్ కొట్టింది. ఆ తర్వాత సానికా మనె మరో రెండు గోల్స్ చేసింది. సగం సమయానికే భారత్ 10–0 లీడ్‌లోకి వెళ్లిపోయింది. మాలిక్ హ్యాట్రిక్‌తో రెండో అర్ధభాగంలోనూ టీమ్ఇండియాదే హవా. పాక్ నుంచి కనీస పోరాటం కూడా లేదు. ఆ జట్టు ఒక్కసారి కూడా గోల్ పోస్టు వైపు రాలేకపోయింది. ఇప్పటికే 2023, 2024 సీజన్లలో ఆసియా కప్‌ను గెలిచిన టీమ్ఇండియా.. హ్యాట్రిక్‌పై గురి పెట్టింది.

# టార్గెట్ అజిత్ అగార్కర్.. రోహిత్ శర్మ 'టీ షర్ట్' వైరల్




భారత స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ మైదానంలో ఎంత సరదాగా ఉంటాడో, గ్రౌండ్ వెలుపల కూడా అంతే చలాకీగా ఉంటాడు. తోటి ఆటగాళ్లు, ఫ్రెండ్స్‌తో జాలీగా ఉంటూ తనదైన స్టైల్‌లో పంచ్‌లు విసురుతుంటాడు. అప్పుడప్పుడు అవి సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో నిలుస్తాయి. తాజాగా రోహిత్ సైలెంట్‌గా వేసిన ఓ కౌంటర్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. టీమ్ఇండియా చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ ను ఉద్దేశించే ఈ కౌంటర్ ఇచ్చాడని నెటిజన్లను చర్చించుకుంటున్నారు. ఇంతకీ అసలు విషయం ఏంటంటే..

సెప్టెంబరు 19 నుంచి బుల్లి తెరపై ప్రసారం కానున్న 'ఫ్యామిలీ ఫుల్ హౌస్ విత్ రోహిత్ శర్మ' అనే ఎంటర్‌టైన్‌మెంట్ షో ద్వారా హోస్ట్‌గా హిట్‌మ్యాన్ కొత్త అవతారం ఎత్తబోతున్నాడు. ఈ షోకు సంబంధించిన ప్రోమో షూటింగ్ సమయంలో రోహిత్ వైట్ కలర్ టీ షర్ట్ ధరించి కెమెరాతో మాట్లాడాడు. ఆ టీ షర్ట్‌పై కమిట్‌మెంట్ లేదా? అని రాసి ఉంది. నోటితో ఏమీ అనకపోయినా ఈ కోట్‌తో చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్‌ను రోహిత్ టార్గెట్ చేశాడని నెట్టింట అభిమానులు చర్చించుకుంటున్నారు. గతేడాది అక్టోబర్‌లో శుభ్‌మన్ గిల్‌ను వన్డే కెప్టెన్‌గా ప్రకటించినప్పుడు రోహిత్, విరాట్ కోహ్లి 2027 ప్రపంచ కప్ ఆడే విషయంలో కమిట్మెంట్‌తో లేరని అజిత్ అగార్కర్ వ్యాఖ్యానించాడు. దానికి ఫిబ్రవరిలోనే రోహిత్ ఓ కౌంటర్ ఇచ్చాడు. దేశం తరఫున ట్రోఫీలు గెలవాలనే కమిట్మెంట్, ఆకలి తమకు పుష్కలంగా ఉన్నాయన్నాడు. ఇప్పుడు డైరెక్ట్‌గా అజిత్ అగార్కర్ ఉపయోగించిన ఆ పదాన్నే టీ షర్ట్‌పై ముద్రించుకుని రోహిత్ మరోసారి వార్తల్లో నిలిచాడు.

# ఆ లీగ్‌ను వదులుకున్న స్టార్ క్రికెటర్



న్యూజిలాండ్ పరిమిత ఓవర్ల క్రికెట్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ కీలక నిర్ణయం తీసుకున్నాడు. వచ్చే బిగ్‌బాష్ లీగ్‌లో ఆడేందుకు వచ్చిన కాంట్రాక్ట్‌ను వద్దని తిరస్కరించాడు. 'నేషన్ ఫస్ట్' అని అంతర్జాతీయ మ్యాచుల కోసం సన్నద్ధమయ్యేందుకు ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. బీబీఎల్‌లో అడిలైడ్ స్ట్రైకర్స్ జట్టు శాంట్నర్‌కు ఆఫర్ ఇచ్చింది. అయితే, భారత్‌తోపాటు ఆస్ట్రేలియాతో సిరీసులు ఉన్న నేపథ్యంలో తాను అందుబాటులో ఉండనని శాంట్నర్ బదులిచ్చాడు. ''మాకు ఇప్పుడు వసంతకాలం. రాబోయే సమ్మర్‌లో భారత జట్టు మాతో సిరీస్‌లను ఆడేందుకు రానుంది. ఆ తర్వాత ఆస్ట్రేలియా పర్యటనకు మేం వెళ్తాం. అంతర్జాతీయ మ్యాచుల కంటే ఏదీ ఎక్కువ కాదు. ఇది మాకు అత్యంత కీలకమైన సమయం. అందులో నేనూ భాగం కావాలని అనుకుంటున్నా. బీబీఎల్ నుంచి వచ్చిన ఆఫర్ బాగుంది. అందులో దాచేందుకు ఏమీ లేదు. కానీ, నేను కివీస్ తరఫున ప్రతి మ్యాచ్‌నూ ఆడాలని అనుకుంటున్నా. అందుకు సన్నద్ధం కావాల్సి ఉంది'' అని శాంట్నర్ తెలిపాడు. మరోవైపు బిగ్‌బాష్, దక్షిణాఫ్రికా టీ20 లీగ్ జరిగే సమయంలోనే న్యూజిలాండ్ వేదికగా సూపర్ స్మాష్ టీ20 లీగ్ కూడా ఉంటుంది. కివీస్‌కు చెందిన కాంట్రాక్ట్ ప్లేయర్లలో పలువురు అందుబాటులో ఉండే అవకాశం ఉంది. న్యూజిలాండ్‌తో భారత్ మూడు ఫార్మాట్లలోనూ మ్యాచులను ఆడేందుకు అక్టోబర్‌లో పర్యటించనుంది.

# దులీప్ ట్రోఫీ విజేతగా ఈస్ట్ జోన్.. ఇషాన్, వైభవ్ సూర్యవంశీ డ్యాన్స్



దులీప్ ట్రోఫీ 2026ని ఈస్ట్ జోన్ సొంతం చేసుకుంది. చెపాక్ స్టేడియం వేదికగా సౌత్ జోన్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్ డ్రాగా ముగిసింది. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో ఈస్ట్ జోన్ విజేతగా అవతరించింది. 13 ఏళ్ల తర్వాత ఆ జట్టు ఈ టైటిల్‌ను నెగ్గడం విశేషం. తొలి ఇన్నింగ్స్‌లో ఈస్ట్ జోన్ 708 పరుగులు చేయగా, సౌత్ జోన్ 336 పరుగులకే ఆలౌట్ అయింది. ఈస్ట్ జోన్‌కు ఫాలో ఆన్ ఇవ్వకుండా రెండో ఇన్నింగ్స్ కొనసాగించింది. 212/5తో ఐదో రోజు, గురువారం ఆటను ఆరంభించిన ఇషాన్ కిషన్ టీమ్.. 388/7 పరుగులు చేసింది. 26 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో గురువారం బ్యాటింగ్ కొనసాగించిన కొనైన్ ఖురేషి (116★) శతకం సాధించాడు. మ్యాచ్‌లో ఫలితం అవకాశం లేకపోవడంతో డ్రాగా ముగిసినట్లు ప్రకటించారు. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో ఈస్ట్ జోన్ టైటిల్‌ను చేజిక్కించుకుంది. మ్యాచ్ ముగిసిన అనంతరం ఇషాన్ కిషన్, వైభవ్ సూర్యవంశీ (Vaibhav Suryavanshi) మైదానంలో డ్యాన్స్ చేస్తూ సంబరాలు చేసుకున్నారు. సౌత్ జోన్ కెప్టెన్ తిలక్ వర్మ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచాడు.

# కొత్త కోచ్ కోసం సీఎస్‌కే వేట.. ధోని రెండు కండీషన్లు?

సుదీర్ఘకాలంగా చెన్నై సూపర్ కింగ్స్‌కు (CSK) ప్రధాన కోచ్‌గా సేవలు అందించిన స్టీఫెన్ ఫ్లెమింగ్ వైదొలిగి దాదాపు రెండు నెలలైంది. ఇంకా కొత్త కోచ్ ఎవరనేదానిపై సీఎస్‌కే ప్రకటన చేయలేదు. ఫలానా వ్యక్తి అంటూ పలువురి పేర్లు చర్చలోకి వస్తున్నాయి తప్పితే అధికారికంగా మాత్రం వెల్లడికాలేదు. వచ్చే



వారంలోనే సీఎస్‌కే ఓ నిర్ణయానికి రానుందని ఐపీఎల్ వర్గాలు పేర్కొన్నాయి. ఈ క్రమంలో ఎంఎస్ ధోని మేనేజ్‌మెంట్ ముందు రెండు కండీషన్లు పెట్టినట్లు సమాచారం.

ఒకటి: ప్రధాన కోచ్‌గా రాబోయే వ్యక్తి భారత్‌కు చెందిన వారే అయి ఉండాలి. అలాగే, సపోర్ట్ స్టాఫ్‌ని కూడా ఇక్కడి నుంచే తీసుకోవాలనేది ధోని (MS Dhoni) మొదటి షరతు. ఇప్పటివరకు ఉన్న స్టీఫెన్ ఫ్లెమింగ్ న్యూజిలాండ్ ప్లేయర్. మరోవైపు, అతడికి బదులు ప్రధాన కోచ్ ఛాన్స్ ఆసీస్ మాజీ క్రికెటర్ మైక్ హస్సీకి వస్తుందని చాలా మంది భావించారు. ఇప్పుడు ధోని షరతు అతడికి ఇబ్బందిగా మారినట్లే. హస్సీ గత కొన్నేళ్లుగా సీఎస్‌కేకు బ్యాటింగ్ కోచ్‌గా ఉన్నాడు.

రెండోది: కొత్తగా వచ్చే ప్రధాన కోచ్ కేవలం సీఎస్‌కేతోనే (Chennai Super Kings) పనిచేయాలి. గతంలో ఫ్లెమింగ్ జోహెన్నెస్‌బర్గ్ సూపర్ కింగ్స్, టెక్సాస్ సూపర్ కింగ్స్ జట్లకూ కోచింగ్ బాధ్యతలు నిర్వర్తించాడు. ఇక నుంచి నూతన హెడ్ కోచ్ కేవలం సీఎస్‌కేతోనే పనిచేయాలి. ఫ్రాంచైజీకి ఉన్న మిగతా లీగుల్లోని జట్లతో సంబంధం లేదు.

ధోని (MS Dhoni) షరతుల నేపథ్యంలో.. దిల్లీ క్యాపిటల్స్ హెడ్ కోచ్ అయిన హేమంగ్ బదానీ పేరు తెరపైకి వచ్చింది. భారత్‌కు చెందిన బదానీకి కోచ్‌గా గొప్ప అనుభవం ఉంది. ప్రస్తుతం అతడు క్యాపిటల్స్ జట్లకు కోచ్‌గా ఉన్నాడు. ధోనితోనూ మంచి సంబంధాలు ఉన్నట్లు క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. మరి సీఎస్‌కే మేనేజ్‌మెంట్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.






## కోలీవుడ్ దంపతుల మధ్య ముదురుతున్న మాటల యుద్ధం

చెన్నై: కోలీవుడ్ ప్రముఖ నటుడు జయం రవి, ఆయన మాజీ భార్య ఆర్తిల మధ్య గత కొంతకాలంగా సాగుతున్న విడాకుల వివాదం మరోసారి సోషల్ మీడియా వేదికగా తీవ్ర దుమారం రేపుతోంది. ఎప్పుడూ సామాజిక మాధ్యమాల్లో చురుగ్గా ఉండే ఆర్తి, తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పంచుకున్న ఒక నోట్ నెట్టింట విపరీతంగా వైరల్ అవుతోంది. "సూర్య, అజిత్, విక్రమ్, కమల్ హాసన్ లాంటి దిగ్గజ నటుల కంటే కూడా నా జీవితంలోకి వచ్చి ఒకరు కనబరిచిన అద్భుతమైన నటనకు ఏకంగా ఆస్కార్ అవార్డే ఇచ్చేయవచ్చు" అంటూ ఆమె వ్యంగ్యంగా రాసుకొచ్చారు. 2024లో జయం రవి తమ వైవాహిక బంధానికి స్వస్తి పలుకుతున్నట్లు ప్రకటించినప్పటి నుంచి ఇరువర్గాల మధ్య పరోక్ష విమర్శల పరంపర కొనసాగుతూనే ఉంది. ఇటీవల జయం రవి ఒక సందర్భంలో మాట్లాడుతూ...ఏ చిన్న వివాదం జరిగినా సమాజంలో మహిళలనే బాధితులుగా భావిస్తారని, కానీ చాలా సందర్భాల్లో అసలైన బాధితులు పురుషులేనంటూ చేసిన వ్యాఖ్యలపై కూడా ఆర్తి ఘాటుగా స్పందించారు.

## 'వారణాసి' టాలీవుడ్ చరిత్రలో సరికొత్త రికార్డులు!



**వుదయం సినిమా:** ప్రపంచ వ్యాప్తంగా సినీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం 'వారణాసి'. సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో సినిమాకు సంబంధించిన థియేట్రికల్, నాన్-థియేట్రికల్ బిజినెస్‌పై సోషల్ మీడియాలో అనేక వార్తలు వైరల్‌గా మారుతున్నాయి. తాజాగా వారణాసి తెలుగు రైట్స్ రూ.350 కోట్లకు ఫైనల్ అయ్యాయని ప్రచారం జరుగుతోంది. అయితే ఈ వార్తల్లో వాస్తవం లేదని తెలుస్తోంది.ఇప్పటివరకు వారణాసి తెలుగు హక్కులు రూ.350 కోట్లకు ఫైనల్ అయినట్లు అధికారికంగా ఎలాంటి సమాచారం లేదు. అయినప్పటికీ జక్కన్న సినిమాలపై ఉన్న క్రేజ్, మహేష్ బాబు స్టార్‌డమ్ నేపథ్యంలో తెలుగు హక్కులకు భారీ డిమాండ్ ఉన్నట్లు ట్రేడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ముఖ్యంగా తెలుగు రైట్స్ కోసం ప్రముఖ నిర్మాత దిల్ రాజుతో పాటు మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ రేసులో ఉన్నట్లు సమాచారం. వారణాసిపై ఉన్న భారీ అంచనాలను పరిగణనలోకి తీసుకుంటే.. ఈ సినిమా తెలుగు రాష్ట్రాల హక్కుల విలువ ప్రస్తుతం ప్రచారంలో ఉన్న రూ.350 కోట్ల కంటే కూడా ఎక్కువగా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## 'ది ప్యారడైజ్' షూటింగ్ పూర్తి



**వుదయం సినిమా:** న్యాచుర స్టార్ నాని పాన్ ఇండియా పీరియడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ప్యారడైజ్' సెప్టెంబర్ 24న విడుదల కానుంది. శ్రీకాంత్ ఓదె దర్శకత్వంలో, ఎస్ఎల్వి సినిమా బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మించారు. ఈ సినిమా ప్రీమియర్లు సెప్టెంబర్ 23న జర నున్నాయి. ఈ చిత్ర నిర్మాణ పను పూర్తిగా పూర్తయ్యాయి. పోస్ట్-ప్రొ డక్షన్ పనులు కూడా జోరుగా సాగుతున్నాయి.'ది ప్యారడైజ్' నుంచి నాని కొత్త పవర్‌ఫుల్ పిక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నాని స్ట్రైకింగ్ లుక్‌తో పాటు ఈ ఫొటో వెనుక ఉన్న ఆస కరమైన మేటర్ కూడా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ పిక్ శ్రీకాంత్ ఓదెల మొబైల్ ఫోన్‌లో స్క్రీన్‌షాట్ కావడం విశేషం.నాని రగ్గడ్ పీరియడ్ లుక్‌లో కనిపిస్తున్నారు. పొడవాటి జడలు, ఒత్తై గడ్డం, రఫ్ అండ్ డార్క్ కాస్ట్యూమ్‌లో ఆయన లుక్ ఆకట్టు కుంటోంది. చేతిలో భారీ తుపాకీ పట్టుకుని, ఇంటెన్స్ చూపుతో ముందుకు చూస్తున్నారు. నోట్లో జడలు ఉండటం ఆయన క్యారెక్టర్‌లోని రా అండ్ ఎర్తీ అప్పియరెన్స్‌కు మరో లేయర్‌ను యాడ్ చేస్తోంది.

**వుదయం సినిమా:** తెలుగు ప్రేక్షకులను అలరించేలా విభిన్నమైన, ఆసక్తికరమైన కథాం శాలతో ముందుకు సాగుతున్న జీ5 మరో ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్‌ను అందుబాటులోకి తీసుకురాబోతుంది. అదే 'పంచనామా' సిరీస్. ప్రముఖ నటుడు భరత్ శ్రీనివాసన్ ప్రధాన పాత్రలో నటించిన ఈ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ సెప్టెంబర్ 11 నుంచి జీ5లో స్ట్రీమింగ్ కాబోతుంది. మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహించిన ఈ సిరీస్‌లో 6 ఎపిసోడ్స్ ఉండనున్నాయి. హైదరాబాద్‌లో బుధవారం ప్రివ్యూ ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మాత, షో రన్నర్ ఉదయభాను మాట్లాడుతూ.. ఈరోజు నేను ఎమోషనల్ అవ్వకూడదని అనుకున్నాను. నిర్మాతగా మారాలనేది నా సాధారణ కల కాదు. దాదాపు 15 ఏళ్లుగా ఒక తపస్సు చేస్తున్నాను. టెలివిజన్‌లోనే పుట్టాను, ఉదయ భాను కాస్తా హృదయభానుగా మారింది అక్కడే.. అందుకే టెలివిజన్ నుంచే నా ప్రొడక్షన్ మొదలుపె ట్టాలని ఇన్నేళ్లుగా ఎన్ని ప్రయత్నాలు చేశానో, ఎంత మంచి కంటెంట్ మోసుకుంటూ ఎక్కడికెక్కడికో వెళ్లానో నాకే తెలుసు. వచ్చే వారం, వచ్చే నెల మొదలవుతుంది అనుకుంటూనే ఆగిపోయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. చివరికి నా చిన్ననాటి స్నేహితుడు శ్రీరామ్ ద్వారా 'జీ' హెడ్ అనురాధ మేడమ్‌ను కలిశాను. నా దగ్గరున్న కథలు, కాన్సెప్ట్స్ అన్నీ చెబితే ఆమెకు బాగా నచ్చాయి. ఆ తర్వాత వారి ఆలోచనలకు తగినట్లుగా ఈ ప్రాజెక్ట్ ఓకే అయింది. నా బిడ్డల కోసం నేను ఎలాగైతే తాపత్రయపడతానో.. ఈ ప్రాజెక్ట్ కోసం కూడా అంతే తాపత్రయపడ్డాను. ఇంత తక్కువ సమయంలో, ఇంత మంచి క్వాలిటీతో సిరీస్ పూర్తి చేయడానికి మా టీమ్‌లోని ప్రతి ఒక్కరూ 100 శాతానికి మించి శ్రమించారు.

## "15 ఏళ్ల నా కల నెరవేరింది.. నా బిడ్డలా చూసుకున్నా.."

### 'పంచనామా' ప్రివ్యూలో ఉదయభాను ఎమోషనల్



దర్శకుడు, రైటర్ నాగేంద్ర, నేను కలిసి భరత్కి కథ చెప్పగానే ఆయనకు నచ్చేసింది. లక్కీగా ఆయన డేట్లు దొరికాయి. ఎంతో స్టార్‌డమ్ ఉన్న ఆయన సెట్‌లో చాలా కంఫర్టబుల్‌గా పనిచేశారు. డైరెక్టర్ మోహన్ శ్రీవత్స, కో-ప్రొడ్యూసర్ విజయేంద్ర మౌళి, ఆర్టిస్టులు, టెక్నీషియన్లతో పాటు కాస్టింగ్ డైరెక్టర్ ధనరాజుకి ప్రత్యేక ధన్యవాదాలు. 15 ఏళ్లుగా నా కడుపులో దాచుకున్న ఆవేదన, ఎమోషన్ ఇది.. అందుకే కాస్త ఎక్కువ సమయం తీసుకున్నాను. ఈ 'పంచనామా' సిరీస్ సెప్టెంబర్ 11న జీ5 లో విడుదలవుతోంది, ఇది కచ్చితంగా సూపర్ డూపర్ సక్సెస్ అవుతుందని నమ్ముతున్నాను." అని అన్నారు. హీరో ప్రేమిస్తే భరత్ మాట్లాడుతూ.. "నా కెరీర్‌లో 'జీ5' యాప్ చాలా ముఖ్యమైన పాత్ర పోషించింది. ముఖ్యంగా 2019లో నేను పోలీస్ ఆఫీసర్‌గా నటించిన నా మొదటి సినిమా 'కాళిదాస్' విడుదలకు ముందే, నా కెరీర్ కాస్త డౌన్‌లో ఉన్న సమయంలో ZEE వాళ్లు ఆ కంటెంట్‌ను నమ్మి తీసుకున్నారు. నిర్మాత విజయేంద్ర మౌళి మాట్లాడుతూ.. మొదటగా జీ5 వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అనురాధ మేడమ్ మమ్మల్ని నమ్మి ఈ ప్రాజెక్ట్‌ను మాకు అప్పగించారు.




## 'జై గౌరీపుత్ర గణేశా' ఆడియో, ట్రైలర్ ఆవిష్కరణ



**వుదయం సినిమా:** శ్రీ వాత్సల్య ఆడియో అండ్ వీడియో ఇల్లస్ట్రేషన్స్ పతాకంపై రూపొందిన తొలి చిత్రం 'జై గౌరీపుత్ర గణేశా' ఆడియో, ట్రైలర్ విడుదల వేడుక హైదరాబాద్‌లోని తెలుగు ఫిలిం చాంబర్ ప్రీవ్యూ హాల్‌లో ఘనంగా జరిగింది. చిత్ర రచయిత, దర్శకుడు, నిర్మాత స్వామి శ్రీవాత్సల్య ధర్మ వీర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు సినీ, రాజకీయ, ఆధ్యాత్మిక ప్రముఖులు పాల్గొన్నారు. స్వామి శ్రీవాత్సల్య ధర్మ వీర మాట్లాడుతూ.. గత 26 సంవత్సరాలుగా తిరువన్నామలైలో వైదిక ధర్మశాస్త్రాలను అధ్యయనం చేసిన తాను, నేటి యువతలో నైతిక విలువలు, మానవతా దృక్పథాన్ని తెలిపారు. 'జై గౌరీపుత్ర గణేశా' ద్వారా విద్యార్థులు, తల్లిదండ్రులు, సమాజం ఆలోచించాల్సిన అంశాలను తెరపైకి తీసుకొచ్చామని చెప్పారు. తమ సంస్థ ద్వారా భవిష్యత్తులోనూ సందేశాత్మక,

Printed, Published & Owned by Sirikonda Maria, Ashish Publications H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-3-95,Padmashali Street, Karimnagar-505001 Telangana. Editor : Sirikonda Augustin, RNI No. TELTEL/2013/65079, E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.